Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 37 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, సోమవారం 03-02-2025 పేజీలు : 12 వెల :

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375

## కులగణనపై ముగిసిన కేబినెట్ సబ్‌కమిటీ...
## సర్వే వివరాలు తెలిపిన ఉత్తమ్ !



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన కులగణన, సామాజిక సర్వేపై నేడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ సర్వేలకు సంబంధించిన నివేదికను ప్రణాళికా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా క్యాబినెట్ సబ్‌కమిటీకి సమర్పించారు. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై కులగణన అంశంపై చర్చించింది. కులగణనపై మంత్రివర్గ

మిగతా 2లో

## బిజెపిది గూండాయిజం: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ ఆదివారం భారతీయ జనతా పార్టీ (బిజెపి)పై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికలు సమీపిస్తుండగా బిజెపి' గూండాయిజానికి' పాల్పడుతోందని కేజ్రీవాల్ ఆరోపించారు. కేజ్రీవాల్ ఢిల్లీలో విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, ఈ నెల 5న జరగనున్న ఎన్నికల్లో ఆప్ 'నిర్ణయాత్మక విజయం' దిశగా సాగుతోందని, ఇది బిజెపి నేతలను, ముఖ్యంగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాను 'కంగు

మిగతా 2లో

## బిల్డర్ వేణుగోపాల్ రెడ్డిది కాంగ్రెస్ ప్రభుత్వ హత్య!



**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్** ఆత్మహత్య చేసుకున్న బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి హరీశ్ రావు పరామర్శించారు. రియల్టర్ వేణుగోపాల్ రెడ్డిది ఆత్మహత్య కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్య.. అని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. ఒకప్పుడు బిల్డర్ అంటే లోన్లు ఇస్తామని బ్యాంకులు వెంటపడేవి కాంగ్రెస్ ప్రభుత్వం పుణ్యాన ఇప్పుడు బిల్డర్ అంటే బ్యాంకులు లోన్లు ఇవ్వమంటూ మొహం చాటేస్తున్నాయి

మిగతా 2లో


## జె పి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన
# తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్













**అనంతరం ఈ కార్యక్రమానికి హాజరై జె పి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ ఓనర్ జోగిపేట రాములుకు శుభాకాంక్షల తెలియజేసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్**



**సత్యమేవ జయతే– కొండాపూర్** ఒకప్పుడు పెళ్లిళ్లు చేయాలంటే లేకుంటే ఎంగేజ్మెంట్ లు చేయాలంటే లేకుంటే ఏమైనా ఈవెంట్లు చేయాలంటే ప్రోగ్రాములు నడిపించాలంటే సంగారెడ్డి, శంకర్పల్లి, నవబ్ పేట్ మోబిన్ పేట్, మారేపల్లి సదాశివపేట్ పట్టణాలలోకి వెళ్లి అక్కడ ఉన్నటువంటి ఫంక్షన్ హాల్స్ ని బుకింగ్ చేసుకుని కార్యక్రమాలు జరుపుకునేవారు. కానీ ఇప్పుడు అలాంటి ఇబ్బందులు ఏం లేకుండా కొండాపూర్ మండల పరిధిలోని సికోనాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా నూతన అంగులతో జోగిపేట్ రాములు తన కష్టార్జితంతో పలువురికి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా పేద ధనిక అనే తేడాలు లేకుండా అందరూ తమ దృష్టిలో సమానమే అని ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేయకుండా నీతి నిజాయితీ అనే ఫంక్షన్ హాల్ నడిపిస్తానని పలువురికి సేవలు అందిస్తానని భావంతో సి కోనాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో జె పి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ ను నిర్మించాడు. అయితే ఈ ఫంక్షన్ హాల్ ఆదివారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేయించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కూడా హాజరై పూజలు నిర్వహించి జోగిపేట కుమార్ దంపతులను ఆశీర్వదించారు . ఈ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ

మిగతా 2లో



# ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి విజయం తథ్యం

## - ప్రధాని మోడీ

**హైదరాబాద్ :** కేంద్ర బడ్జెట్ ప్రతి కుటుంబాన్ని ఆనందపరవశులను చేసిందని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం వెల్లడించారు. ఇది భారత చరిత్రలో అత్యంత మధ్య తరగతి హిత బడ్జెట్ అని ఆయన అభివర్ణించారు. ఈ నెల 5నాటి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నగరంలో ఒక ర్యాలీలో మాట్లాడిన మోడీ మధ్య తరగతికి ప్రయోజనకరమైన వివిధ అంశాల గురించి ప్రస్తావించారు. భారత్ స్వాతంత్ర్యం పొందినప్పటి నుంచి రూ. 12 లక్షల వరకు ఆర్జిస్తున్నవారు ఎన్నడూ అటువంటి ఉపశమనం పొందలేదని ప్రధాని మోడీ చెప్పారు. భారత చరిత్రలో తమకుఇది అత్యంత ప్రియతమ బడ్జెట్ అని మధ్య తరగతివారు చెబుతున్నారని ఆయన తెలిపారు. దేశ రాజధానిలోని ఆప్ ప్రభుత్వ తప్పుడు వాగ్దానాలు, అవినీతికి ప్రభుత్వాన్ని మోడీ తూర్పారపడుతూ, దాని విధానాలు ఫ్యాక్టరీల మూసివేతకు దారి తీశాయని ఆరోపించారు.

ప్రజలను దోచుకున్నవారు అందుకు జవాబు చెప్పుకోవలసి ఉంటుందని ఆయన అన్నారు. ఒక పక్క తప్పుడు వాగ్దానాలకు ప్రతీక అయిన 'ఆప్‌దా' ఉండగా, మరొక పక్క 'మోడీ గ్యారంటీలు ఉన్నాయని ప్రధాని చెప్పారు. ఆదివారం వసంత పంచమి సందర్భంగా ప్రజలకు మోడీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పర్వదినం సీజన్ మార్పును సూచిస్తుందని అన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఢిల్లీ ప్రజలు దృఢ నిర్ణయం తీసుకున్నారని ఆయన చెప్పారు. 'ఆపద' దేశ రాజధానిలో 11 సంవత్సరాలను నాశనం చేసిందని ప్రధాని విమర్శిస్తూ, నగర అభివృద్ధికి, వృద్ధికి అంకితమైన డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఎన్నిక

## మధ్య తరగతికి పన్నుల కోత ఆలోచన ప్రధాని మోడీదే

### - నిర్మలా సీతారామన్



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం కేంద్ర బడ్జెట్‌ను 'ప్రజల ద్వారా, ప్రజల కోసం'గా అభివర్ణించారు. మధ్య తరగతి ప్రజల కోసం పన్నుల తగ్గింపు ఆలోచన వెనుక ఉన్నది ప్రధాని నరేంద్ర మోడీయేనని, అయితే, అధికారులకు నచ్చజెప్పడానికి సమయం పట్టిందని మంత్రి తెలియజేశారు. 'మేము మధ్య తరగతివారి వాణి విన్నాం' అని, తాము నిజాయతీ కలిగిన పన్ను చెల్లింపుదారులం అయినప్పటికీ తమ ఆకాంక్షలు నెరవేరడం లేదని వారు ఫిర్యాదు చేస్తున్నారని నిర్మలా సీతారామన్ ఒక ఇంటర్వ్యూలో 'పిటిఐ'తో చెప్పారు. ద్రవ్యోల్బణం వంటి అంశాల ప్రభావాన్ని పరిమితం చేయడానికి

మిగతా 2లో

## బాబా రాందేవ్‌పై అరెస్ట్ వారెంట్.. కారణం ఇదే!

- పతంజలి ఎండీ ఆచార్య బాలకృష్ణపైనా జారీ
- తప్పుడు ప్రకటనల కేసులో కోర్టు ఆదేశాలు
- ఈ నెల 15న మరోసారి కేసు విచారించనున్న కేరళ కోర్టు



ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ పై కేరళ కోర్టు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. బాబా రాందేవ్ సహచరుడు, పతంజలి ఆయుర్వేద సంస్థ ఎండీ ఆచార్య బాలకృష్ణ పైనా వారెంట్ ఇష్యూ చేసింది. పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులకు సంబంధించిన ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, అవాస్తవాలను ప్రచారం చేశారని ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి

మిగతా 2లో

## అమెరికాను మించిపోయేలా భారీ సైనిక స్థావరం నిర్మిస్తున్న చైనా

- అమెరికాకు మరో సవాల్ విసురుతున్న చైనా
- పెంటగాన్ కన్నా పది రెట్ల సామర్థ్యంతో చైనా సైనిక స్థావరం నిర్మాణం!
- అగ్రరాజ్య హోదా కోసం వడివడిగా అడుగులు వేస్తున్న చైనా



**అమెరికా :** అగ్రరాజ్యమైన అమెరికాకు చైనా అన్ని రంగాల్లోనూ సవాల్ విసురుతోంది. ఆర్థిక, సైనిక, సాంకేతిక వ్యవస్థల్లో అమెరికాకు పోటీగా ఎదగాలని చైనా భావిస్తోంది. ఈ క్రమంలో చైనా తన కార్యాచరణను వేగవంతం చేసింది. అగ్రరాజ్య హోదా కోసం ప్రణాళికలను రచిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల చైనా ఏఐ చాట్ బాట్ 'డీప్ సీక్' పెద్ద

మిగతా 2లో

## కాంగోలో సైన్యానికి, రెబల్స్‌కు మధ్య భీకర యుద్ధం.. 773 మంది మృతి

- కాంగోలో దశాబ్దాలుగా ఘర్షణలు
- తిరుగుబాటుదారుల వశమైన అతిపెద్ద నగరం గోమా
- ఘర్షణల్లో 2,880 మందికి తీవ్ర గాయాలు
- రెబల్స్ గ్రూప్ 'ఎం23'కి పొరుగునున్న రువాండా మద్దతు
- రక్తపు ముద్దలు, చెత్తా చెదారంతో నిండిపోయిన గోమా వీధులు



2లో

## గచ్చిబౌలిలో కాల్పులు.. కానిస్టేబుల్‌కు గాయాలు



2

# కులగణనపై ముగిసిన కేబినెట్ సబ్‌కమిటీ... సర్వే వివరాలు తెలిపిన ఉత్తమ్ !

ఉపసంఘం ముగిసిన అనంతరం.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆశయం మేరకు రాష్ట్రంలో సామాజిక, కుల గణన సర్వే చేపట్టినట్లు తెలిపారు. దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే జనగణన జరుగుతోందని నిజానికి అసలైన పేదలను గుర్తించేందుకు కుల గణన జరగలేదని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, కులగణన నిర్వహించాలని అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. రాష్ట్రంలో చేపట్టిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యూమరేటర్లు పాల్గొన్నారని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఈ గణనను అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నించినా.. విజయవంతంగా పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు.కాగా, రాష్ట్రంలో 3.50 కోట్ల మంది సర్వేలో పాల్గొని కులగణన, సామాజిక సర్వేలో వివరాలు అందించారని.. ఇది రాష్ట్ర జనాభాలో 96.9 శాతం అని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని 3.1శాతం మంది.. అంటే 16 లక్షల మంది పలు కారణాల వల్ల వివరాలు అందించలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక కులగణన సర్వే నివేదికను ఈ నెల 4న మంత్రివర్గం ముందుంచుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అదే రోజు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. మంత్రివర్గంలో చర్చించిన వెంటనే అసెంబ్లీలో ప్రవేశపెడతామన్నారు.

**కులగణన సర్వేలోని ముఖ్యాంశాలు..**

రాష్ట్ర జనాభాలో 96.90 శాతం మంది కులగణన సర్వేలో పాల్గొన్నారు.
సర్వేలో పాల్గొనని జనాభా 3.10 శాతం.
వివరాలు ఇచ్చిన కుటుంబాల సంఖ్య 1,12,15,131
వివరాలు అందించిన వారి 3,54,77,554 సంఖ్య
బీసీల జనాభా 46.25 శాతం
ఎస్సీల జనాభా 17.43 శాతం
ఎస్టీల జనాభా 10.45 శాతం
ముస్లిం మైనారిటీల బీసీల జనాభా 10.08 శాతం
ముస్లిం మైనారిటీ బీసీలు సహా మొత్తం బీసీల జనాభా 56.33 శాతం
ముస్లిం మైనారిటీ ఓసీల జనాభా 2.48 శాతం
మొత్తం ముస్లిం మైనారిటీల జనాభా 12.56 శాతం
మొత్తం ఓసీల జనాభా 15.79 శాతం

# ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి విజయం తథ్యం: ప్రధాని మోడీ

కాగలదని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలోని తన ప్రభుత్వం పేదలు, రైతులు, యువత, మహిళలు అనే నాలుగు స్తంభాల పటిష్ఠతకు కట్టుబడి ఉందని, బడ్జెట్ మోడీ గ్యారంటీల సాఫల్యానికి గ్యారంటీ అని ఉద్ఘాటించారు.పర్యాటకం, తయారీ వంటి ఉపాధి కల్పన రంగాలపై బడ్జెట్ దృష్టి కేంద్రీకరించడం యువతకులాభదాయం అని ఆయన పేర్కొన్నారు. ఆప్ ఆరోపణలను ప్రధాని తోసిపుచ్చుతూ, ఢిల్లీలో బిజెపి అధికారంలోకి వచ్చినట్లయితే ఏ మురికివాడనూ నిర్మూలించదని, ఏ సంక్షేమ పథకాన్నీ ఆపివేయదని భరోసా ఇచ్చారు. మోడీ పూర్వాంచల్ వాసులను ఆకట్టుకునే యత్నం చేస్తూ, తాను ఆ ప్రాంతం నుంచి ఎంపిని అని చెప్పారు. వారణాసిని దృష్టిలో పెట్టుకుని ఆయన ఆ వ్యాఖ్య చేశారు. 'ఢిల్లీలో ఈ నెల 8న బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని మీరు రాసిపెట్టుకోండి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం అయిన 8 నుంచి మహిళలు రూ. 2500 అందుకుంటారు ' అని మోడీ చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ఇప్పుడు ఇందిరా గాంధీ ప్రభుత్వం ఉండి ఉంటే..రూ.12 లక్షల ఆదాయం ఉన్న వాళ్లు రూ.10 లక్షల వరకూ పన్నులు కట్టాల్సి వచ్చేదని సెటైర్లు వేశారు. మాజీ ప్రధాన మంత్రులు జవహర్ లాల్ నెహ్రూతో పాటు ఇందిరా గాంధీ ప్రజల నుంచి భారీ పన్నులు వసూలు చేశారని, వాళ్ల పాలసీలే అలా ఉండేవని తీవ్ర విమర్శలు చేశారు. ఢిల్లీలోని ఆర్‌కే పురంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోదీ..ఈ కామెంట్స్ చేశారు.

**ఇందిరా గాంధీ ఉండి ఉంటే రూ.10 లక్షలు ట్యాక్స్‌లకే పోయేవి..**

పొరపాటున ఇప్పుడు ఇందిరా గాంధీ ప్రభుత్వం ఉండి ఉంటే ఏటా 10 లక్షల రూపాయలు ట్యాక్స్‌లు కట్టడానికే పోయేవని ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ చురకలు అంటించారు. ఇదే సమయంలో తమ ప్రభుత్వం ట్యాక్స్ విధానాన్ని ఎంత సులభతరం చేసిందో వివరించారు. కొత్త బడ్జెట్‌తో మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చామని అన్నారు. రూ.12 లక్షల ఆదాయం వరకూ పన్ను భారం నుంచి మినహాయింపు ఇచ్చామని వెల్లడించారు. "జవహర్ లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో ఎవరికైనా రూ.12 లక్షల ఆదాయం ఉండి ఉంటే.. అందులో నాలుగు వంతులు పన్నులు కట్టడానికే పోయేవి. ఇప్పుడు ఇందిరా గాంధీ ప్రభుత్వం ఉన్నా..అదే జరిగేది" అని వ్యాఖ్యానించారు మోదీ. అయితే..1970లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో చరిత్రలోనే అత్యధికంగా పన్ను వసూళ్లు చేశారన్న విమర్శలున్నాయి. అప్పట్లో దాదాపుగా 93% మేర ట్యాక్స్ వసూలు చేశారని లెక్కలు చెబుతున్నాయి. 1973-74 మధ్య కాలంలో ఈ పన్ను భారం ఎక్కువగా ఉండేది. అయితే..ఇప్పుడు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పన్ను విధానాన్ని సులభతరం చేశారు. ఈ సందర్భంగానే మోదీ కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. కొత్త పన్ను విధానం ప్రకారం..12 లక్షల ఆదాయం ఉన్న వాళ్లను పన్ను నుంచి మినహాయించారు. ఇది సామాన్యులకు ఎంతో ఊరటనిచ్చింది. ఇక ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల వేడి పెరుగుతోంది. ప్రచారం తుది దశకు చేరుకున్నప్పటికీ బీజేపీ, కాంగ్రెస్, ఆప్ మధ్య పోటాపోటీ నెలకొంది.
ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. పదేళ్ల ఆప్ పాలనలో ఢిల్లీని పూర్తిగా ధ్వంసమైపోయిందని మోదీ విమర్శించారు. అటు ఆప్ అధినేత కేజ్రీవాల్ కూడా ఇదే స్థాయిలో కౌంటర్‌లు ఇస్తున్నారు. మురికివాడల్ని ధ్వంసం చేయాలని బీజేపీ కుట్ర చేస్తోందని మండి పడ్డారు. దీనికి మోదీ గట్టిగానే బదులిచ్చారు. అటు కాంగ్రెస్ కూడా బడ్జెట్‌పై విమర్శలు చేస్తూ ఆ అంశాన్ని ఢిల్లీ ఎన్నికలకు ముడి పెడుతోంది. ఏదో కొంత మందికి మాత్రమే మేలు జరిగేలా బడ్జెట్‌ని రూపొందించారని, ఢిల్లీ ప్రజలు ఇది గమనించాలని ప్రచారం చేస్తోంది.


# మధ్య తరగతికి పన్నుల కోత ఆలోచన ప్రధాని మోడీదే: నిర్మలా సీతారామన్

ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని నిజాయతీపరులైన, గర్వకారకులైన పన్ను చెల్లింపుదారులు కోరుతుండడంతో ప్రధాని వెంటనే కల్పించుకుని, వారికి ఉపశమనం కలిగించే మార్గాలు చూసే బాధ్యతను సీతారామన్‌కు అప్పగించారు. పన్ను రాయితీకి మోడీ శీఘ్రంగా అంగీకరించినా, ఆర్థిక మంత్రిత్వశాఖ, కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి)లోని సంక్షేమ. ఇతర పథకాల కోసం రెవెన్యూ వసూలు బాధ్యత గల అధికారులను ఇందుకు ఒప్పించడానికి సమయం పట్టిందని సీతారామన్ తెలియజేశారు.
మంత్రి సీతారామన్ వరుసగా తన ఎనిమిదవ బడ్జెట్‌ను శనివారం సమర్పిస్తూ, వ్యక్తిగత ఆదాయపు పన్ను పరిమితిని రూ. 7 లక్షల నుంచి పెంచుతున్నట్లు ప్రకటించారు. పన్ను చెల్లింపుదారులకు రూ. 12 లక్షల వరకు ఎటువంటి పన్నూ ఉండదు. పన్ను బ్రాకెట్లలో కూడా ఆమె మార్పులు చేశారు. దాని వల్ల అధిక వేతన జీవులు రూ. 1.1 లక్షల వరకు ఆదా చేయగలుగుతారు. మినహాయింపు పరిమితిలో రూ. 5 లక్షల హెచ్చింపు ఇది వరకు ఎన్నడూ లేనంత అధికం. 2005చ 2023 మధ్య ఇచ్చిన వెసులుబాట్లు అన్నిటికీ అది సమానం, 'ప్రధాని దానిని క్లుప్తంగా పేర్కొన్నారు, అది ప్రజల బడ్జెట్, అది ప్రజలు కోరుకున్న బడ్జెట్ అని ఆయన అన్నారు' అని సీతారామన్ తెలిపారు. తన సొంత మాటల్లో బడ్జెట్ లక్షణాన్ని వివరించవలసిందని కోరినప్పుడు, 'అబ్రహాం లింకన్ మాటల్లో ప్రజాస్వామ్యంలో వారంటున్నట్లుగా అది ప్రజల ద్వారా, ప్రజల కోసం, ప్రజల యొక్క బడ్జెట్' అని నిర్మల పేర్కొన్నారు. కొత్త రేట్లు 'మధ్య తరగతివారి పన్నులను గణనీయంగా తగ్గించి, వారి చేతుల్లో ఎక్కువ డబ్బు ఉంచుతాయి, గృహ వినియోగాన్ని, పొదుపు మొత్తాలను, పెట్టుబడిని పెంచుతాయి' అని సీతారామన్ వెల్లడించారు. ఈ భారీ ప్రకటన వెనుక ఆలోచనను సీతారామన్ వివరిస్తూ, పన్ను కోతల అంశంపై కొంత కాలంగా కృషి సాగుతోందని చెప్పారు.ప్రత్యక్ష పన్నును సరళతరం, సులభతరం చేయడం ఒక ఆలోచన అని, దీనికి సంబంధించిన యత్నాలు నిరుడు జూలై బడ్జెట్‌లో మొదలయ్యాయని, ఇప్పుడు కొత్త చట్టం రాబోతున్నందని, అది భాషను సరళీకరించి, పన్ను భారాన్ని తగ్గించి, మరింత వినియోగదారు హితంగా చేస్తుందని ఆమె వివరించారు.
'ఇది రేట్ల పునర్వ్యవస్థీకరించడం గురించి కాదు, అయితే, రేట్లను మరింత సహేతుంగా పన్ను చెల్లింపుదారు హితంగా చేయదగు మార్గాల గురించి మేము చాలా ఏళ్లుగా కృషి చేస్తున్నాం. ఆ పని కూడా సాగుతోంది' అని ఆమె తెలిపారు. 'జూలై బడ్జెట్ తరువాత తాము పన్ను చెల్లిస్తున్నామని, కానీ తమ సమస్యలు పరిహారమయ్యే మార్గం తమకు అంతగా కనిపించడం లేదని మధ్య తరగతి ప్రజలు అంటున్నారు. నిరుపేదలు, బడుగు వర్గాల గురించి ప్రభుత్వం ఎంతో శ్రద్ధ వహిస్తున్నదనే అభిప్రాయం కూడా ఉన్నది. 'నేను ఎక్కడికి ప్రయాణించినా, మేము చిత్తశుద్ధిగల పన్ను చెల్లింపుదారులం, మేము నిజాయతీగల పన్ను చెల్లింపుదారులం అనేవి వినిపిస్తుండేవి. మంచి పన్ను చెల్లింపుదారులుగా దేశ సేవ కొనసాగించాలని కోరుకుంటున్నాం, మా కోసం మేము చేయగలమని భావిస్తున్నారని అడుగుతున్నారు' అని ఆమె చెప్పారు.
'నేను ప్రధానితో ఈ విషయమై చర్చించాను. ఆయన నాకు నిర్దిష్ట బాధ్యత అప్పగించారు' అని ఆమె తెలిపారు. తాము గణాంకాలపై కృషి చేసి ప్రధానికి అందజేశామని, శనివారం 202526 బడ్జెట్‌లో చేసే ప్రతిపాదనలపై ఆయన మార్గదర్శనం చేశారని సీతారామన్ తెలియజేశారు. ప్రధానిని ఇందుకు ఏవిధంగా ఒప్పించగలిగారు అని ప్రశ్నించినప్పుడు 'కాదు, మంత్రిత్వశాఖకును. బోర్డు (సిబిడిటి)కి నచ్చజెప్పడానికి ఎంత వ్యవధి పట్టిందనేది మీ ప్రశ్న కావాలి' అని సీతారామన్ అన్నారు.
'కనుక, అది ప్రధాని గురించి కాదు. తాను ఏదో ఒకటి చేయాలని ప్రధాని ఎంతో స్పష్టంగా కోరుకుంటున్నారు. మంత్రిత్వశాఖ సంతృప్తి చెందేలా చూసి ప్రతిపాదనతో సాగాలి' అని ఆమె అన్నారు. 'దానితో మరింత కృషి జరగవలసి ఉన్నది. పన్నుల వసూలులో సామర్థ్యం గురించి బోర్డుకు నచ్చజెప్పవలసిన అవసరం ఉంది, నిజాయతీపరులైన పన్ను చెల్లింపుదారుల వాణి వినవలసిన అవసరం ఉంది' అని ఆమె వివరించారు.
మంత్రిత్వశాఖను. సిబిడిటిని ఒప్పించవలసిన అగత్యం ఉందని, ఎందుకంటే రెవెన్యూ వసూలు గురించి వారికి నమ్మకం ఉండాలని ఆమె పేర్కొన్నారు. 'దాని అర్థం ఏమిటని వారు క్రమం తప్పకుండా నాకు గుర్తు చేస్తుండడంలో తప్పులేదు.
కాని తుదకు ప్రతి ఒక్కరూ అంగీకరించారు' అని ఆమె తెలిపారు. ప్రధాని వివిధ రంగాల వ్యక్తులు, పారిశ్రామిక అధిపతులతో భేటీ అయ్యి, వారి అభిప్రాయాలు వింటుంటారని, వారి అవసరాలకు స్పందిస్తుంటారని ఆర్థిక శాఖ మంత్రి తెలియజేశారు. 'ఈ ప్రభుత్వంలో భాగం అయినందుకు ఎంతో ఆనందంగా ఉన్నాను. ఇది అక్షరాలా ప్రజల వాణి వింటూ, స్పందిస్తుంటుంది' అని సీతారామన్ చెప్పారు. పన్ను పరిధి విస్తరణకు ఎప్పుడూ ప్రయత్నం జరుగుతుంటుందని, పన్ను చెల్లించే స్థితిలోకి మరింత మంది భారతీయులను తీసుకురావడానికి కృషి జరుగుతోందని సీతారామన్ తెలియజేశారు. దేశంలో ఐటి రిటర్న్‌లు దాఖలు చేస్తున్నవారు ప్రస్తుతం దాదాపు 8.65 కోట్ల మంది ఉన్నారు.

## జె పి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన

# తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్







ఈ ఫంక్షన్ హాల్ ద్వారా పలువురికి మంచి సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మొదటగా దేవుళ్ళ చిత్రపటాలకు పూజలు నిర్వహించి అక్షింతలు వేసి ఫంక్షన్ హాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండాపూర్ మండలంలో ఇటు రంగారెడ్డి మరియు వికారాబాద్ శివారులలో ఈ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈవెంట్లు గానీ ఫంక్షన్స్ గాని పెళ్లిళ్లు గాని చేసుకోవచ్చని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కూడా హాజరై జేపిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ ఓనర్ జోగిపేట రాముల కు శుభాకాంక్షలు తెలియజేసి ప్రతి ఒక్కరికి ఈ ఫంక్షన్ హాల్ ద్వారా మంచి సేవలు అందించి ధనికులు పేద అని చూడకుండా అతి తక్కువ ధరలో అందరికీ సేవలు అందించి ఈవెంట్లు గాని ఫంక్షన్ హాల్స్ గాని మంచి మంచి ప్రోగ్రామ్స్ గాని ఈ ఫంక్షన్ నిర్వహించి ఫంక్షన్ మరింత అభివృద్ధి చెంది వికారాబాద్ రంగారెడ్డి సంగారెడ్డి శివారులలో అన్నిటికీ అందుబాటులో ఉన్నటువంటి ఫంక్షన్ హాల్ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి సంగారెడ్డి జిల్లా నాయకులు జయపాల్ రెడ్డి, కొండాపూర్ మండల అధ్యక్షుడు విటల్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, సైదాపూర్ మాజీ సర్పంచ్ రామా గౌడ్ కాసాల బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేష్, కాంగ్రెస్ పార్టీ గొల్లపల్లి పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, యువ నాయకులు అనిల్, బిజెపి పార్టీ యువ

# బిజెపిది గూండాయిజం : కేజ్రీవాల్

తినిపించింది, దిక్కుతో చని స్థితికి నెట్టింది' అని చెప్పారు. 'ఆప్ అఖండ విజయం సాధించబోతోంది, అమిత్ షా కంగు తిన్నారు. ఓటమి తప్పదని గ్రహించినందున బిజెపి గూండాగిరికి దిగుతోంది' అని కేజ్రీవాల్ అన్నారు. బిజెపి కార్యకర్తలు బెదరిస్తున్నారని, ఆప్ వాలంటీర్లు, మద్దతుదారులపై దౌర్జన్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 'మా నాయకులు, మద్దతుదారులను బిజెపిలో చేరాలని, లేకపోతే అరెస్టు, దాడులను ఎదుర్కోవలసి వస్తుందని బెదరిస్తున్నారు. కానీ, మమ్మల్ని భయపెట్టజాలరు' అని ఆయన చెప్పారు. అటువంటి 'బెదరింపు ఎత్తుగడలను' ఢిల్లీ సహించబోదని ఆయన స్పష్టం చేశారు. బెదరింపుల ఆరోపణలకు స్పందనగా 'ఎక్స్'లో 'అమిత్‌షాకీగూండాగర్దీ' అనే హ్యాష్‌ట్యాగ్‌తో కొత్త సోషల్ మీడియా ప్రచారం ప్రారంభించినట్లు కేజ్రీవాల్ వెల్లడించారు.
'దాడి, బెదరింపు, హెచ్చరిక' గురించిన తమ అనుభవాలను ఆ హ్యాష్‌ట్యాగ్‌ను ఉపయోగించుకుని పంచుకోవలసిందిగా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. 'బిజెపికి ఢిల్లీకి ఏ లక్ష్యమూ లేదు, ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరూ లేరు, అభివృద్ధి అజెండా ఏదీ లేదు. వారికి ఉన్నది అంతా గూండాయిజమే. వోట్ల ద్వారా కాకుండా భయపెట్టడం ద్వారా గెలవాలని వారు కోరుకుంటున్నారు' అని కేజ్రీవాల్ విమర్శించారు. నగర భద్రత, ప్రజాస్వామిక సమగ్రత కోసం బిజెపికి వ్యతిరేకంగా సంఘటితం కావలసిందిగా ఢిల్లీ వాసులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు 5న జరగనుండా 8న ఫలితాలు వెలువడనున్నాయి.

# బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ది కాంగ్రెస్ ప్రభుత్వ హత్య!



అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, చేనేత కార్మికులు, ఆటో డ్రైవర్లు.. ఇప్పుడు బిల్డర్లు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్డర్ వేణుగోపాల్ రెడ్డిది ఆత్మహత్య కాదు ఇది ముమ్మాటికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన హత్య అని ఆయన అన్నారు. ఒక్క అపార్ట్మెంట్ కూడా అమ్ముడుపోక, బ్యాంకుల్లో అప్పులు రాక దిక్కు తోచని స్థితిలో ఆత్మ స్థైర్యం కోల్పోయి ఆత్మహత్య చేసుకున్నడని.. వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని చూస్తే బాధేస్తోందని హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీలో అనుమతులు ఎందుకు ఆలస్యమవుతున్నాయో ముఖ్యమంత్రి సమీక్షించుకుకోవాల న్నారు. బాధితుడి కుటుంబాన్ని ఆదుకుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. అసెంబ్లీలో రియల్ ఎస్టేట్ రంగం, బిల్డర్ల సమస్యలపైన లేవనెత్తుతామని.. బాధితుడి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రజలు ఎవరైనా ఆత్మహత్యలు చేసుకోవద్దని హరీష్ రావు కోరారు.

# బాబా రాందేవ్ పై అరెస్ట్ వారెంట్.. కారణం ఇదే!

కేరళ డ్రగ్ ఇన్ స్పెక్టర్ వారిద్దరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా పాలక్కాడ్ కోర్టు బాబా రాందేవ్ కు, ఆచార్య బాలకృష్ణకు గతంలో నోటీసులు పంపించింది. ఈ నెల 1న విచారణకు స్వయంగా హాజరుకావాలని ఆదేశించింది. అయితే, శనివారం జరిగిన విచారణకు వారిద్దరూ హాజరుకాలేదు. దీంతో వారిపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ కేసును ఫిబ్రవరి 15న విచారిస్తామని చెబుతూ వాయిదా వేసింది. కాగా, పతంజలి అనుబంధ సంస్థ దివ్య ఫార్మసీకి చెందిన పది ఉత్పత్తులపై ప్రభుత్వం గతంలోనే వేటు వేసింది. ఆ ఉత్పత్తులకు సంబంధించి ప్రసార మాధ్యమాల్లో విడుదల చేసిన ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని పేర్కొంటూ వాటి తయారీ లైసెన్స్ ను రద్దు చేసింది.

# గచ్చిబౌలిలో కాల్పులు.. కానిస్టేబుల్‌కు గాయాలు

హైదరాబాద్: గచ్చిబౌలిలో కాల్పుల కలకలం సృష్టించింది. పోలీసులపై కాల్పులు జరిపిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులను ప్రభాకర్ ను పట్టుకునేందుకు ప్రయత్నించగా అతడు గన్‌తో కాల్పులకు పాల్పడ్డాడు. నిందితుడి కాల్పుల్లో కానిస్టేబుల్ వెంకట్‌రామ్‌రెడ్డికి గాయపడ్డాడు. వెంటనే పోలీసులు చాకచక్యంగా నిందతుడు ప్రభాకర్ రెడ్డిని పట్టుకున్నారు. వెంటనే కానిస్టేబుల్ ను స్థానిక ఆస్పత్రికి తరలించారు. దొంగ బత్తుల ప్రభాకర్‌ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. తెలంగాణ, ఎపిలో 80 కేసుల్లో బత్తుల ప్రభాకర్ మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ గా ఉన్నారు. అతని వద్ద 2 గన్‌లను, 23 బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మహిళా జర్నలిస్ట్ పై ప్రిజం పబ్ మేనేజ్‌మెంట్ దాడి చేసింది. ప్రిజం పబ్ వద్ద జరిపిన దొంగ కాల్పులు నేపథ్యంలో అక్కడికి వెళ్లి రిపోర్ట్ చేస్తున్న మహిళ జర్నలిస్ట్, కెమెరా మ్యాన్ పై ప్రిజం పబ్ మేనేజ్ మెంట్, సిబ్బంది దాడి చేశారు.

**మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్ అలియాస్ రాహుల్ రెడ్డి...**

**యూట్యూబ్ వీడియోలే గురువులు!**

**గతరాత్రి ప్రిజమ్ పబ్ వద్ద కాల్పులు**

**ఘరానా నేరగాడు బత్తుల ప్రభాకర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**వివరాలు తెలిపిన డీసీపీ వినీత్**

హైదరాబాద్ పోలీసులు గత రాత్రి గచ్చిబౌలిలోని ప్రిజమ్ పబ్ వద్ద ఘరానా నేరస్తుడు బత్తుల ప్రభాకర్ ను అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. పబ్ వద్దకు ప్రభాకర్ వచ్చాడన్న సమాచారంతో అక్కడికి వెళ్లిన పోలీసులపై... ప్రభాకర్ రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు. అనంతరం అతడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడి నుంచి రెండు తుపాకులు, 23 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన డీసీపీ వినీత్ మీడియాకు వివరాలు తెలిపారు. బత్తుల ప్రభాకర్ అలియాస్ రాహుల్ రెడ్డి చిత్తూరు జిల్లాకు చెందినవాడు అని వెల్లడించారు. అతడిపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో 80 వరకు కేసులు ఉన్నాయని... పలు కేసుల్లో అతడు మోస్ట్ వాంటెడ్ గా ఉన్నాడని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లోనూ అతడు నేరాలకు పాల్పడిన చరిత్ర ఉందని డీసీపీ వివరించారు. పోలీసులకు దొరక్కుండా తప్పించుకోవడం ఎలా అనేది యూట్యూబ్ వీడియోలు చేసి నేర్చుకునేవాడని తెలిపారు. "ఇప్పటిదాకా బత్తుల ప్రభాకర్ 66 కేసుల్లో అరెస్ట్ అయ్యాడు. 2022లో అనకాపల్లి కోర్టుకు తీసుకెళుతున్న సమయంలో తప్పించుకుని పారిపోయాడు. అప్పటినుంచి అతడు దొరకలేదు. గతరాత్రి గచ్చిబౌలిలోని ప్రిజమ్ పబ్ వద్ద అతడ్ని పట్టుకున్నాం. ఈ క్రమంలో ఓ కానిస్టేబుల్ పై కాల్పులు జరపడంతో, ఆ కానిస్టేబుల్ కాలికి గాయమైంది" అని డీసీపీ చెప్పారు.ప్రభాకర్ ను అదుపులోకి తీసుకుని విచారించామని, అతడిచ్చిన సమాచారంతో అతడి నివాసంలో సోదాలు జరిపి 428 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గతంలో జైల్లో ఉన్న సమయంలో తనతో గొడవపడిన తోటి ఖైదీని చంపడానికి బత్తుల ప్రభాకర్ బీహార్ లో తుపాకీ కొనుగోలు చేశాడని డీసీపీ వినీత్ వెల్లడించారు. ఇక, నివాస గృహాల్లో దొంగతనాలు చేయడం వల్ల దొరికిపోయే అవకాశం ఉంటుందని భావించేవాడని... అందుకే ఊరి బయట ఉండే విద్యాసంస్థల్లో ఎక్కువగా చోరీలకు పాల్పడేవాడని వివరించారు.

## నామకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి



**సత్యమేవ జయతే నగల్గిద్ద** నాగల్ గిద్ద మండల మరియు గ్రామ పరిధిలోని ఆప్తులు ఓంకార్ యొక్క కుమార్తె యొక్క నామకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనీ చిన్నారిని ఆశీర్వదించిన పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో వారితోపాటు గుండె రావు పాటిల్ మాజీ సర్పంచ్, శ్రీకాంత్ పిఎసిఎస్ చైర్మన్, సంజీవ్ పాటిల్,శ్రీకాంత్ స్వామి, కశినాథ్ పాటిల్,వైజనాథ్ పాటిల్, తదితరులు పాల్గొనడం జరిగింది

## బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకురాలు




**సత్యమేవజయతే నారాయణఖేడ్** కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఉద్యమ నాయకురాలు చింతల గీతారెడ్డి ఇది చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు.కేంద్రబడ్జెట్ బీహార్ బడ్జెట్ గా మారిందని అభివర్ణించారు.బీజేపీ నుంచి 8మంది ఎంపీలు తెలంగాణలో ఉన్నా నిధులు సాధించింది సున్నా అని విమర్శించారు రాష్ట్రానికి నిధుల కోసం కొట్లాడాల్సిన కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారు కానీ సాధించింది అంతా శూన్యమన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పటి నుంచి కేంద్రాన్ని కోరుతున్నా, నవోదయ, సైనిక్ స్కూళ్లు, ఐఐఎం, ట్రిపుల్ ఐటీ, లాంటి విద్యాలయాల ప్రకటన గానీ, తెలంగాణకు ఉపయోగపడే మరే అంశం గానీ బడ్జెట్లో లేదన్నారు ప్రాంతీయ పార్టీలకు ఎంపీలు ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందనే విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు తెలంగాణకు శ్రీరామరక్ష కేసీఆర్ బాపు అని పేర్కొన్నారు.

## వసంత పంచమి పురస్కరించుకుని ఏడుపాయల వన దుర్గ భవాని మాత ను దర్శించుకున్న ఖేడ్ ఎమ్మెల్యే



**సత్యమేవజయతే నారాయణఖేడ్** మెదక్ జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఏడుపాయల వనదుర్గ భవాని మాత ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఎమ్మెల్యే గారితో పాటు మాజీ ఎంపీపి జీవుల నాయక్,రామ్ రెడ్డి తదితరులు దర్శించుకున్నారు

### వివాహ వేడుకల్లో మాజీ జిల్లా ప్రణాళిక సభ్యులు



**సత్యమేవజయతే నారాయణఖేడ్** నారాయణాఖేడ్ మండల్ చప్తా కే గ్రామానికి చెందిన పిఏసీయస్ డైరెక్టర్ బస్వారాజ్ గారి సోదరుడు తోట గీత మారుతీ గార్ల కూతురు వివాహం హైదరాబాద్ లో జరిగినందున ఆ వివాహనికి జిల్లా ప్రణాళిక మాజీ సభ్యులు మాలదేవి నగేష్ షేట్కార్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు వారితో పాటు చిన్న ముబారక్ పూర్ మాజీ సర్పంచ్ మధు తదితరులు కలరు

# వసంత పంచమి రోజు అక్షరాభ్యాసం ఎందుకు చేయాలి ఎలా చేయాలి



**సత్యమేవజయతేనారాయణఖేడ్** వసంత పంచమి నాడు అక్షరాభ్యాసం చేయించడం అనేది అనాది కాలంగా ఆచారంగా వస్తూ ఉంది. సాధారణంగా సరస్వతి అమ్మ ఆవిర్భావ దినం రోజు విద్య మొదలుపెడితే సకల విద్యలు సులభంగా సుసాధ్యం అవుతాయి అనేది నమ్మకం. యజ్ఞం, పూజలు, అర్చనలు పూర్తి అయిన తరువాత గురువులు తమ చిన్నారిని ఒడిలో కూర్చోబెట్టుకుని పలక మీద బలపంతో ఓం నమ.. శివాయ సిద్ధం నమ.హ. అని రాసి దిద్దిస్తారు.

**అక్షరాభ్యాసం ఎలా చేయాలి...**

విద్య బతుకు తెరువును చూపేది మాత్రమే కాక బతుకు పరమార్థాన్ని తెలిపేది అని కూడా మన పెద్దల అభిప్రాయం. ఈ దృష్టితోనే అక్షరాభ్యాసాన్ని ఒక పవిత్రమైన సంస్కారంగా మనవాళ్లు రూపొందించారు. వసంత పంచమి సందర్భంగా పిల్లలతో తొలిసారి అక్షరాలు దిద్దించడం మన ఆనవాయితీ.పర్వదినాలు అక్షరాభ్యాసానికి అనువైనవి. ముఖ్యంగా విజయదశమీ, శరన్నవరాత్రుల్లో మూలా నక్షత్రం ఉన్న రోజు, శ్రీపంచమి వంటి పర్వదినాలలో ఈ కార్యక్రమం చేయటంవల్ల ఆ దేవతల ఆశీస్సులూ అనుగ్రహమూ లభించి, విద్యాభివృద్ధికి దోహదం కలిగిస్తుందని మన నమ్మకం.లసర్వసాధారణంగా అక్షరాభ్యాసం ఐదో ఏట చేస్తారు. ఆ వయస్సు వచ్చేసరికి విషయాన్ని గ్రహించి అర్థం చేసుకుని, మనస్సులో నిలుపుకొనే శక్తి విద్యార్థికి లభిస్తుంది. ఈ కాలంలో దేశకాల పరిస్థితులను బట్టి మూడవయేటనే అక్షరాభ్యాసం చేస్తున్నారు. ఉదయం వేళ ఇంట్లోగానీ, దేవాలయంలోగానీ, పాఠశాలలోగానీ, పెద్దలు, గురువుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించవచ్చు.మన సంప్రదాయంలో విద్యాధిదేవతలు కొందరున్నారు. అక్షరాభ్యాసం నాడు ఆ దేవతలను పూజించి విద్యార్థిచేత అక్షరాలు దిద్దించటం సంప్రదాయం. సకల విఘ్నాలనూ తొలగించే వినాయకుణ్ణి, విద్యల దేవత అయిన సరస్వతీ దేవిని అర్చించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. దక్షిణామూర్తి, దత్తాత్రేయుడు, విష్వక్సేనుడు మొదలైనవారిని విద్యాదేవతలుగా పూజిస్తారు.ఆ తరువాత 'ఓం నమః శివాయః సిద్ధం నమః' అనే అక్షరాలను విద్యార్థిచేత దిద్దిస్తారు. విద్యాధి దేవత సరస్వతి అయినా, జ్ఞానస్వరూపుడు శివుడు కాబట్టి 'నమశ్శివాయ' అక్షరాలు దిద్దడంతో అక్షరాభ్యాసం ప్రారంభమవుతుంది.విద్యార్థితో తొలి అక్షరాలను బియ్యంపై రాయించే ఆచారం కొన్నిచోట్ల ఉంది. ఆ చిన్నారికి ఎప్పుడూ ధనధాన్యాలు సమృద్ధిగా చేకూరాలని దీవించడమే ఇందులోని అంతరార్థం.


## అండర్-19 క్రికెట్ వరల్డ్ కప్ గెలుపొందిన ఇండియా అమ్మాయిల టీమ్‌కు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శుభాకాంక్షలు




ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ( 3 వికెట్లు, 44 పరుగులు) జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిషను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. టోర్నీ ఆసాంతం త్రిష అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుందన్నారు.ఆమె మరింత ఉన్నతస్థాయికి వెళ్లాలని, అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యుత్తమ ప్లేయర్‌గా ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.క్రికెట్, ఇతర క్రీడల్లో రాణించాలనుకుంటున్న ఎంతోమంది ఆడబిడ్డలకు అమ్మాయిల గెలుపు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.పిల్లల్లో ఉన్న క్రీడాసక్తిని, కల్చరల్ స్కిల్స్‌ను గుర్తించి వారు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాణించేలా ప్రోత్సహించాలని తల్లిదండ్రులు, గురువులకు మంత్రి సూచించారు.క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, వారికి అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు అత్యాధునిక వసతులతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీనీ ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.

## నల్లగొండ జిల్లాలో ఆపరేషన్ స్మైల్-XI ద్వారా 99 మంది బాలకార్మికులకు విముక్తి

### -జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




**సత్యమేవ జయతే- నల్గొండ**

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్-%శ×% విడతలో జిల్లా వ్యాప్తంగా 99 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 03 సబ్ డివిజన్ లలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్- 11 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా జరిగింది.అన్ని శాఖల సమన్వయంతో 99 మంది బాలకార్మికులను గుర్తించి కాపాడడం జరిగిందనీ తెలిపారు.ఇందులో 88 మంది మగ పిల్లలు మరియు 11 మంది బాలికలు ఉన్నారని తెలిపారు.వీరిన%శీ%దరినీ వారి కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 61 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది.

బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు.ఆపరేషన్ స్మైల్ -%శ×% లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పై వివక్ష చూపి నిధుల కేటాయింపు లో అన్యాయం చేసినందుకు నిరసన



**సత్యమేవ జయతే – హైదరాబాద్**

ఈ కార్యక్రమం విజయవంతం చేయడం కోసం శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ జగదీష్ గౌడ్ గారి పిలుపుమేరకు, శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి శిరీష సత్తూర్ గారు మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ గారు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి గార్లతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాయకురాలు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలనతో ఆత్మహత్య చేసుకున్న బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి (కొంపల్లి) నివాసం వెళ్లి, కుటుంబ సభ్యులను పరమర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు



**సత్యమేవ జయతే -హైదరాబాద్** కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలనతో ఆత్మహత్య చేసుకున్న బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి (కొంపల్లి) నివాసం వెళ్లి, కుటుంబ సభ్యులను పరమర్శించిన మాజీ మంత్రి హరీష్ రావుఎమ్మెల్యే వివేకానంద గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య కు గల కారణాలు అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రి హరీష్ రావు. ఎమ్మెల్యే వివేకానంద గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్, తదితరులువేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య కు గల కారణాలు అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రి హరీష్ రావు.
ఏడాది నుండి రియల్ఎస్టేట్ లో నష్టాలు వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేసేవారని కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులు
బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచిన హరీష్ రావు ఆత్మహత్య చేసుకున్న వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించాము. ఆ కుటుంబ ఆవేదన చూస్తే కళ్ళల్లో నీళ్లు తిరుగుతున్నాయి. వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య ఒకరకంగా చెప్పాలంటే కాంగ్రెస్ ప్రభుత్వ హత్య. ఒకప్పుడు బిల్డర్ అంటే క్యూ కట్టి అప్పులు ఇచ్చిన బ్యాంకులు, 14 నెలల కాంగ్రెస్ పాలన పుణ్యమా అని అప్పు పుట్టని పరిస్థితి. ఒక్క అపార్ట్మెంట్ కూడా అమ్ముడుపోక, బ్యాంకుల్లో అప్పులు రాక దిక్కు తోచని స్థితిలో ఆత్మ స్థైర్యం కోల్పోయి ఆత్మహత్య చేసుకున్నడు. ఒక యువ బిల్డర్ ఇలా 39 ఏళ్ల వయసులో చనిపోవడం బాధాకరం. 5ఏళ్ల చిన్న పసిపాప కూడా ఉంది. ఆ కుటుంబ రోదనకు కారణం ఎవరు. మిగతా బిల్డర్లు ఇలాంటి ఆత్మహత్యలు చేసుకోకుండా చూడాలని రేవంత్ రెడ్డిని ఆ కుటుంబ సభ్యులు కోరుతున్నారు. గొప్ప మానవత్వం వారిది.
కాంగ్రెస్ పాలనలో రైతులు, చేనేత కార్మికులు, ఆటో డ్రైవర్లు.. ఇప్పుడు బిల్డర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. బిఆర్ఎస్ పాలనలో నిర్మాణ రంగానికి స్వర్గధామంగా ఉన్న హైదరాబాద్ లో ఫ్లాట్లు అమ్ముడు పోలేదని బిల్డర్ ఉరేసుకునే పరిస్థితి రావడం శోచనీయం.ఈ ఆత్మహత్యలన్నిటికీ ప్రత్యక్షంగా, పరోక్షంగా కాంగ్రెస్ నిర్లక్ష్య పాలన, అనాలోచిత అసమర్థ విధానాలే కారణం.నేను రియల్ ఎస్టేట్ రంగం నుంచి వచ్చాను, రియల్ ఎస్టేట్ గురించి నాకు చెప్తారా?' అని మీడియా సమావేశంలో దబాయించిన సీఎం రేవంత్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో రియల్ ఎస్టేట్ రంగాన్ని చేజేతులా నాశనం చేస్తున్నడు.ఇప్పటికైనా హైడ్రా దుకాణం బంద్ చేయండి రేవంత్ రెడ్డి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్న పరిస్థితి. ప్లాట్లు అమ్మలేక, మిత్తీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు.విదేశాల్లో ఉండే వారు, ఉత్తర భారత ప్రజలు హైదరాబాదులో అపార్ట్మెంట్లు కొనేందుకు వెనుకడుతున్న పరిస్థితి. హైడ్రా భయం వల్ల హైదరాబాదులో పెట్టుబడులు పెట్టలేని దుస్థితి. వాళ్లు బతుకుతూ 10 మందిని బతికించే బిల్డర్ల ప్రాణం మీదకు తెచ్చింది ఈ కాంగ్రెస్ సర్కారు హైడ్రా అని చెప్పి పర్మిషన్లు ఉన్న బిల్డింగులు కూల కొట్టావు. కోర్టు మొట్టికాయలు వేసింది.
నెగిటివ్ ఎన్విరాన్మెంట్ సృష్టించావు. పాజిటివిటీ లేకుండా పోయింది. మెట్రో రద్దు అన్నడు, ఫార్మా సిటీ రద్దు అన్నడు, పది గంటల తర్వాత దుకాన్లు బంద్ అన్నాడు..ఇలా అనాలోచిత నిర్ణయాలు చేశారు.
రాష్ట్రవ్యాప్తంగా ప్లాట్లు అమ్ముకోలేని పరిస్థితి. పదేళ్లలో కేసీఆర్ హైదరాబాదును రోలు మోడలుగా తేర్చిదిద్దారు. ఏడాదిలో రేవంత్ రెడ్డి హైదరాబాద్ ఖ్యాతిని దిగజార్చాడు. బిల్డర్స్ అసోసియేషన్లు తోటి బిల్డర్ ప్రాణాలు కోల్పోతే స్పందించాల్సిన అవసరం ఉంది.
కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి కష్టాన్ని పట్టించుకోండి.
చిన్న బిల్డర్లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వారితో మాట్లాడండి. హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి లో ఎందుకు అనుమతులు ఆలస్యం అవుతున్నాయి.యూసీ రావాలంటే ఎందుకు రావడం లేదు. మీరే మున్సిపల్ మంత్రిగా ఉన్నారు మీరే ముఖ్యమంత్రిగా ఉన్నారు ఇప్పటికైనా చొరవ చూపండి. అధికారం ఎవరికి శాశ్వతం కాదు. ప్రజలు ముఖ్యం. వేణుగోపాల్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. రియల్ ఎస్టేట్ రంగం పూర్వ వైభవం పొందేలా చొరవ తీసుకోవాలి. భేషజాలకు పోకుండా ఆత్మ విమర్శ చేసుకోండి. ఇప్పటికైనా మేల్కోకపోతే పదేళ్లుగా పురోభివృద్ధిలో ఉన్న తెలంగాణ, తిరోగమనం బాట పట్టే ప్రమాదం ఉంది.ఎల్ఐసి లో ఉన్న 18 లక్షల డబ్బును తెచ్చి అప్పులు కట్టి చనిపోయాడు వేణుగోపాల్ రెడ్డి. అలాంటి నిజాయితీపరుడు ఈరోజు కాంగ్రెస్ అనాలోచిత నిర్ణయాల వల్ల బలైపోయాడు. రాష్ట్ర ప్రజలారా ఆత్మహత్యలు పరిష్కారం కాదు. రైతన్నలు, నేతన్నలు, ఆటో కార్మికులు ,బిల్డర్లు.. ఏ ఒక్కరు ఆత్మహత్యలు చేసుకోవద్దు.
మీకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుంది. మీ కోసం అలుపెరుగని పోరాటం చేస్తుంది. వేణుగోపాల్ రెడ్డి కుటుంబానికి బిఆర్ఎస్ బాసటగా నిలుస్తుంది. ఆ కుటుంబాన్ని నిలబెట్టేందుకు అన్ని రకాలుగా సాయం చేస్తాం. బిల్డర్ అసోసియేషన్ కూడా ముందుకు వచ్చి మద్దతుగా నిలబడాలని కోరుతున్నాం.
తోటి బిల్డర్ ఆత్మహత్య చేసుకొని ఐదు రోజులు గడిచింది ఒక్క బిల్డర్ అసోసియేషన్ కూడా వచ్చి కుటుంబాన్ని పరామర్శించలేదు.
రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికి స్పందించలేదు. బిల్డర్ చనిపోతే చీమకుట్టినట్టు లేదు. బిల్డర్ చనిపోవడం మొదటిసారి. కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుపడాలి. త్వరలో జరిగే అసెంబ్లీ సమావేశంలో బిల్డర్ సమస్యల గురించి మాట్లాడదాం. ప్రభుత్వం కళ్లు తెరిపిస్తాం.

# వడ్ల కొండ కృష్ణ ను సూర్యాపేట శివారులో కిరాతకంగా చంపిన హంతకులకు ఉరి శిక్షలు విధించాలి




**సత్యమేవ జయతే – సూర్యాపేట** వడ్ల కొండ కృష్ణ ను సూర్యాపేట శివారు లో కిరాతకంగా చంపిన హంతకులకు ఉరి శిక్షలు విధించాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కాన్ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ వి. ఎల్. రాజు తెలంగాణ ప్రభుత్వం ను డిమాండ్ చేసారు.నేడు సంస్థ కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశం లో దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు. సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్. మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు లతో కలిసి మాట్లాడారు. తుంగతుర్తి ప్రాంతానికి చెందిన గౌడ. శెట్టిబలిజ కులానికి చెందిన భార్గవి అనే యువతి ని ప్రేమించి ప్రేమ వివాహం చేసికున్న వడ్ల కొండ కృష్ణ ను కుల వివక్షత తోనే భార్గవి బంధువులు. కొంతమంది హంతక ముఠా కలిసి రిపబ్లిక్ డే నాడే కలిసి హత్యచేసారని తెలిపారు.హంతకుల%శీ%తా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అన్నారు. కేసు వాపసు తీసికొని రాజీకి రాకపోతే. హతుడు తండ్రి. చెల్లమ్మ ను సైతం చంపేస్తామని హంతకులు బెదిరిస్తున్నారని.. బాధితుల కుటుంబ సభ్యులకు. హతుడు తండ్రి కి తక్షణమే రక్షణ కల్పించాలని ప్రభుత్వం ను డిమాండ్ చేసారు.అసలు ఈ పరువు హత్యలు పేరుతో కుల ఉన్మాదులు చేస్తున్న హంతక చర్యలు కు. ఈ హత్య వెనుక నిందుతులకు ప్రభుత్వం.కాంగ్రెస్ పార్టీ లోని సహకార%శీ% ఉన్నదని ఆరోపణలు చేసారు.గతంలోనూ మిర్యాలగూడ ప్రాంతంలో ఆర్యవైశ్య యువత నూ ప్రేమ వివాహ%శీ% చేసికున్న ప్రణయ్ అనే మాల యువకున్ని బీహార్ కిల్లర్ లకు సుపారీ ఇచ్చి చంపేశారని.. నిజామాబాద్ లో రెడ్డి అమ్మాయి ని ప్రేమించడానికి మాదిగ యువకుడు మధుకర్ మాదిగ ను మర్మాంగా లు కోసి మరీ పాశవిక%శీ% గా చంపారాని ఆందోళన వ్యక్తం చేసారు. కులాంతర వివాహ%శీ% చేసికున్న దంపతులకు రక్షణ కోసం ప్రత్యేకంగా చట్టం ను చేయాలని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ ను డిమాండ్ చేసారు.%ాజ. ాు% చట్టం ప్రకారం ప్రస్తుతం హతుడు వడ్ల కృష్ణ తల్లి తండ్రులకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. తెలంగాణ లో. బీసీ సామాజిక వర్గం నకు చెందిన వారు తోటి బాధితుల ఎస్సీ కులం వారిపైన కుల వివక్షత చూపి బీసీ లను కులాంతర వివాహ%ా% చేసికున్న వారిని అత్యంత దారుణం గా హత్యలు చేయడం వెనుక ప్రేరేపిస్తున్నది మనువాద వర్ణ. కుల వ్యవస్థ లేనని ప్రకటించారు. ప్రస్తుతం ఆధునిక సమాజం లో భారత్. తెలంగాణ లోనూ నేటికి కుల వివక్షత. అంటరాని తనం పాటించడం దారుణం అన్నారు. ఈ రకమైన హత్యలు కు యావత్ కుల సమాజం బాధ్యత వహించాలని. సిగ్గుతో తలవంచుకోవాలన్నారు. వడ్ల కృష్ణ ను చంపిన ఈ హంతకులకు కోర్ట్ లు బెయిల్ ఇవ్వరాదన్నారు. హంతకులకు కఠినం గా శిక్షించాలని.. బాధిత కుటుంబ సభ్యులు ను రాష్ట్ర సీఎం. రేవంత్ రెడ్డి. మంత్రి కోమటి రెడ్డి వెంకరెడ్డి లు పరామర్శించాలని ప్రభుత్వం ను నాయకులు డిమాండ్ చేసారు.దళిత బంధుతుల పక్షం పోరాటం పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రకటించారు.

# ఫాజుల్ నగర్ జలశయానికి చేరిన ఎల్లంపల్లి జలాలు



**సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల** ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్‌వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామంలోని ఫాజుల్ నగర్ రిజర్వాయర్ ఎల్లంపల్లి నీటితో నింపడంతో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఎల్లంపల్లి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు..
– ప్రభుత్వ విప్ కామెంట్స్
సరిగ్గా పదిరోజుల క్రితం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాల ప్రారంభం కోసం ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొన్నం ప్రభాకర్ రుద్రంగి మండల కేంద్రానికి వచ్చిన రోజు ఈ ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలు రైతుల ఇబ్బందులు తెలిసిన వాడిగా రైతులకు నీటి విడుదల చేయాలి కోరడం జరిగింది..వేసవి కాలం ప్రారంభం కాకముందే శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి మోటార్ ఆన్ చేసి నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుంది..రైతుల బోర్ బావులు, బావులు, పొలాలు భూగర్భ జలాలు ఎండిపోకుండా ముందస్తుగా నీటి విడుదల చేయడం జరుగుతుంది..
ఆయా గ్రామాల్లో చెరువులు కుంటలు నింపడం జరుగుతుంది..గతంలో రైతులు రోడ్డు ఎక్కితేనే నీరు విడుదల చేసే పరిస్థితి ఉండేది.. కానీ నేడు రైతులకు రానున్న రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే నీరు

# కస్తూర్బా హాస్టల్‌లో విద్యార్థిని అదృశ్యం.. బంధువుల పేరుతో బయటకు తీసుకెళ్లిన దుండగులు.



**సత్యమేవ జయతే – భద్రాద్రి కొత్తగూడెం.** భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపాడులో కస్తూర్బా హాస్టల్ విద్యార్థిని అదృశ్యమయింది. బూర్గంపాడులోని జూనియర్ కాలేజీలో నర్సింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిని.. శనివారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తులు బంధువుల పేరుతో బయటికి తీసుకెళ్లారు. రాత్రి పొద్దుపోయినా ఆమె తిరిగి రాకపోవడంతో సిబ్బంది ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. బూర్గంపాడుకు చేరుకున్న తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బాలిక ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి

**సత్యమేవజయతే నారాయణఖేడ్** మనుర్ మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామ ఆప్తులు ప్రభు రావు కుమార్తె వివాహము నారాయణఖేడ్ పట్టణం లోని రహమాన్ పంక్షణ్ హాల్లో జరుగగా ఆ వివాహ వేడుకల్లో పాల్గొనీ శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్ర శేకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ సర్పంచ్ గుండె రావు పాటిల్ పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి , గోవింద్ రావు,బాబు రావు, చందర్ రావు, గోవింద్ రావు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర బడ్జెట్లో సామాన్య మధ్యతరగతి ఉద్యోగులకు ఊరట కల్పించడం హర్షనీయం ఖేడ్ పీఆర్టీయు ప్రధాన కార్యదర్శి



**సత్యమేవజయతే నారాయణఖేడ్** శనివారం ప్రవేశపెట్టిన 2025 కేంద్ర బడ్జెట్లో సామాన్య మధ్య తరగతి ఉద్యోగులకు ఊరటం కల్పించడం హర్శణీయం అని నారాయణఖేడ్ పిఆర్టియు ప్రధాన కార్యదర్శి రాజు ఉపాధ్యాయులు పేర్కొన్నారు ఈ బడ్జెట్ లో కేవలం కార్పొరేట్ రంగానికి రాయితి ఇస్తే సరిపోదని సామాన్య మధ్యతరగతి వారికి కూడా రాయితీలు అవసరమని గ్రహించి 12 లక్షల ఆదాయం వరకు ఐటీ నుండి మినహాయింపు కల్పించడం హర్షనీయం అదేవిధంగా 18 లక్షల వరకు, 70 వేల వరకు,25 లక్షల వరకు, ఒక లక్ష పదివేల వరకు లబ్ధి చేకూరనుంది కానీ క్యాపిటల్ గేయిన్స్ విషయంలో ఎలాంటి రాయితీలు వర్తించవు దీనితో పాత మినహాయింపు విధానానికి స్థానానికి స్వస్తి చెప్పనట్లే అని ఒక ప్రకటనలో పేర్కొనడం జరిగింది

## సదాశివపేట మండలం ఎల్లారం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ మరియు శిఖర ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం



**సత్యమేవ జయతే- సంగారెడ్డి** సంగారెడ్డి ఎమ్మెల్యే గారి తనయుడు చింత సాయినాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ...ఆలయ కమిటీ సభ్యులు సాయినాథ్ గారిని శాలువాతో సన్మానించారు. ..శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ మరియు శిఖర ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని చింత సాయినాథ్ తెలిపారు.

## సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలంలోని కన్నెపల్లి కనికి ప్రాజెక్టు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సందర్శించారు



**సత్యమేవ జయతే – సిర్పూర్ కాగజ్ నగర్** సిర్పూర్ కాగజ్ నగర్ : ప్రవీణ్ కుమార్ సార్ గారి ఆదేశాల మేరకురామతెంకీ నవీన్ గారి ఆధ్వర్యంలోటిఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా ఈరోజు కన్నేపెల్లి వెళ్లడం జరిగింది గత దివంగత ఎమ్మెల్యే పాల్వాయి పురుషోత్తం రావు గారి పీరియడ్లో కానికి కన్నెపల్లి ప్రాజెక్టు నిర్మిస్తానని మాటిచ్చారు దురదృష్టవషత్తు పురుషోత్తం రావు గారు చనిపోయారు తర్వాత కోనేరు కోనప్ప గారు ఆ నిర్మాణాన్ని ఏదో నిమ్మకు నేరెత్తినట్టు చేసి బిల్లులు లేపుకున్నాడు తప్ప దాన్నే కాలువల నిర్మించలేదు సగం మధ్యలో పనిచేసే వదిలిపెట్టారు ఆ చెరువు తోటి ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదు నిర్మించారు గాని అది ఎటువంటి ఉపయోగం లేకుండా కనీసం ఒక 5 ఎకరాలు కూడా నీరు ద్వారా సాగులోకి లేదు దీన్ని టిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులూ నక్క శంకర్ కౌతాల మండల కన్వీనర్ బండుపతెల్ ఖండించారు ఇప్పుడు గెలిచిన పాల్వాయి హరీష్ బాబు గారు దీన్ని దృష్టిలో పెట్టుకొని దీనికి మరమ్మత్తులు చేయించి కాల్వ నిర్మించాలని కన్నెపల్లి గ్రామస్తులతో కలిసి భారత రాష్ట్ర పార్టీ తరపున సందర్శించి త్వరగా ప్రాజెక్టుని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల పెద్ద ఎత్తున రైతులతో కలిసి ధర్నా చేస్తామని డిమాండ్ చేయడం జరిగిందీ.
ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ నగోసే గణపతి, కౌటాల మండలం యూత్ కార్యదర్శి బజి రావు, సనుల గణేష్, జాడి శివరామ్, జుంది సంపత్,మనోజ్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ ఆది శ్రీను, సంతోష్, ఠాగూర్ పాల్గొన్నారు.

## ఇది ప్రజా బడ్జెట్,మిడిల్ క్లాస్ బడ్జెట్

### 12 లక్షల వరకు నో ఇన్ కం ట్యాక్స్

### కొత్త పరిశ్రమలు ప్రారంభించే మహిళలు ఎస్సీ ఎస్టీ లకు 2 కోట్ల లోన్



**సత్యమేవ జయతే – హైదరాబాద్** %నిన్న ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ ఇది ప్రజా బడ్జెట్ మిడిల్ క్లాస్ బడ్జెట్ అని బీజేపీ యువ నాయకులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ ప్రకటనలో తెలిపారు ఈ బడ్జెట్ దేశ స్థితి గతినే మార్చే విధంగా ఉన్నదని ఇది మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ ప్రవేశ పెట్టడం గర్వకారణమని వారు అన్నారు 12 లక్షల వరకు నో ఇన్ కం టాక్స్ ఇది చాలా పెద్ద నిర్ణయమని వారు అన్నారు 2027 అమెరికా చైనా తర్వాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం ప్రతిపక్షాలు బిజెపి ఎదుగుదల చూసి ఓర్వలేకనే బడ్జెట్ పై కామెంట్ చేస్తున్నారని వారు అన్నారు ఎస్సీ ఎస్టీ లు మొదటిసారి పరిశ్రమలు ప్రారంభించేవారికి 2 కోట్ల రుణం అందిచడం పేద వర్గాలను ఉన్నత వర్గాలగా తీర్చిదిద్దటానికి చేస్తున్న గొప్ప పరిణామం అని వారు అన్నారు.

## మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### మూడు జిల్లాల మహాసభను విజయవంతం చేయండి

### -ఈనెల 9న వేములవాడలో మహాసభ




**సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యూ జె హెచ్ 143 మూడు జిల్లాల మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ లు పిలుపునిచ్చారు. ఈనెల 9న వేములవాడ పట్టణంలోని మహాదేవ్ కళ్యాణ మండపంలో మహాసభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతులమీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు చెందిన జర్నలిస్టులు మహాసభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మహాసభకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు తాహెర్ పాషా, రేగుల రాంప్రసాద్, కొలిపాక నర్సయ్య, తీగల మల్లికార్జున్, కనకారెడ్డి, పాశం భాస్కర్ రెడ్డి, జిల్లా రమేష్

## సీఎం రేవంత్ రెడ్డికి.. ఆ రోగుల లక్షణాలు :

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.



**సత్యమేవ జయతే హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ మానసిక స్థితి మీద నాకు సీరియస్ డౌట్స్ ఉన్నాయి.. నాకే కాదు, యావత్తు తెలంగాణకు అనుమానాలు ఉన్నాయని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు, మాటలు, చేతలు చూస్తుంటే యాంటీ సోషల్ పర్సనాలిటీ డిసార్డర్, బార్డర్‌లైన్ పర్సనాలిటీ డిసార్డర్ లేదా బైపోలార్ డిసార్డర్ రోగి లక్షణాలుగా కనిపిస్తున్నాయని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. సీఎం బాధ్యతలు ఎవరికైనా తాత్కాలికంగా అప్పజెప్పి వారిని ఎర్రగడ్డలో ఉన్న మెంటల్ హాస్పిటల్ లేదా ఆశా హాస్పిటల్ లేదా చేతన హాస్పిటల్‌లో ఉన్న క్వాలిఫైడ్ మెంటల్ హెల్త్ ప్రొఫెషనల్స్‌కు చూపిస్తే బాగుంటుందేమో ఆలోచించాలని వారి కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు మళ్లి మొండిచెయ్యి

## టీపీసీసీ మైనారిటీ విభాగం

## రాష్ట్ర కార్యదర్శి ఎం.ఏ.హకీం



**సత్యమేవ జయతే/హత్నూర:** కేంద్రం 50,65,345 లక్షల కోట్లు బడ్జెట్ ప్రకటించినప్పటికి తెలంగాణకు మొండిచెయ్యి చూపించారని టీపీసీసీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎంఏ హకీం మండిపడ్డారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు

తెలంగాణాకు విభజన చట్టంలో రావలసిన నిధులు

బయ్యారం స్టీల్ ప్లాంట్

హైదరాబాద్ నాగపూర్ కరిడార్

మెగా లెధర్ పార్క్

మెట్రో రైలు రెండో దశ నిధుల కేటాయింపు

పలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కు జాతీయ హెూదా ప్రత్యేక నిధుల కేటాయిపులో వివక్ష చూపిందని మండిపడ్డారు. తెలంగాణ నుండి బిజెపి కి చెందిన ఎనిమిది మంది ఎంపీలు ఇద్దరు మంత్రులు ఉండి కుడా తెలంగాణ నిధులు రాబట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. తెలంగాణకు కేంద్ర బడ్జెట్ పై నిరసనగా పీసీసీ ఆదేశానుసరం నేడు అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్,మొహమ్మద్ రఫీక్,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి.

### కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి.

### -రాష్ట్రాల హక్కులను లాక్కునే చర్యలు బడ్జెట్లో పెట్టిన బిజెపి.

### -కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ కోసం బాటలు వేస్తున్న బిజెపి

### ఆరెస్సెస్ వ్యూహ్యాలు విద్యలో అమలుకు చర్యలు.

### బడ్జెట్లో నిధుల కోతకు నిరసనగా సంగారెడ్డి జిల్లా లో కేంద్రం దిష్టిబొమ్మ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈరోజు దగ్ధం చేయండి జరిగింది.

### -ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేశ్



**సత్యమేవ జయతే –సంగారెడ్డి** ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూలి కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో దేశ విద్యారంగానికి మోదీ ప్రభుత్వం మొండి చేయి చూపింది. విద్యను మరింత కార్పోరేట్, ప్రైవేటు రంగానికి ధారదత్తం చేయడానికి బడ్జెట్లో చర్యలు తీసుకుంది. %+ఞా%లో 0.5% మరియు విద్యా రంగానికి ప్రతిపాదించిన బడ్జెట్ కంటే బడ్జెట్‌లో 2% తక్కువ కేటాయింపులతో, ప్రభుత్వం ఇచ్చిన “100 శాతం మంచి నాణ్యమైన పాఠశాల విద్య” మరియు “సమ్మిళిత వృద్ధి” అనే దాని వాగ్దానం విఫలమైంది. పి.ఎం.–పోషన్ పథకం (మధ్యాహ్న భోజన పథకం కూడా అత్యంత తక్కువ నిధులు కేటాయించిన దానిలో ఉంది) గతం కంటే విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులో నామమాత్రంగా రూ. 0.2% పెరిగింది. 1,2467.39 కోట్ల నుండి రూ. 1,2500 కోట్లు మాత్రమే విద్యారంగానికి నిధులు పెరిగాయి. ఈ నిధులు యే మాత్రం విద్యా అభివృద్ధి కోసం సరిపోవు. జూన్ 2024 లో వచ్చిన పోషన్ ట్రాకర్ డేటా ప్రకారం, భారతదేశంలో 17 శాతం (2.7 కోట్ల మంది పిల్లలు) తక్కువ బరువుతో, 36 శాతం మంది మందగించి, 6 శాతం మంది ఎలాంటి అవకాశం అందకుండా వృధాగా ఉన్నారని వెల్లడించింది, ఈ లెక్కన ప్రస్తుతం కేటాయించిన కేటాయింపులు ఒక పిల్లవాడికి 5 పైసల మాత్రమే పెరిగాయి. సాక్ష్యం అంగన్‌వాడీ పథకానికి కూడా ఇదే విధమైన తగ్గింపులు బడ్జెట్లో ఉన్నాయి. – ఈరోజు విద్యార్ధులలో భారతదేశం ఎదుర్కొంటున్న తీవ్రమైన పోషకాహార లోపం సమస్యల పట్ల నిర్లక్ష్యానికి ఈ కేటాయింపులు అద్దం పడుతున్నాయి.ఇప్పటికే పాఠశాల విద్యకు దేశంలో నిధుల కొరత తీవ్రంగా వేధిస్తుంది.ఈ నేపథ్యంలో, పాఠశాల విద్యకు రూ. 73,008 కోట్ల నుంచి రూ. 78,572 కోట్లకు నిధుల కేటాయింపు చేశారు. నిధులు 500 కోట్లు పెంచిన సవరించిన అంచనాలలో తగ్గించకుండా చర్యలు తీసుకోవాలిప్రైవేటు రంగంలో పరిశోధకులు కోసం ఈ బడ్జెట్లో కేటాయింపులు పెరిగాయి.

2024లో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో అభివృద్ధి కోసం 2024 బడ్జెట్‌లో ప్రకటించిన ప్రైవేట్ రంగ ఆధారిత పరిశోధన, అభివృద్ధి మరియు ఆవిష్కరణ చొరవ కోసం ప్రభుత్వం రూ. 20,000 కోట్లు కేటాయించింది, అదే సమయంలో ప్రభుత్వ పథకాలు రూ. 355 కోట్ల నుండి 7.89% పడిపోయాయి.

కానీ రూ 327 కోట్లు ప్రైవేట్ సంస్థలకు మూలధనం ఇస్తూ వారి మార్కెట్ అవసరాలకు కేటాయింపులు ఉన్నాయి. ఈ రంగంలో సామాజిక రంగం సమస్యలు పై పరిశోధనలకు అవకాశం లేదు. ఇదొక ప్రమాదకర ధోరణి. సామాజిక రంగాన్ని విస్మరించి శాస్త్రీయ సాంకేతిక ఆవిష్కరణల పెరుగుతున్న ధోరణిని ఈ బడ్జెట్లో కనిపిస్తుంది.ఉన్నత విద్య కోసం 2025–26 బడ్జెట్ కేటాయింపులు నామమాత్రంగా రూ. 47619.77 కోట్ల నుండి రూ. 50077.95 కోట్లకు కేవలం 5% పెరుగుదలను చూపుతాయి, కానీ ఇది 5.22% ద్రవ్యోల్బణం రేటును లెక్కించినప్పుడు ఎటువంటి మార్పును చూపించదు. వాస్తవానికి, ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఉన్నత విద్య వాటా 1% కంటే తక్కువగా ఉంది.కానీ వ్యయాన్ని చూసినప్పుడు అంచనాలు మరింత మసకబారుతున్నాయి.బడ్జెట్‌లో 10 కోట్ల నుండి 50 కోట్లకు బడ్జెట్ కేటాయింపులు పెరిగాయి. కానీ పెరిగినవి( ఐకెఎస్) “ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్” పేరుతో జ్ఞాన వేద విద్య పేరుతో తెలియని వేద విజ్ఞాన ఆవిష్కరణ పేరుతో తీవ్రమైన విద్యా వ్యయాలను తగ్గించడాన్ని మనం చూస్తున్నాము. ఐకెఎస్ పేరుతో దీనికి అధిక నిధులు కేటాయింపులు చేశారు.ఇలా ఆరెస్సెస్ భావాజాలానికి అనుగుణంగా వేద విద్య పేరుతో తీసుకున్న ఈచర్యలు చాలా ఖచ్చితంగా ఒక సైద్ధాంతిక ఎత్తుగడ, నకిలీ సైన్స్ మరియు సంఘ్ సంస్కరణలు ,వక్రీకరించిన చరిత్ర యొక్క సంస్కృతీ సంస్కరణల వైపు. ప్రపంచ స్థాయి ఇన్‌స్టిట్యూషన్స్ స్కీమ్, “స్థూలమైన ప్రపంచ స్థాయి విద్యా మరియు పరిశోధన సౌకర్యాలను” ప్రోత్సహించే లక్ష్యంతో రూ. 1800 కోట్లు నుండి రూ. 475.12 కోట్లు ఉన్నత విద్యలో చేరిన 43 మిలియన్లకు పైగా విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి ఒక దేశాన్ని వక్రీకరించిన పురాతన కాలం నాటి దృక్పథంలో రూపొందించాలనే ప్రభుత్వ లక్ష్యం స్పష్టంగా లేదు. ఈ విషయంలో అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా ఉండటం అసాధ్యమయ్యే స్థాయిలో భారతదేశం ఇప్పటివరకు సాధించిన విద్యావేత్తల మరియు పరిశోధనలలో పురోగతిని బలహీనపరచడానికి ప్రయత్నిస్తుంది.

ఐఐటీలకు అదనపు మౌలిక సదుపాయాల కల్పన హామీ మూలధన వ్యయంలో 7% కోత విధించినది. ఇది బూటకానికి పరాకాష్ట. 2024–25లో 11.06 కోట్లు నుండి 10.27 కోట్లు వరకు. 2025–26లో. కేవలం ఐఐటీలు, ఐఐఎంలు మాత్రమే కాకుండా అన్ని ఇతర కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు నాసిరకంగా ఉన్న నేపథ్యంలో వాటి అభివృద్ధి కోసం చర్యలు ఆర్థిక మంత్రి ప్రసంగంలో ఎలాంటి ప్రస్తావన కనిపించలేదు. 2023–24తో పోలిస్తే యు జి సి కి నిధుల కేటాయింపుహొ 47% తక్కువగా ఉన్నందున, సెంట్రల్ యూనివర్శిటీలకు వచ్చే మొత్తం గ్రాంట్లలో 3% కంటే ఎక్కువ

హెచ్ ఇ ఎఫ్ ఎలోన్‌ల అసలు మరియు వడ్డీ కింద చెల్లించబడుతుంది. ఐఐటీలు, ఐఐఎస్ఈఆర్‌లు మరియు ఐఐఎంలకు గ్రాంట్ల విషయంలో కూడా ఈ పరిస్థితి భిన్నంగా లేదు. సెంట్రల్ యూనివర్శిటీలకు 2024–25లో 372 కోట్ల నుండి 2025–26లో 462 కోట్లకు పెరిగిన హెచ్ ఇ ఎఫ్ ఎలోన్‌ల వాటా ప్రభుత్వ నిధులతో కూడిన విశ్వవిద్యాలయాలలోకి ప్రైవేట్ మూలధనం యొక్క పెరుగుతున్న ప్రవాహాన్ని గుర్తించింది, ఈ సంస్థల స్వయంప్రతిపత్తికి రాజీ పడే ప్రమాదం ఉంది. దేశంలో ఉన్నత విద్యను అభివృద్ధి చేయకపోవడంతో విద్యార్థులు అమెరికా, ఆస్ట్రేలియా, జార్జియా, చైనా, యు.కె. లాంటి దేశాలు వలసలు పోతున్నారు. దీని గురించి కనీస ప్రస్థావన బడ్జెట్లో లేదు. దేశంలో ఎన్.ఈ.పి. అమలు చేయాలంటే (4,82,100 కోట్లు) నిధులు అవసరం అని అంచనా వేసిన బిజెపి ఈ రకమైన నిధులు ఇవ్వలేదు. విద్యావేత్తలు, మేథావులు గత అనేక సంవత్సరాలు నుండి కోరుతున్నట్లు జి.డి.పి.లో 6% నిధులు కేటాయింపు కూడా లేదు.


ఎన్ ఇ.పి.తో, ప్రభుత్వం విద్యను సరుకుగా మార్చడానికి తన చర్యలతో వేగవంతం చేస్తోంది, ఇది సమాజంలోని సంపన్న వర్గాలకు మరింత అందుబాటులో ఉండేలా చేస్తుంది, అదే సమయంలో అట్టడుగు నేపథ్యాల నుండి విద్యార్థులకు నిధులు సమకూర్చే విద్య నుండి మినహాయించే వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఇచ్చిన హామీలైన జిల్లాకో నవోదయ విద్యాలయం, సైనిక పాఠశాలలు, ఏకలవ్య పాఠశాల, ములుగు ట్రైబల్ యూనివర్శిటికి నిధులు కేటాయింపు లాంటి వాటికి చోటులేదు.రాష్ట్రాల హక్కులు లాక్కుని తన విద్య కేంద్రీకరణ కోసం, కార్పోరేటీకరణ కోసం పూనుకుంటుంది. ఈ చర్యలకు వ్యతిరేకంగా విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో పాల్గొన్నలని పిలుపు ఇస్తుంది...ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి రాజేష్, ఉపాధ్యక్షులు హరిష్ ,వాణి లు , ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అర్జున్, విష్ణువర్ధన్, ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లేశం , దుర్గ ప్రసాద్, రవి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి

## ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగా కళ్యాణి



**సత్యమేవ జయతే –ఏటూరు నాగారం** మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క గారి ఆదేశాలమేరకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారి సూచనమేరకు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు గారి ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలంలోని రాంనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఎంపెల్లి రమ గారి నాన్న గారు ఇటీవల మృతి చెందగా ఈ రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించి మంత్రి సీతక్క గారి సహకారంతో 10000/– రూపాయలు ఆర్థిక సహాయం అందించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన వావిలాల ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్, మండల సహాయ కార్యదర్శి ముమ్మానేమి రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షులు గార మహేష్,జోడే నర్సయ్య, జాడి సత్యనారాయణ,భరత్, చిక్కుల మానస, గికూరు భాగ్య,అనిత, లాలక్కమహిళా కార్యకర్తలు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మోదీ బడ్జెట్‌పై తెలంగాణ భీమ్ ఆర్మీ చీఫ్ వనం మహేందర్ తీవ్ర అసహనం.




**సత్యమేవ జయతే – తెలంగాణ** వంచిత వర్గాలకు గట్టి దెబ్బ %-% కార్పొరేట్ మిత్రులకు లాభం మాత్రమే
మోదీ ప్రభుత్వ తాజా బడ్జెట్‌పై తెలంగాణ భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షుడు వనం మహేందర్ గారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ పూర్తిగా లిలిసామాజిక న్యాయానికి వ్యతిరేకంగా, ఆర్థిక సమానత్వాన్ని అపహసించేలా రూపొందించబడిందని ఆయన విమర్శించారు. దేశంలోని దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలు, ముస్లింలు, మైనారిటీలు, రైతులు, కూలీలు, నిరుద్యోగ యువత, మహిళలుఈ వర్గాల అభివృద్ధికి కేంద్రం పూర్తిగా వెన్నుపోటు పొడిచిందని వనం మహేందర్ గారు ధ్వజమెత్తారు.
"ఈ బడ్జెట్ కార్పొరేట్ మిత్రులకు లాభసాటిగా, సామాన్య ప్రజలకు నష్టసాదకంగా ఉంది. కేంద్రం మళ్లీ, మళ్లీ వంచిత వర్గాలను అనుసరించాల్సిన విధానాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది"లిలి అని తెలంగాణ భీమ్ ఆర్మీ చీఫ్ వనం మహేందర్ గారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

వంచిత వర్గాలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు సరిపోవు ?

వనం మహేందర్ గారు పలు గణాంకాలను ప్రస్తావిస్తూ, ఈ బడ్జెట్‌లో దళిత, ఆదివాసీ, వెనుకబడిన వర్గాల సంక్షేమం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందని పేర్కొన్నారు.
ఎస్సీ/ఎస్టీ అభివృద్ధికి కేటాయించిన నిధులు గణనీయంగా తగ్గించబడినట్లు తేలింది
- ముస్లింలు, ఇతర మైనారిటీ వర్గాలకు విద్య, ఉపాధి నిధులు తగ్గించారు
- రైతులకు కనీస మద్దతు ధర పై సరైన హామీ లేకపోవడం
- దళిత, ఆదివాసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, హాస్టళ్ల నిధులు తగ్గించడం
- ఆరోగ్య రంగానికి తగిన ప్రాధాన్యం లేకపోవడం
- కార్మిక వర్గాల సంక్షేమ పథకాలను తగ్గించడం

"దేశంలోని మెజారిటీ వంచిత వర్గాలకు వాస్తవంగా నష్టం కలిగించేలా ఈ బడ్జెట్ రూపొందించబడింది. డబ్బు ప్రవాహం ఉన్నదంతా మోదీ సర్కార్ మిత్రులేనా? సామాన్య ప్రజల సంక్షేమం ఏమైంది?"లిలి అని వనం మహేందర్ గారు ప్రశ్నించారు.
రైతుల కోసం ఏముంది? – వనం మహేందర్ గారి ప్రశ్నలు
రైతుల కోసం మోదీ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో ఏమి చేసిందని చెప్పగలదా? అని తెలంగాణ భీమ్ ఆర్మీ చీఫ్ వనం మహేందర్ గారు నిలదీశారు.
- ఎమ్ఎస్పి గ్యారంటీపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయలేదు
- రైతులకు రుణమాఫీ గురించి ఎటువంటి ప్రకటన చేయలేదు
- వ్యవసాయ ఉత్పత్తుల ధరల పెరుగుదలపై ఎటువంటి నియంత్రణ విధించలేదు
- కౌలు రైతులకు కనీస భరోసా కూడా ఇవ్వలేదు

"రైతులకు ఇంత పెద్ద అన్యాయం చేయడం ఏ ప్రభుత్వమైనా చేయగలదా? మోదీ సర్కార్ రైతుల గురించి ఆలోచించిందా?" అని వనం మహేందర్ గారు నిలదీశారు.
నిరుద్యోగ యువతకు మోదీ బడ్జెట్‌లో ఏముంది?
దేశ యువత, విద్యార్థులకు ఈ బడ్జెట్ నిస్తేజాన్ని మిగిల్చింది అని తెలంగాణ భీమ్ ఆర్మీ చీఫ్ వనం మహేందర్ అన్నారు.
- ఉద్యోగ కల్పనపై సరైన ప్రణాళిక లేదు
- సామాన్య విద్యార్థులకు విద్యా లోన్లు, స్కాలర్‌షిప్‌లు తగ్గించారు
- ప్రభుత్వ రంగ ఉద్యోగ నియామకాలను మరింత తగ్గించారు

"దేశ భవిష్యత్తైన యువతను పట్టించుకోవడం లేదు. ఉద్యోగ అవకాశాలు కల్పించకపోతే భవిష్యత్తులో గందరగోళ పరిస్థితి తప్పదు"లిలి అని వనం మహేందర్ గారు హెచ్చరించారు.
ఆరోగ్య రంగం పట్ల నిర్లక్ష్యం
కరోనా మహమ్మారి తర్వాత ఆరోగ్య రంగానికి భారీగా పెట్టుబడులు పెట్టాలి అనే ఒత్తిడి ఉన్నప్పటికీ, మోదీ సర్కార్ ఈ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది.
- ప్రభుత్వ ఆసుపత్రులకు తగిన నిధులు కేటాయించలేదు
- గతంలో ఉన్న ఆరోగ్య బడ్జెట్ కంటే స్వల్ప పెరుగుదల మాత్రమే ఉంది
- గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన ఆరోగ్య సదుపాయాలకు సరైన ప్రణాళిక లేదు

"కరోనా సమయంలో ఆరోగ్య రంగంలోని లోటుపాట్లు బయటపడ్డాయి. అయినప్పటికీ, ఆరోగ్య రంగాన్ని కేంద్రం పూర్తిగా పట్టించుకోవడం లేదు"లిలి అని వనం మహేందర్ గారు మండిపడ్డారు.
తెలంగాణ భీమ్ ఆర్మీ డిమాండ్లు %-% వనం మహేందర్ నేతృత్వంలో పోరాటం
ఈ బడ్జెట్‌లో దళిత, ఆదివాసీ, వెనుకబడిన వర్గాలకు సరిపడా నిధులు కేటాయించాలని, రైతులకు రుణమాఫీని తక్షణమే ప్రకటించాలని తెలంగాణ భీమ్ ఆర్మీ డిమాండ్ చేస్తోంది.
- ఎస్సీ/ఎస్టీ అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలి
- ఎంఎస్పి హామీతో రైతులను రక్షించాలి
- విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఉచిత విద్య అందించాలి
- నిరుద్యోగులకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి
- ఆరోగ్య రంగానికి భారీగా నిధులు కేటాయించాలి
- వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం కొత్త పథకాలు ప్రవేశ పెట్టాలి

వనం మహేందర్ గారి హెచ్చరిక"మోదీ ప్రభుత్వ బడ్జెట్ వంచిత వర్గాల ఆకాంక్షలను నాశనం చేయడమే కాదు, వారిని మరింత దుర్భర పరిస్థితుల్లోకి నెడుతోంది. తెలంగాణ భీమ్ ఆర్మీ దీనిని సహించదు! ఈ బడ్జెట్‌ను వెనక్కి తీసుకుని, సామాజిక న్యాయం, ఆర్థిక సమానతకు గౌరవం కలిగించే విధంగా మార్చాలి. లేనిచో, మేము గట్టి పోరాటం చేస్తాం!" అని తెలంగాణ భీమ్ ఆర్మీ చీఫ్ వనం మహేందర్ గారు స్పష్టం చేశారు.సమాజాన్ని మేలుకొలుపుదాం %-% తెలంగాణ భీమ్ ఆర్మీ ముందుకు సాగుతుంది!"ఈ బడ్జెట్ వంచిత వర్గాల గొంతు నొక్కే విధంగా ఉంది. తెలంగాణ భీమ్ ఆర్మీ దీన్ని వ్యతిరేకించడంతో పాటు, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి పోరాటం చేస్తుంది. దేశానికి సమగ్ర అభివృద్ధి కావాలంటే అందరికీ సమాన హక్కులు ఉండాలి. మేము దీని కోసం చివరి వరకు పోరాడతాం" అని వనం మహేందర్ గారు తేల్చి చెప్పారు.

# పార్లమెంటులో రామాయణ్



పార్లమెంటులో ఫిబ్రవరి 15న జపనీస్ -ఇండియన్ యానిమేషన్ చిత్రం 1993 నాటి- రామాయణ్ %-% ద లెజెండ్ ఆఫ్ ప్రిన్స్ రామా- ను ప్రదర్శిస్తారు. చిత్రం పంపిణీ సంస్థ గ్రీక్ పిక్చర్స్ ఈ స్పెషల్ స్క్రీనింగ్ వివరాలను వెల్లడించింది. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, పలువురు పార్లమెంటు సభ్యులు వివిధ సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రత్యేక ఆహ్వానితులు ఈ చిత్రాన్ని తిలకిస్తారు. రామాయణ్ చిత్రాన్ని భారత పార్లమెంటులో ప్రదర్శించే మహత్తరమైన అవకాశం ఇచ్చినందుకు తాము ఎంతో సంతోషిస్తున్నామని, కృతజ్ఞతలు చెబుతున్నామని పంపిణి సంస్థ గీక్ పిక్చర్స్ సహ వ్యవస్థాపకుడు అర్జున్ అగర్వాల్ పేర్కొన్నారు. ప్రతిష్టాత్మక స్థాయిలో తమకు ఈ గుర్తింపు లభించడం గర్వంగా ఉందన్నారు. రామాయణం భారతీయ మహోన్నత సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు మహా కావ్యం అని, కొన్ని శతాబ్దాలుగా ఈ మహాకావ్యం ఎన్నో తరాలకు స్ఫూర్తిగా, మార్గదర్శిగా నిలుస్తోందని అర్జున్ అగర్వాల్ పేర్కొన్నారు.రామాయణ %-% ద లెజెండ్ ఆఫ్ ప్రిన్స్ రామా చిత్రం భారతదేశంలో జనవరి 24న విడుదలైంది. ఈ చిత్రం ఇంగ్లీషు భాషలోనూ, హిందీ, తమిళం, తెలుగులో డబ్ చేసి విడుదల చేశారు. చిత్రానికి యూగో సాకో , రాం మోహన్, కొయ్ చి ససకీ దర్శకత్వం వహించారు. గతంలో టీవీలో రామాయణ్ చిత్రంలో నటించిన అరుణ్ గోయల్ ఈ చిత్రం హిందీ వర్షన్ లో రాముడికి డబ్బింగ్ చెప్పగా, సీత పాత్రకు నమ్రతా సహ్నేయ్, రావణడి పాత్రకు అమ్రేశ్ పురి గొంతు అరువు ఇచ్చారు. సీనియర్ నటుడు శతృఘన్ సిన్హా వ్యాఖ్యానం చేశారు. బాహుబలి, ఆర్ ఆర్ ఆర్ చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన వి విజయేంద్ర ప్రసాద్ ఈ రామాయణ్ కొత్త వర్షన్ ను పర్యవేక్షించారు. ఈ రామాణయ్ యానిమేషన్ చిత్రాన్ని భారతదేశంలో 1993 లో అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ లో ప్రదర్శించినా సినిమాహాళ్లలో విడుదల చేయలేదు.

# డాన్యూబ్ వంతెనను దిగ్బంధించిన సెర్బియా విద్యార్థులు



సెర్బియా ఉత్తరాది నగరం నొవి సాడ్‌లో విద్యార్థులు చలి వాతావరణంలో గుడారాలు, స్లీపింగ్ బ్యాగ్‌లలో గడుపుతూ డాన్యూబ్ వంతెన దిగ్బంధనానికి సారథ్యం వహించారు. ఈ బాల్కన్ దేశంలో భారీ మార్పులు కోరుతూ తమ అవినీతి వ్యతిరేక ఉద్యమంలో భాగంగా వారు ఆ నిరసనకు పూనుకున్నారు. సెర్బియాలో శక్తిమంతుడైన అధ్యక్షుడు అలెగ్జాండర్ వుసిచ్ సానుభూతిపరుల దాడుల అవకాశం, ఇతర సంఘటనల నుంచి విద్యార్థులను కాపాడాలని తాము వాంఛిస్తున్నామంటూ డజన్ల సంఖ్యలో రైతులు మోస్ట్ స్లొబోడ్ లేదా ఫ్రీడమ్ బ్రిడ్జ్ మార్గంలో తమ ట్రాక్టర్లను నిలిపారు. నొవి సాడ్ వాసులు వారికి టీ, కాఫీ, పాన్‌కేకులు, పేస్ట్రీ, వండిన ఆహారం తీసుకువచ్చారు. నొవి సాడ్‌లో సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో కాంక్రీట్ ఛత్రం నవంబర్ 1న కూలిపోయినప్పుడు 15 మంది హతులు కాగా, ఆ దుర్ఘటన ఆధారంగా సెర్బియాలో విశ్వవిద్యాలయ విద్యార్థులు భారీ స్థాయిలో అవినీతి వ్యతిరేక ఉద్యమానికి సారథ్యం వహిస్తున్నారు.రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ సమయంలో అవినీతి చోటు చేసుకోవడం వల్లే ఆ దుర్ఘటన సంభవించిందని విమర్శకులు భావిస్తున్నారు. సెర్బియాలో చట్టబద్ధ పాలన పట్ల విస్తృత అసంతృప్తికి అది అద్దం పడుతోంది. 'మా డిమాండ్లు అన్నీ తీరినప్పుడే ఇది (నిరసన) అంతం అవుతుంది' అని విద్యార్థి లూసిజా మస్లొకొవిచ్ చెప్పాడు. విద్యార్థులు కూలంకష దర్యాప్తును కోరుతున్నారు. కాగా, సెర్బియా వ్యాప్తంగా రోజుఊ నిరసనలు సాగుతుండడం వుసిచ్‌కు పెద్ద సవాల్‌గా పరిణమిస్తున్నాయి. విద్యార్థుల ఉద్యమం ఈ వారం వుసిచ్ మిత్రుడు, ప్రధాని మిలోస్ వుసెవిచ్, ప్రభుత్వం రాజీనామాకు దారి తీసింది. పకడ్బందీ నియంత్రణలోని ప్రభుత్వ అనుకూల మీడియా ఈ నిరసనలను చాలా వరకు అలక్ష్యం చేసింది. అప్పుడప్పుడు బోగస్ వార్తలు, నిర్మానుష్య వీధుల ఫోటోలు ప్రచురించింది.

## ఎంబి అండ్ సన్స్ బ్యాంక్వేట్ హాల్ మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్







**సత్యమేవ జయతే –సంగారెడ్డి**సంగారెడ్డి పట్టణంలో కరెంట్ ఆఫీస్ ఎదురుగా ఎంబి అండ్ సన్స్ బ్యాంక్వేట్ హాల్ మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు గారు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారితో కలసి ప్రారంభించారు...నిర్వాహకులు విష్ణు వర్ధన్, తన్నీరు హరీష్ రావు గారిని ,చింత ప్రభాకర్ గారిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చంతో సత్కరించారు...

## మాజీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మెన్ కూతురు జన్మదినోత్సవం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు



**సత్యమేవజయతే నారాయణఖేడ్** తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ శ్రీ మతి శ్రీ మఠం వీణ భిక్షపతి కూతురు జాహ్నవి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి మరియు జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు వారితోపాటు ఖేడ్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్ ఇతర నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ కార్యకర్త మల్లం పాండు ముదిరాజ్ పుట్టినరోజు వేడుకలు



**సత్యమేవ జయతే –కొండాపూర్** పిఎసిఎస్ కొండాపూర్ చైర్మన్ మాణిక్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్త మల్లం పాండు ముదిరాజ్ గారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మల్లం పాండు ముదిరాజు గారి యొక్క స్నేహితులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు షేక్ మన్సూర్ ఏం. ముజీబ్, ఎస్ ప్రవీణ్ కుమార్ గౌడ్ ,భాస్కర్ ముదిరాజ్, జి. రాజు, మాజీ వార్డ్ మెంబర్ కుమ్మరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవెన్ ఎంక్లేవ్ పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే



**సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 – గాజులరామారం డివిజన్ శ్రీవెన్ ఎంక్లేవ్ లో సుందరీకరించిన పార్క్ -1,2,3 లను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ...కాలనీ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు కాలనీలోని పార్కులకు నిధులు కేటాయించి అభివృద్ధి పరచామని రానున్న రోజుల్లో కూడా కాలనీలో మౌలిక వసతుల కల్పనకు చేస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కాలనీవాసులతో వాలీబాల్ ఆడుతూ అలరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, నాయకులు చెట్ల వెంకటేష్, ఆసిఫ్, ప్రసాద్, శ్రీ వెన్ ఎంక్లేవ్ అధ్యక్షులు అనంతం రంగా రావు, ప్రధాన కార్యదర్శి సాజిద్ హుస్సేన్, కోశాధికారి గంగాధర్ రెడ్డి, సభ్యులు ప్రదీప్ రెడ్డి, గోపి కుమార్, ఎస్. శ్రీనివాస్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జన్యు సమస్యలపై పోరాటం



షాలిని కేడియా.. ముంబైకి చెందిన ఆరోగ్య ఉద్యమకారిణి. ఫ్రాజల్ ఎక్స్ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకురాలు. తనో ఏకవ్యక్తి సైన్యం. నివాస సముదాయాల దగ్గరికి వెళ్లి.. మైకు పట్టుకుని నిలబడతారు. తాను చెప్పే మాటలు ఆలకించమని అభ్యర్థిస్తారు. 'ఎవరికి తెలుసు? మూడున్నర వేలమందిలో మీ బాబు ఒకడు కావచ్చు. నాలుగువేల మందిలో మీ పాప ఒకరు కావచ్చు. ఫ్రాజల్ ఎక్స్ సిండ్రోమ్ ఎవరినైనా బాధించొచ్చు. ఆ లక్షణాలు తెలిస్తే.. చికిత్స సులభమే' అని మొదలుపెడతారు. అప్పటికే జనం గుమిగూడి ఉంటారు. చిట్టచివరి వ్యక్తి సందేహాన్ని కూడా తీర్చేశాకే అక్కడి నుంచి కదులుతారు షాలిని. ఆన్‌లైన్‌లోనూ ఆమె చురుగ్గా ఉంటారు. ప్రతి సామాజిక మాధ్యమాన్నీ సద్వినియోగం చేసుకుంటారు. ప్రెగ్నెన్సీ సమయంలో డీఎన్ఏ పరీక్ష చేయించడం ద్వారా ఫ్రాజల్ ఎక్స్ సిండ్రోమ్ బయటపడుతుంది. ఇదో జన్యుపరమైన రుగ్మత. దీనివల్ల పిల్లల్లో మానసిక ఎదుగుదల లోపిస్తుంది. ముద్దముద్దగా మాట్లాడతారు. బెరుకు బెరుకుగా ఉంటారు. ఇట్టే కోపం, ఏడుపు వచ్చేస్తాయి. తానే స్వయంగా ఓ పన్నెండువేల మందికి పరీక్షలు చేయించారు శాలిని. ముప్పై రెండు సంవత్సరాల క్రితం శాస్త్రవేత్తలు ఈ జన్యు సమస్యను గుర్తించారు.

# చాంపియన్ సావిత్రి



ఆమె మైదానంలో కాలుపెడితే.. మూడు క్రీడల చాంపియన్. ఒడ్డున నిలబడి తీర్పు చెబితే తిరుగులేని అంపైర్. విద్యార్థుల క్రీడా నైపుణ్యాన్ని గుర్తించడంలో కిటుకు తెలిసినఫిజికల్ డైరెక్టర్. కొత్తగూడెంలోని సింగరేణి మహిళా డిగ్రీ కాలేజి ఫిజికల్ డైరెక్టర్ కొత్త సావిత్రి.. ఆటలే ఆలంబనగా అనేకమంది విద్యార్థినుల జీవితాలు మార్చారు.ఆమె రాకెట్ పడితే ప్రత్యర్థులకు చెమటలే. సింగిల్.. డబుల్స్.. మిక్స్‌డ్ డబుల్స్.. ఫార్మాట్ ఏదైనా సక్సెస్ మాత్రం కొత్త సావిత్రిదే. కొత్తగూడెంలోని సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు సావిత్రి. యాభై ఆరేండ్ల నడి వయసు ఆమెకు అవరోధమే కాదు. మూడు దశాబ్దాల క్రితం సింగరేణి మహిళా జూనియర్ కాలేజీలో ఉద్యోగంలో చేరిన సావిత్రి.. అక్కడే డిగ్రీ కాలేజీ పీడీగా ప్రమోషన్ పొందారు. తనకు బాల్యం నుంచీ ఆటలంటే ఇష్టం. మూడు క్రీడల్లో ప్రావీణ్యం సంపాదించారు.షటిల్, బ్యాడ్మింటన్,టెన్నిస్‌లో ఎన్నో పతకాలు సాధించారు. ఇతర దేశాల్లో కూడా సత్తా చాటారు. భర్త సుధాకర్‌రెడ్డి షటిల్ కోచ్ కావడం తనకు కలిసొచ్చిన అంశం. టర్కీ, డెన్మార్క్, దుబాయ్, ఆస్ట్రేలియా, జర్మనీ, కెనడా.. క్రీడాకారిణిగా సావిత్రి తిరగని దేశం లేదు. ఆడని మైదానం లేదు. తన సర్వీసులో.. ఏకంగా ఐదు వేల మంది విద్యార్థినులు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించారు. ఆ జాబితాలో.. పాల్వంచ కస్తూర్బాగాంధీ కాలేజీ ప్రిన్సిపల్ తులసి కూడా ఉన్నారు.తొలి లేడీ అంపైర్‌జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు రిఫరీ ఉండాల్సిందే. వారినే అంపైర్ అనీ అంటాం. రిఫరీ ఎంపికకు ఓ పరీక్ష ఉంటుంది. సావిత్రి ఆ వడపోతలో ఉత్తీర్ణత సాధించి..

రాష్ట్రంలోనే తొలి మహిళా రిఫరీగా నియమితులయ్యారు. గత ఏడాది.. గోవాలో జరిగిన షటిల్ టోర్నమెంట్‌లో చాంపియన్‌షిప్ కూడా సాధించారు సావిత్రి. సింగరేణి కాలేజీ ఆట మైదానం ఉదయం, సాయంత్రం విద్యార్థులతో కళకళలాడుతూ ఉంటుందంటే.. అదంతా సావిత్రి చొరవే. ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించి, సానబట్టి, రత్నాల్లా తయారు చేయడం ఆమె ప్రత్యేకత. 'నాకు చాంపియన్‌షిప్ రావడం కంటే.. నా కాలేజీలో చదువుకున్న పిల్లలకు మంచి మంచి ఉద్యోగాలు రావడమే ఎక్కువ సంతోషంకలిగిస్తున్నది. ఈ రూపంలో ఎంతోమంది అమ్మాయిల జీవితాల్ని మార్చగలిగినందుకు సంతోషంగా ఉంది. నాకు చిన్నప్పటి నుంచీ ఆటలంటే ఇష్టం. అందుకే మూడు ఆటల్లో చాంపియన్‌షిప్ సాధించాను' అని చెబుతారు ఫిజికల్ డైరెక్టర్ సావిత్రి.

# లండన్‌లో.. ఇండియన్ ఫ్యాషన్ గురు!





అనుభవాన్ని మించిన బిజినెస్ ఐడియా ఉండదేమో. అప్పటికి ఆష్నీ షాకు ఇరవై నిండాయి. లండన్‌లో ఫిల్మ్ మేకింగ్ చదువుతున్నది. అంతలోనే తన పెండ్లి కుదిరింది. 'షాపింగ్ కోసం ఇండియా వెళ్లడం ఎందుకు? ఇక్కడే కొనేద్దాం' అనుకుంది. కానీ లండన్ వీధులన్నీ తిరిగినా భారతీయ డిజైనర్ వస్త్రాలు కనిపించలేదు. దీంతో ముంబై విమానం ఎక్కాల్సి వచ్చింది.

ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ కంపెనీ.. సబ్యసాచి స్టోర్‌లో షాపింగ్ చేయాల్సి వచ్చింది. వివాహ వేడుకలు పూర్తికాగానే ఆమె చేసిన మొదటి పని.. లండన్‌లోని నాటింగ్ హిల్స్ ప్రాంతంలో ఆష్నీ అండ్ కో పేరుతో ఇండియన్ బ్రైడల్ బొటిక్ ప్రారంభించడం. తొలి రోజుల్లో చాలా ఇబ్బందులే పడింది.

ఆత్మవిశ్వాసంతో ప్రతి సవాలునూ ఎదుర్కొంది. మొత్తానికి వ్యాపారంలో నిలదొక్కుకుంది. ఇప్పుడు, తాను తొలుత షాపింగ్ చేసిన ముంబై మహానగర వీధుల్లోనూ ఆష్నీ అండ్ కో బొటిక్ తెరిచింది. నయాపైసా అప్పు చేయకుండా.. వ్యాపారాన్ని ప్రారంభించడం, విస్తరించడం తన ప్రత్యేకత.

# భారతమాతకు జేజేలు!



ఒకప్పుడు అది కరువు ప్రాంతం. ఏ ఉపాధీ ఉండేది కాదు. అలాంటి పరిస్థితులలో మహిళలంతా కలిసి తమ గెలుపు కథను తామే రాసుకున్నారు. కష్టపడి సంపాదించే ప్రతి రూపాయినీ జాగ్రత్తగాపొదుపు చేసుకోవడమే ఆర్థిక సాధికారతకు మార్గమని భావించారు.ఆ లక్ష్య సాధనలో భాగంగా.. భారతమాత మండల మహిళా సమాఖ్యను ఏర్పాటు చేసుకున్నారు. ఆ పరివారమే ఇప్పుడు దేశవ్యాప్తంగా 337 సంఘాలతో పోటీపడి ఉత్తమ మహిళా సమాఖ్య పురస్కారానికి ఎంపికైంది.

భీమదేవరపల్లి.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ప్రస్తుత హనుమకొండ జిల్లాలో ఉంది. అప్పట్లో ఇక్కడ కరువు రాజ్యమేలేది. దీంతో ప్రతి ఇల్లూ ఓ అప్పుల కుప్పగా మారింది. స్థానికంగా ఉపాధి అవకాశాలూ నామ మాత్రమే. దీంతో పిల్లల్ని చదివించలేని పరిస్థితి. ఆడపిల్లలకు పెండ్లి చేయలేని పేదరికం. ఈ సమస్యకు పరిష్కారం వెతకడానికి మహిళలు నడుం బిగించారు. భీమదేవరపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో స్వయం సహాయ సంఘం(ఎస్‌హెచ్‌జీ)గా ఏర్పడ్డారు. గ్రామంలోని గ్రూపులన్నీ కలిసి గ్రామ సమాఖ్యగా%ా% గ్రామ సమాఖ్యలన్నీ కలిసి 'భారతమాత మండల మహిళా సమాఖ్య'గా రూపుదాల్చాయి. ఒక్కో స్వయం సహాయక సంఘంలో 10 నుంచి 19 మంది సభ్యులు ఉంటారు. ఐదొందల మందితో మొదలైన భారతమాత మండల సమాఖ్య బలగం ఇప్పుడు ఆరువేలు దాటింది. 1139 ఎస్‌హెచ్‌జీలు, 49 గ్రామ సంఘాలుగా విస్తరించింది. సంఘం ఏర్పడిన తొలిదశలోనే.. ప్రతి సభ్యురాలు రోజుకు ఒక రూపాయి చొప్పున నెలకు రూ. 30 పొదుపు చేయడం తప్పనిసరి చేశారు. అందులో ప్రతిపైసా సమర్థంగా వినియోగించుకున్నారు. అవసరం ఉన్న మహిళలకు రుణంగా ఇచ్చారు. అప్పు తీసుకున్నవారు ఆ మొత్తాన్ని వ్యవసాయానికి, పిల్లల చదువులకు వినియోగించారు. క్రమంగా స్వయం ఉపాధివైపూఅడుగులు వేశారు. పాడి పరిశ్రమ, పిండి గిర్ని, కూరగాయల సాగు, టైలరింగ్, నూనె మిల్లు నిర్వహణ.. ఇలా ఆసక్తి ఉన్న వ్యాపార మార్గాన్ని ఎంచుకున్నారు. అందులో విజయం సాధించారు. నాలుగురాళ్లు వెనకేసుకున్నారు. కుటుంబానికి అండగా నిలిచారు.

**ఆర్థిక సాధికారత..** పొదుపు సంఘాలు ఏర్పడిన కొత్తలో ఒక్కో గ్రూపునకు రూ.15 వేల బ్యాంకు రుణానికి మాత్రమే అర్హత ఉండేది. ఇప్పుడు ఆ మొత్తం సగటున రూ.23 లక్షలకు చేరింది. ఒక్కో సభ్యురాలికి సగటున కనీసం రూ.2 లక్షల బ్యాంకులోను అర్హత వచ్చింది. ప్రతి సంఘంలో మొదట్లో రూ.25 వేల కార్పస్ ఉండేది. ఇప్పుడది రూ.5 లక్షలకు చేరింది. ఎలాంటి గ్యారంటీ లేకుండా ప్రతి సంఘానికి రూ.22 వేల వరకు లోన్లు ఇస్తున్నాయి బ్యాంకులు. రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాల సదుపాయాన్ని కల్పించింది.దాన్నీ వినియోగించుకుంటున్నారు. రుణాల తిరిగి చెల్లింపు కూడా నూటికి నూరు శాతమే. సంఘాల ఆర్థిక నిర్వహణ పక్కాగా ఉంది.అన్ని వివరాలు డిజిటలైజ్ చేయడంతో ఈ సమాఖ్యకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. సంఘాలు అందించిన పెట్టుబడితో లాభదాయకమైన పంటలు పండిస్తూ రైతు కుటుంబాలు ఆర్థికంగా బలోపేతంఅవుతున్నాయి. సమాఖ్య ఆధ్వర్యంలో.. 28 రైతు ఉత్పత్తి సంఘాలు, ఐదు పాడి ఉత్పత్తి సంఘాలు ఏర్పడ్డాయి. రెండు వడ్ల కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. మూడు దశాబ్దాల క్రితం ఈ ప్రాంతంలో 70 శాతం ప్రజలు పేదరికంలో ఉండేవారు. తాజా నివేదిక ప్రకారం ఇది 40 శాతం లోపే ఉన్నది.మహిళల చొరవతో సాధించిన అద్భుత విజయం ఇది. కాబట్టే నాబార్డ్, ఏపీ మాస్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా అందించే జాతీయ పురస్కారం దక్కింది. ఈ ఘనత కోసం 337 సంఘాలు తీవ్రంగా పోటీపడ్డాయి.

**అందరి సహకారంతో..** గతంలో పైసల కోసం అనేక కష్టాలు పడ్డాం. మా మండలంలో కూలీ కూడ సక్కగా దొరక్క పోయేది. అందుకే మేం పొదుపు చేసుకునే ఆలోచన చేసినం. అందరి కష్టంతో మా సమాఖ్య ఆర్థికంగా బల పడింది. ప్రతి మహిళకూ ఈ లాభాలు దక్కుతున్నాయి. సభ్యుల కృషి, ప్రభుత్వ చొరవ, అధికారుల తోడ్పాటుతోమా సమాఖ్య జాతీయ అవార్డుకు ఎంపికైంది.

**పోలు రజిత, సమాఖ్య అధ్యక్షురాలు**

**సంతోషంగా ఉంది..** క్రమం తప్పకుండా రుణాలు తిరిగి చెల్లిస్తున్నాం. అధికారుల సూచనతో అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నాం. మా సభ్యుల ఆరోగ్యం కోసం అనేక చర్యలు చేపట్టాం.

# లక్కీ.. లక్క గాజులు!







కుటుంబానికి అండగా నిలవాలనే ఆలోచన.. ఓ స్టార్టప్ ఏర్పాటుకు కారణమైంది. పది మందికి ఉపాధి మార్గమైంది. ఆదాయాన్ని పెంచుకునే క్రమంలో హ్యాండ్ మేడ్ గాజులను ఇతర రాష్ట్రాలకూ సరఫరా చేస్తున్నది ఆమె. అంతేకాదు, వీహబ్ నేర్పిన వ్యాపార మెలకువలతో లక్క గాజుల తయారీని కుటీర పరిశ్రమ స్థాయికి తీసుకెళ్లింది. అలా, సృజనలో తనకు తిరుగులేదని నిరూపించుకుంటున్నది నిజామాబాద్ జిల్లాకు చెందిన ఉజ్మా బేగం. ఉజ్మా బేగం.. తెలివైనది. చురుకైనది. కష్టసుఖాలు తెలిసిన యువతి. డిగ్రీ వరకూ చదివింది. నిజామాబాద్ జిల్లాలోని మాక్లూర్ తన సొంతూరు. పెండ్లి తర్వాత, తన అత్తింటికి అండగా నిలవాలనుకుంది. ఇద్దరు పిల్లల చదువులు, ఇంటి ఖర్చులకు సరిపడేంత ఆదాయం సమకూరితే చాలన్నట్టు మొదలు పెట్టింది. గాజుల తయారీలో అపార అనుభవం ఉన్న మామయ్య దగ్గర శిక్షణ తీసుకుంది. క్రమంగా ఆ కళపై పట్టు సాధించింది. నలుగురికీ నేర్పగల నైపుణ్యమూ అబ్బింది. అప్పటినుంచి ఆసక్తి ఉన్నవారికి శిక్షణ ఇచ్చేది. ఆ వ్యాపకాన్ని కొనసాగిస్తూనే.. ఎనిమిదేళ్ల కిందట లక్క గాజుల తయారీ యూనిట్ ప్రారంభించింది. ఆధునిక ఫ్యాషన్లకు దీటుగా, అతివలను ఆకట్టుకునే డిజైన్లకు ప్రాణం పోసింది. ఒకరిద్దరితో మొదలైన వ్యాపారం క్రమంగా పదిహేను మందికి జీతాలు ఇచ్చే స్థాయికి చేరింది. మరికొంతమంది పార్ట్‌టైమ్ సిబ్బందీ ఉన్నారు. తొలుత యూనిట్ నిర్వహణ సులభంగానే అనిపించినా.. ఆర్థిక సమస్యలు నిత్యం వెనక్కి లాగేవి. కొన్నిసార్లు ముడిసరుకు కొనుగోలుకు కటకట. కొన్నిసార్లు జీతాలకు ఇబ్బంది. ఏం చేయాలో తోచని పరిస్థితి. ఆ సంక్షోభ సమయంలో భర్త అండగా నిలిచారు. ఇందిరా క్రాంతి పథం (ఐకేపీ) సమకూర్చిన సొమ్ము దానికి తోడైంది. అలా కష్టాలు గట్టెక్కాయి. దీంతో ఉజ్మా బేగం నాణ్యత మీదే దృష్టిపెట్టింది.

**సృజనతో...**

కస్టమర్లు కొత్తదనాన్ని కోరుకుంటారు. ట్రెండ్స్ ఫాలో అవుతారు. ఆ నాడిని మనం పట్టుకోవాలి. సృజనతో మెరుపులు మెరిపించాలి. అప్పుడే, మనసులు గెలుస్తాం. మనుగడ సాధిస్తాం. కొత్త డిజైన్లు సృష్టించడంలో ఉజ్మాకు తిరుగులేదు. దీంతో ఆర్డర్లు పెరిగాయి. ఉత్పత్తి అధికమైంది. ఆ లక్క గాజులకు మంచిర్యాల, ఆదిలాబాద్, నిర్మల్, కోరుట్ల, మెట్‌పల్లి, జగిత్యాలతోపాటు, పొరుగు రాష్ట్రాల్లోనూ మంచి గిరాకీ ఉంది. తన దగ్గర నేరుగా కొనే కస్టమర్ల సంఖ్యే దాదాపు ఐదొందలు. ఇక రిటెయిలర్ల ద్వారా కొనేవారు లెక్కలేనంతమంది. నిజంగానే ఆ లక్క గాజులు ఏ అంతర్జాతీయ శ్రేణి కారా□నాలోనో తయారు చేసినట్టు ఉంటాయి.

**వీహబ్‌తో దోస్తీ...**

'నా ప్రయాణంలో వీహబ్ సహకారం మరువలేనిది' అని చెబుతుంది ఉజ్మా. తొలి దశలో ఐకేపీ ఆర్థిక ప్రోత్సాహం అందిస్తే.. ఎదుగుతున్న దశలో వీ హబ్ నేనున్నానంటూ తోడైంది. ఆ అనుబంధమూ విచిత్రంగానే మొదలైంది. జిల్లా డ్వాక్రా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశానికి వీ హబ్ సీఈవో దీప్తి రావుల వెళ్లారు. అక్కడే ఉజ్మా ఆమెను సంప్రదించింది. ఆమె చురుకుదనం, ఉత్సాహం దీప్తికి చాలా నచ్చాయి. వీహబ్‌కు ఆహ్వానించారు. ఉజ్మా ఉత్సాహంగా హైదరాబాద్ ప్రయాణమైంది.. వీహబ్ ఓ స్ఫూర్తికేంద్రంలా కనిపించింది ఆమెకు. ఓరియెంటేషన్ సెషన్‌లో పాల్గొనడం ద్వారా వ్యాపారానికి అవసరమైన నిర్మాణ వ్యవస్థ, మార్కెటింగ్, ఫైనాన్స్ తదితర అంశాలపై అవగాహన వచ్చింది. ఆ సూత్రాలను తన యూనిట్‌కు అన్వయిస్తూ క్రమంగా విస్తరణ చేపట్టింది ఉజ్మా.




ఏపీ, తెలంగాణలోని ఔత్సాహిక మహిళలకు తరచూ శిక్షణ తరగతులు నిర్వహిస్తుంది ఉజ్మా. వారాల తరబడి ఇతర ప్రాంతాలకు వెళ్లి రావడమనేది వ్యయప్రయాసలతో కూడిన వ్యవహారం. వ్యాపారానికి కూడా ఇబ్బంది. దీంతో ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని భావిస్తున్నది. యూట్యూబ్ ఛానెల్ ప్రారంభానికి కూడా సన్నాహాలు జరుగుతున్నాయి. ఇవి కనుక అందుబాటులోకి వస్తే.. సాధారణ మహిళలు సైతం ఇంటి దగ్గరే కూర్చుని సొంతంగా గాజులను డిజైన్ చేసుకోవచ్చు. స్వయం ఉపాధిని పొందవచ్చు. 'ఏ మహిళకైనా సంపాదనతో ఆత్మవిశ్వాసం వస్తుంది. ఆత్మగౌరవమూ పెరుగుతుంది. తోటి స్త్రీల కోసం నేను చేస్తున్న ప్రయత్నమూ అలాంటిదే' అంటుంది ఉజ్మా.

# గురుదక్షిణ - మాతృదక్షిణ



**పట్టువదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగి వెళ్లి, చెట్టుపైనుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవ సాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, అర్ధరాత్రి వేళ, భీతగొలిపే ఈ స్మశానంలో, తల పెట్టిన కార్యం సాధించేందుకు, దృఢ సంకల్పంతో నువ్వు చేస్తున్న ధైర్య సాహసాలు మేచ్చదగినవే. అయితే వాటితో పాటు మనిషికి లోకజ్ఞత, సమయస్ఫూర్తి, లక్ష్య శుద్ధి ఎంతో అవసరం. అవి లేనివాడు కార్యం సిద్ధించే తరుణంలో దాన్ని చేజేతులా జారవిడవడం జరుగుతుంది. ఇందుకు ఉదాహరణంగా సునందుడనే వాడి కథ చెబుతాను, శ్రమ తెలియకుండా విను" అంటూ ఇలా చెప్ప సాగాడు**



పూర్వం విరూపదేశానికి బృహస్పతి లాంటి బుద్ధిశాలి అయిన మంత్రి వుండే వాడు. మహారాజు శూరసేనుడు ప్రతి విషయానికి మంత్రి మీదనే ఆధార పడేవాడు. ఆయన పాలనలో దేశం సుభిక్షంగా వుంది. దురదృష్టవశాత్తు మహామంత్రి అకాల మరణానికి గురయ్యాడు. శూరసేనుడు కొత్త మంత్రిని ఎన్నుకుని, ఆయన సలహాలతో రాజ్య పాలన చేయ సాగాడు. కొత్త మంత్రికి రాజును మెప్పించడం బాగా తెలుసు కానీ, సలహాలివ్వడం బొత్తిగా చేత కాదు. అయినా తనకు తోచిన సలహాలిస్తూంటే రాజ్యపాలన అస్తవ్యస్తంగా సాగింది. కొందరు రాజుకీ విషయం చెబితే ఆయన అంగీకరించి, "మంత్రి సలహా తోనే రాజ్యం సుభీక్షంగా వుంది. మంత్రి అన్నవాడు తప్పుడు సలహాలివ్వలేదు. రాజ్యంలో ఇబ్బందులు వస్తే అవి తాత్కాలికం," అన్నాడు. చివరకు రాజగురువు కూడా శూరసేనుడిని, మంత్రి సలహాల గురించి హెచ్చరించాడు. రాజు నవ్వి, "గురువర్యా! తమకు దేవకార్యాల గురించి తెలిసినట్లు రాజకార్యాల గురించి తెలియదు. పాత మంత్రి సలహాలను కూడా ఆరంభంలో కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారు. కొత్త మంత్రి సలహాల గొప్పతనం, కొద్ది కాలంలోనే అందరూ అర్థం చేసుకుంటారు" అన్నాడు. అందుకు రాజగురువు ఏమి అనలేక పాత మంత్రి ఇంటికి వెళ్ళాడు. పాత మంత్రి భార్య ఆయనకు నమస్కరించి ఉచితాసనం చూపించింది. రాజ గురువు ఆమెను ఆశీర్వదించి, "అమ్మాయీ! మహారాజు శూరసేనుడు, నీ భర్త వల్ల బాగా ప్రభావితుడైనాడు. కానీ నీ భర్త మంత్రి స్థానాన్ని ఇప్పుడొక మూరు?డు ఆక్రమించాడు. వాడు తన తప్పుడు సలహాలతో దేశానికి హాని కలిగిస్తున్నాడు. మెచ్చుకోలు కబుర్లతో రాజుని మెప్పించి, తన స్థానం పటిష్ఠం చేసుకున్నాడు. కేవలం మంత్రి సలహాలపైనే ఆధార పడడం, ఏ రాజుకూ మంచిదికాదని శూరసేనుడు గ్రహించలేకపోతున్నాడు. ప్రస్తుతానికి మనం చేయగలిగిందేమీ లేదు. కాని నువ్వు దేశానికొక ఉపకారం చేయాలి. నీ కుమారుడు సునందుడికిప్పుడు పదేళ్ళ వయసు గదా! చండకారణ్యం లోని వితండుడి గురుకులాశ్రమానికి వాణ్ణి పంపు. వితండుడు నీ కుమారుడిని విచక్షణ జ్ఞానం గల మహా మంత్రిగా తీర్చి దిద్దుతాడు. నీ కుమారుడు విద్య ముగించుకుని తిరిగి వచ్చేవరకూ, మన దేశానికి మోక్షం లేదు," అన్నాడు. పాత మంత్రి భార్య అందుకు సరేనని అలాగే చేసింది. పదేళ్ళ వయసులో సునందుడు, తల్లిని విడిచి చండకారణ్యం చేరుకున్నాడు. అక్కడ వితండుడు, వాణ్ణి చూసి విషయమడిగి తెలుసుకుని, "గురుకులానికి జ్ఞాన సముపార్జన కోసం రావాలి. మంత్రి పదవిని ఆశించి రాకూడదు. అయినా నీకింకా పదవి గురించి ఆలోచించే వయసు రాలేదు." అన్నాడు. సునందుడు వితండుడికి నమస్కరించి, "గురువర్యా! నా తండ్రి మంచి సలహాలతో మహారాజుకు సాయ పడిన మాట నిజం. ఆ విధంగా దేశానికి ఉపకారం జరిగింది. కానీ నా తండ్రి కారణంగా రాజుకు మంత్రి సలహాలన్నీ మంచి సలహాలేనన్న దురభిప్రాయం కలిగింది. అది తొలగించాల్సిన భాధ్యత నాది. సమర్థుడైన మంత్రి, రాజులో విచక్షణా జ్ఞానాన్ని పెంచుతాడు తప్ప, అన్నింటికీ తనపై ఆధారపడేలా చేయడు. నా తండ్రి చేసిన తప్పును సవరించడం కోసమే నేను తమ వద్దకు వచ్చాను." అన్నాడు. వితండుడు, సునందుణి దీవించి, "నీలో గొప్ప తెజస్సుంది. నీ మాటలు వయసుకు మించిన తెలివిని సూచిస్తున్నాయి. నిన్ను సకల శాస్త్ర పారంగాతుడిని చేసి, నా తర్వాత ఈ గురుకులాన్ని నీకి అప్పగించాలనిపిస్తోంది. అయితే, నీ అభిప్రాయం కూడా న్యాయమైనదే! కానీ ఒక్క విషయం గుర్తుంచుకో! కేవలం ఉద్యోగం, పదవిని ఆశించి చదివేవాడు, జీవితంలో ఎందుకూ కొరగాకుండా పోతాడు." అన్నాడు. సునందుడు వినయంగా తలవంచి ఊరుకుని, ఆ రోజే విద్యాభ్యాసం ప్రారంభించాడు. వితండుడు వాడికి అన్నీ నేర్పుతూనే రాజరికం, మత్రంగాల గురించి కూడా వివరిస్తుండేవాడు. ఆ విధంగా మూడు సంవత్సరాలు గడిచేసరికి, వాడు తనకంటేముందు చేరినవారిని కూడా అధిగమించి గురుకులంలో ప్రథముడుగా నిలిచాడు. ఒక రోజు వితండుడు శిష్యులు అందర్నీ సమావేశ పరించి, "మీ లో రమాకాంతుడు ఎందుకూ కోరగానివాడని గుర్తించాను. ఇన్నేళ్ళ నా శిక్షణ వాడి విషయంలో వృధా అయిందని నాకెంతో బాధగా వుంది. మీలో ఎవరైనా వాడి బాధ్యతను స్వీకరించి, వాడి మెదడులో రవ్వంత జ్ఞానాన్ని ప్రవేశించ పెట్టినా, నాకు సంతోషం. అలా చేసినవాడికి నా తదనంతరం గురుకులం అప్ప జెబుతాను." అన్నాడు. ఇది వింటూనే రమాకాంతుడు కోపంగా లేచి, "నా సాటి వారిచేత పాఠాలు చెప్పించుకునేందుకు నేనిక్కడికి రాలేదు. నలుగురి ముందూ నా గురువే నన్నిలా అవమానించాక, నాకిక్కడ పనేముంది?" అని వెళ్ళిపోయాడు. అప్పుడు వితండుడు నిట్టూర్చి, "రమాకాంతుడికి మంత్రి కావాలన్న కొరిక బలంగా వుంది. అందువల్ల ఏ విద్య అబ్బలేదు." అన్నాడు. మరొక రెండు సంవత్సరాలకు సునందుడి విద్యాభ్యాసం పూర్తయ్యింది. వాడు వితండుడిని గురుదక్షిణగా ఏమి కావాలని అడిగాడు. "నువ్వు నా గురుకులాన్ని నడుపుతానంటే అదే నాకు గురుదక్షిణ!" అన్నాడు వితండుడు. "గురువర్యా! గురువుకంటే ప్రథమ స్థానం తల్లిదని సర్వ శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. మాతృదక్షిణను కాదని గురుదక్షిణ ఇమ్మని తమరాదేసిస్తే, అలాగే చేస్తాను!" అన్నాడు సునందుడు. "పదిహేనేళ్ళ వయసుకే ఇంతవాడివయ్యావు. నీ జ్ఞానం ఒక రాజ భావనానికీ, నీ తెలివి ఒక రాజుకు పరిమితం కావడం ఇష్టం లేక అలా అన్నాను. నీ మనసుకు తోచిన పని ఏది చేస్తే, అదే నా గురు దక్షిణ. వెళ్లిరా నాయనా!" అన్నాడు. సునందుడు విరూపదేశారిగ వెళ్ళాడు. సూరసేనుడు ఇప్పుడు రాజ్యమేలడం లేదని, ఆయన అనారోగ్యంతో మంచం పట్టడం వల్ల మూడు సంవత్సరాల నించి ఆయన కుమారుడు వీరసేనుడు రాజ్యమేలుతున్నాడని తెలుసుకున్నాడు. వీరసేనుడు గొప్ప అహంకారి. అన్నీ తనకే తెలుసనుకుంటాడు. తనకు సలహాలివ్వడానికి కాక, తను చెప్పింది అవుననడానికి మంత్రి కావాలి అతడికి! తన తండ్రి సూరసేనుడిని మెప్పించిన మంత్రి అనర్హుడని అంతా అనడం వల్ల, కొత్త మంత్రి కోసం ప్రకటన చేశాడు. సునందుడు ఇల్లు చేరగానే తల్లి ఈ విషయాలన్నీ చెప్పి, "నువ్వు సరైన సమయానికి వచ్చావు. రేపే వీరసేనుడు కొత్త మంత్రిని ఎన్నుకోబోతున్నాడు. నువ్వాయనకు మంత్రివై, తండ్రిని మించిన తనయుడనిపించుకోవాలి." అన్నది. దురదృష్టం కొద్ది ఆ రాత్రే సునందుడికి వొళ్ళు తెలియని జ్వరం వచ్చింది. అప్పుడు రాజగురువు వచ్చి వాణ్ణి కలుసుకుని, "నాయనా! కొత్త మంత్రి ఎన్నిక అయిపొయింది. నీవు వచ్చినట్లు నాకు ఆలస్యంగా తెలిసింది. ఇప్పటికైనా సమయం మించిపోలేదు. నాతొ వస్తే రాజుకు నిన్ను పరిచయం చేస్తాను. నేను చెబితే ఇద్దరు మంత్రులను తీసుకునేందుకు రాజు వెనకాడడు. ప్రస్తుత పరిస్థితిలో దేశానికి నీ అవసరం ఎంతైనా వుంది." అన్నాడు. సునందుడు అందుకు అంగీకరించినా, ముందుగా కొత్త మంత్రిని కలుసుకుని మాట్లాడాలన్నాడు. రాజగురువు వాణ్ణి కొత్త మంత్రి వద్దకు తీసుకు వెళ్ళాడు. వితండుడు ఎందుకూ పనికి రానివాడని తీర్మానించిన రమాకాంతుడక్కడ వాడికి కొత్త మంత్రి వేషంలో దర్శనమిచ్చాడు. ఇద్దరూ పరస్పరం కుశల ప్రశ్నలు వేసుకున్నాక, రాజగురువు రామాకంతుడికి తన మనసులోని మాట చెప్పాడు. అందుకు రమాకాంతుడు ఎంతో సంతోషించి, "మనమిద్దరం కలిసి మంత్రులుగా ఒకే రాజు వద్ద పనిజేయడం, నా అదృష్టంగా భావిస్తాను." అన్నాడు. సునందుడు మాత్రం రామాకాంతుడి భుజం తట్టి, "నేను నిన్ను అభినందించాలని వచ్చాను. గురువుగారు గురుకులం బాధ్యతా తీసుకుంటే, అదే నా గురుదక్షిణ అన్నారు. ఆయన మాట కాదనలేను. నేనిప్పుడు చండకారణ్యానికి వెళుతున్నాను." అని ఇంటికిపోయి, తల్లిని వెంటబెట్టుకుని చండకారణ్యం లోని గురుకులానికి బయలుదేరాడు. భేతాళుడు ఈ కథ చెప్పి, "రాజా, గురుదక్షిణకంటే, మాతృదక్షిణ ముఖ్యమని రాజ్యానికి తిరిగి వచ్చి మంత్రి కాదలచిన సునందుడు, మనసెందుకు మార్చుకున్నాడు? వీరసేనుడు కొత్త మంత్రిని కాదలచిన సునందుడు, మనసెందుకు మార్చుకున్నాడు? వీరసేనుడు కొత్త మంత్రిని ఎన్నుకునే రోజునే తనకు జ్వరం వచ్చి ఇల్లు కదలలేకపోవడం దైవ సంకల్పం అనుకున్నాడా? అలా కాక, రామాకాంతుడి వంటి పనికిమాలిన వాడితో కలిసి పని చేయడం అవమానంగా భావించాడా? అన్నిటినీ మించి, అలాంటి అసమర్థుడు మంత్రిగా ఉన్నప్పుడే రాజుకు తనబోటివాడి అవసరం అతిముఖ్యమని ఎందుకు గ్రహించలేక పోయాడు? వితండుడి వంటి ఉద్దండ పండితుడి వద్ద శిక్షణ పొందినా సునందుడిలో లోకజ్ఞానం, సమయ స్ఫూర్తి, లక్ష్యశుద్ధీ లోపించడానికి కారణం ఏమిటి? ఈ సందేహాలకు సమాధానం తెలిసికూడా చెప్పకపోయావో, నీ తల పగిలిపోతుంది." అన్నాడు. దానికి విక్రమార్కుడు, "తన విద్యా, తెలివితేటలూ ఒక రాజుకు పరిమితం చేయకుండా, ఎందరికో ఉపయోగపడేలా చేయమని గురువు చెప్పినా వినకుండా, సునందుడు ఇంటికి తిరిగి వచ్చాడు.

అందుకు కారణం వాడికి తల్లీ, రాజగురువుల పట్ల గల భక్తీ గౌరవాలు. అయితే, కొత్త రాజు వీరసేనుడు మంత్రిని ఎన్నుకున్న తీరు వాడిని ఆశ్చర్య పరచాడమేగాక, ఆలోచించేలా చేసింది.

వీరసేనుడు ఆహంకారే కావచ్చు, కాని తెలివైనవాడు. ఆయన తెలివితక్కువ వాడైతే, మంత్రి తెలివైనవాడైనా తెలివి వృధా. సునందుడు తెలివైనవాడు కాబట్టి తన సలహాలతో రాజుకు సాయపడగలడు. అయితే రాజు తన తెలివి అంటా వెచ్చించి రామాకాంతుడిని మంత్రిగా ఎన్నుకున్నాడు. ఒక తెలివైనవాడు రామాకాంతుడి లాంటి వాణ్ణి మంత్రిగా ఎన్నుకున్నాడాంటే అర్థమేమిటి? ఆయన దృష్టిలో మంత్రి పదవికి ఏమాత్రమూ విలువు లేదన్న మాట. అది కేవలం అలంకారప్రాయం మాత్రమే. అలాంటి మంత్రి పదవికోసం, సునందుడు తన విద్యావిజ్ఞానాలను వృధా చేసుకుంటే, అది మాతృ దక్షిణ అనిపించుకోదు. అందుకే వాటిని గురుదక్షిణ గా ఇచ్చి, గురుకులాన్ని సమర్థవంతంగా నడిపి, తన జీవితాన్ని సార్థకం చేసుకుందామని అనుకున్నాడు.


# ఉల్లిపాయల పండుగ!




రకరకాల ఉత్సవాల గురించి విని ఉంటారు. ఎన్నో పండుగలు జరుపుకొని ఉంటారు. కానీ స్విట్జర్లాండ్‌లో జరిగే ఒక ఉత్సవం మాత్రం చాలా భిన్నమైంది. ఎందుకంటే ఈ ఉత్సవంలో ఉల్లిపాయలను అలంకరించి ప్రదర్శిస్తారు.

ఏటా స్విట్జర్లాండ్‌లో ఆనియన్ ఫెస్టివల్ నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలు ఉల్లిపాయలను పోలిన దుస్తులు ధరిస్తారు. ఆట పాటలతో సందడిగా గడుపుతారు. ఉత్సవంలో ఎటుచూసినా రకరకాల రూపాల్లో అలంకరించిన ఉల్లిపాయలే కనిపిస్తాయి. వ్యాపారులు, రైతులు ఉల్లిపాయలను అలంకరించి ప్రదర్శనకు పెడతారు. ఈ ఫెస్టివల్‌ను చూడడానికి దేశవిదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. రకరకాలుగా అలంకరించిన ఉల్లిపాయలను కొనుగోలు చేయడానికి సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. ఇక ఫెస్టివల్‌లో ఉల్లిపాయలతో చేసిన రకరకాల వంటలు నోరూరిస్తాయి.

# చెక్కుచెదరని టవర్!



వందేళ్ల క్రితం నిర్మించిన పద్నాలుగు అంతస్థుల టవర్ ఇప్పటికీ చెక్కు చెదరలేదు. లండన్‌లోని స్వే అనే గ్రామంలో ఉన్న ఈ టవర్ నిర్మాణం వెనకఅనేక విశేషాలున్నాయి. ఆంద్రూ థామస్ అనే వ్యక్తి ఈ టవర్ నిర్మించాడు. 1879లో మొదలెట్టి 1985లో పూర్తిచేశారు. ఈ కట్టడానికి 40 మంది కూలీలు ఆరేళ్లపాటు శ్రమించారు. ఈ టవర్ 216 అడుగుల ఎత్తు, 18 అడుగుల వ్యాసార్థంతో ఉంటుంది. ఈ టవర్ ప్రత్యేకత ఏమిటంటే దీని నిర్మాణంలో స్టీల్ ఉపయోగించలేదు. స్టీల్ వాడకుండా నిర్మించిన అతి ఎత్తైన నిర్మాణంగా ఈ టవర్ గుర్తింపు పొందింది. నిర్మాణం పూర్తయ్యాక చాలా ఏళ్ల వరకు నిరుపయోగంగానే ఉంది. 45 ఏళ్ల క్రితం దీన్ని నివాస గృహంగా మార్చారు. టవర్ పై భాగం విశాలంగా ఉంటుంది. వస్తువులన్నీ అమర్చుకోవడానికి కావలసినంత స్థలం ఉంటుంది.



# పట్టు తప్పితే... గల్లంతే!

మీరు చెట్లు ఎక్కగలరేమో కానీ ఈ మెట్లు ఎక్కలేరు. ఎందుకో తెలుసా? ఈ మెట్లు ఎక్కాలంటే బోలెడంత గుండె ధైర్యం కావాలి. పొరపాటున కాలు జారితే గల్లంతవ్వడం ఖాయం. వీటిని 'హైకూ మెట్లు' అని పిలుస్తారు. ఇంతకీ ఇవి ఎక్కడున్నాయో తెలుసా? అమెరికా హవాయి ద్వీపాల్లో ఒకటైన ఒహాహు ద్వీపంలో ఈ మెట్లు ఉన్నాయి. వీటిని 1942లో అమెరికా నౌకాదళం నిర్మించింది. పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న తమ నౌకలకు రేడియో సంకేతాలు అందించడానికి ఎత్తైన ప్రదేశంలో యాంటెన్నా నిర్మించాలని నౌకాదళం భావించింది.

అందుకోసం ఈ కొండ ప్రాంతాన్ని ఎంచుకుంది. కొండపైకి చేరుకోవడానికి మెట్లు ఏర్పాటు చేసింది. మొత్తం 3922 మెట్లు ఉన్నాయి. కొన్ని చోట్ల మెట్లు కొండపైకి నిట్టనిలువుగా ఉంటాయి. ప్రకృతి ప్రేమికులు, సాహసాలను ఇష్టపడే వారు ఈ మెట్లు ఎక్కి కొండపైకి చేరుకునేందుకు ఉత్సాహం చూపుతుంటారు. కొండపై నుంచి చూస్తే ప్రకృతి సౌందర్యం ఆకట్టుకుంటుంది. ఛఅయితే ఇక్కడ ప్రమాదాలు జరగడంతో సాధారణ ప్రజలు ఈ మెట్లు ఎక్కకుండా నిషేధం విధించారు.

# కాగితం పువ్వు

కావలసిన వస్తువులు:

రంగు కాగితాలు

స్ట్రా

పెన్సిల్

కత్తెర

జిగురు

టేప్



**తయారుచేయు విధానం:**

తెల్లకాగితంపై పువ్వు రేకులను గీయండి. తరువాత ఆ గీతల వెంబడి కత్తిరించండి. ఫ ఇప్పుడు మొదటి రేకును చివరి రేకును జిగురుతో అతికించండి. ఫ ఈ పువ్వును స్ట్రాకి ఒక చివర టేప్‌తో అతికించండి. పసుపు రంగు కాగితాన్ని స్ట్రాపై అతికించండి. ఆకుపచ్చరంగు కాగితంతో కొన్ని ఆకులను తయారు చేసుకోండి. ఈ ఆకులను స్ట్రాకి రెండు వైపులా అతికిస్తే కాగితం పువ్వు రెడీ!

# మహా కుంభమేళాలో ఎటు చూసినా జనమే.. భారీ భద్రత మధ్య కోట్ల మంది పుణ్య స్నానాలు..



మహా కుంభమేళా వైభవంగా జరుగుతోంది. ఇప్పటికే కోట్లాది మంది వచ్చి పుణ్య స్నానాలు ఆచరించారు. రోజురోజుకీ రద్దీ పెరుగుతోంది. ఈ మేరకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. అయితే..ఇటీవల సంగమ్ ఘాట్ వద్ద జరిగిన తొక్కిసలాట ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. యోగి సర్కార్‌పై ప్రతిపక్షాలు మండి పడ్డాయి. ఏర్పాట్లు సరిగ్గా లేవని విమర్శించాయి.%మహా కుంభమేళా వైభవంగా జరుగుతోంది. ఇప్పటికే కోట్లాది మంది వచ్చి పుణ్య స్నానాలు ఆచరించారు. రోజురోజుకీ రద్దీ పెరుగుతోంది. ఈ మేరకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. అయితే..ఇటీవల సంగమ్ ఘాట్ వద్ద జరిగిన తొక్కిసలాట ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. యోగి సర్కార్‌పై ప్రతిపక్షాలు మండి పడ్డాయి. ఏర్పాట్లు సరిగ్గా లేవని విమర్శించాయి. ఫలితంగా..ప్రభుత్వం అలెర్ట్ అయింది. మళ్లీ అలాంటి ప్రమాదం జరగకుండా సీఎం యోగి ఆదిత్యనాథ్ కట్టుదిట్టమైన ఏర్పాట్లకు ఆదేశాలు జారీ చేశారు. వసంత పంచమి సందర్భంగా దాదాపు 4-5 కోట్ల మంది అమృత స్నానం ఆచరించే అవకాశాలున్నాయి. మౌని అమావాస్య నాటి ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం వసంత పంచమికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కీలక చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా రూట్‌ప్లాన్ విషయంలో పకడ్బందీగా వ్యవహరిస్తున్నారు. కాళీ సడక్ నుంచి భక్తులు వచ్చి%ొా%త్రివేణి మార్గ్ ద్వారా బయటకు వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. అటు ఎంట్రీ పాయింట్‌తో పాటు ఎగ్జిట్ పాయింట్ వద్ద వీలైనంత మేర పెద్ద ఎత్తున భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయనున్నారు.భక్తులు భారీగా తరలి వచ్చే అకాశముండడం వల్ల కొన్ని స్ట్రాటెజిక్ పాయింట్స్‌నీ ఏర్పాటు చేసుకున్నారు పోలీసులు. ఆయా ప్రాంతాల్లో క్రౌడ్ కంట్రోల్‌కి ఈ సిబ్బంది పూర్తిగా సహకరించనుంది. ఇక కుంభమేళా ప్రాంగణాల్లో వన్ వే సిస్టమ్‌ని తీసుకొచ్చారు. తొక్కిసలాట జరిగే అవకాశం లేకుండా ఎక్కడికక్కడ భారీగా బారికేడ్‌లు ఏర్పాటు చేశారు. దాదాపు 44 ఘాట్స్‌లో వసంత పంచమి రోజున భక్తులు అమృత స్నానాలు ఆచరించనున్నారు. ఈ మేరకు పోలీసులు..భక్తులకు కొన్ని సూచలను చేశారు. నదీ స్నానం ఆచరించిన వెంటనే ఘాట్స్ నుంచి వెళ్లిపోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఈ సారి రంగంలోకి దిగారు. వీధి వ్యాపారులు ఎక్కడపడితే అక్కడ రోడ్లను ఆక్రమించకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. వాళ్లని వేరే చోటుకు పంపించాలని సూచించారు. రెగ్యులర్ ప్యాట్రోలింగ్‌తో పాటు క్రేన్, ఆంబులెన్స్ సర్వీస్‌లను అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. లైటింగ్ కూడా అన్ని చోట్లా సరైన విధంగా ఉండేలా చూసుకోవాలని, జీరో ఎర్రర్ విధానంతో ఏర్పాట్లు చేయాలని చెప్పారు.అయితే%ొా%మొన్న జరిగిన తొక్కిసలాట ఘటనపై యోగి సర్కార్ చాలా సీరియస్‌గా ఉంది. ఈ ప్రమాదం జరగడానికి కారణాలేంటో విచారిస్తోంది. ఇప్పటికే ఈ ఘటనపై విచారణకు ప్రత్యేకంగా ఓ కమిషన్‌ని ఏర్పాటు చేసింది.

# కేంద్రం నిర్ణయంతో మధ్యతరగతి ప్రజలకు చేతి నిండా డబ్బులే..




కేంద్రం నిర్ణయంతో మధ్యతరగతి ప్రజలకు చేతి నిండా డబ్బులే.. ఆర్థిక రంగ నిపుణులు ఏమంటున్నారంటే..

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై మిడిల్ క్లాస్ ఫుల్ హ్యాపీగా ఉంది. రూ.12 లక్షల వరకూ పన్ను మినహాయింపు ఇవ్వడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వానికేమీ నష్టం లేదా..? ఎందుకంత సంచలన నిర్ణయం తీసుకుందన్న చర్చ మొదలైంది. నిజానికి ఇలా పన్ను మినహాయింపు ఇవ్వడం వల్ల కేంద్ర ఖజానాకు దాదాపుగా రూ.లక్ష కోట్ల వరకూ నష్టం వాటిల్లుతుంది.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై మిడిల్ క్లాస్ ఫుల్ హ్యాపీగా ఉంది. రూ.12 లక్షల వరకూ పన్ను మినహాయింపు ఇవ్వడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వానికేమీ నష్టం లేదా..? ఎందుకంత సంచలన నిర్ణయం తీసుకుందన్న చర్చ మొదలైంది. నిజానికి ఇలా పన్ను మినహాయింపు ఇవ్వడం వల్ల కేంద్ర ఖజానాకు దాదాపుగా రూ.లక్ష కోట్ల వరకూ నష్టం వాటిల్లుతుంది. అంటే ఆ మేరకు ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తుంది. అయినా%ొా%ఈ నిర్ణయం తీసుకుంది కేంద్రం. అందుకు కారణం..మధ్యతరగతి వాళ్లకి ఊరటనివ్వాలన్న ఉద్దేశమే. పైగా ఈ మధ్య కాలంలో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతోంది. ద్రవ్యోల్బణం కారణంగా అన్ని ధరలూ పెరిగిపోయాయి. ముఖ్యంగా మిడిల్ క్లాస్ వాళ్లకి ఇదో భారంగా మారింది. క్రమంగా వాళ్లు ఖర్చులు తగ్గించుకుంటూ వస్తున్నారు. కొత్త వస్తువులు కొనాలన్న ఆలోచన మానుకుంటున్నారు. ఇదంతా ఇన్‌డైరెక్ట్‌గా మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. సింపుల్‌గా చెప్పాలంటే.. ప్రజల చేతుల్లో డబ్బులు లేకపోతే అది ఎకనామికల్ సైకిల్ ఆగిపోతుంది. సైకిల్ కంటిన్యూ అవ్వాలంటే కచ్చితంగా సామాన్యుల చేతులో డబ్బులు ఉండాలి. అది జరగాలంటే పన్నులు తగ్గించాలి. ఇప్పుడు కేంద్రం చేసింది అదే. ఇక్కడ మరో ముఖ్యమైన విషయం ఏంటంటే..దేశ జీడీపీ దాదాపు 60% మేర కొనుగోలు శక్తిపైనే ఆధారపడి ఉంటుంది. అంటే..జీడీపీ బాగుండాలంటే ప్రజల్లో కొనుగోలు శక్తిని తప్పకుండా పెంచాలి. రూ.12 లక్షల వరకూ ఆదాయపు పన్ను నుంచి మినహాయింపునివ్వడం వల్ల ఆ మేరకు డబ్బు ఆదా అవుతుంది. అలాంటప్పుడు వాళ్లు గూడ్స్ అండ్ సర్వీసెస్‌పై ఎక్కువగా ఖర్చు చేసేందుకు ఆసక్తి చూపిస్తారు. ఇది క్రమంగా కొనుగోలు శక్తిని పెంచుతుంది. తద్వారా ఇన్‌డైరెక్ట్ పన్నుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది.ఎలా చూసినాఅటు మధ్యతరగతి ప్రజలకు, ఇటు కేంద్రానికి ఉపయోగపడే నిర్ణయం. పైగాఇదంతా పరోక్షంగా ఇన్వెస్ట్‌మెంట్‌లకు మంచి బూస్ట్ ఇవ్వడంతో పాటు ఉద్యోగాల సృష్టికీ చేయూతనిస్తుంది.

అయితేఆర్థిక రంగ నిపుణుల విశ్లేషణల ఆధారంగా చూస్తే.. ఈ నిర్ణయానికి సంబంధించిన ప్రభావాన్ని చూసేందుకు కనీసం మూడేళ్లైనా పడుతుండొచ్చు. ఈ లోగా మార్కెట్‌కి కాస్త ఊపు వస్తుందని వాళ్లు అభిప్రాయ పడుతున్నారు. రూ.10 లక్షల వరకూ ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఉంటుండొచ్చు అని బడ్జెట్‌కి కొద్ది రోజుల ముందు నుంచే ప్రచారం జరిగింది. కానీ.. ప్రభుత్వం ఏకంగా రూ.12 లక్షల వరకూ ఈ మినహాయింపు ఇస్తుందని ఎవరూ ఊహించలేదు. ఇది ఎవరూ ఊహించనిదే అయినా..సామాన్యులకు మాత్రం భారీ ఊరటనిచ్చింది.ఎధ్యతరగతి ప్రజలకు పెద్ద ఊరటనిచ్చారు. 12 లక్షల ఆదాయంపై ఇప్పుడు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని ఆర్థిక మంత్రి తెలిపారు. కానీ క్యాపిటల్ గెయిన్స్, లాటరీ ద్వారా మీ ఆదాయం రూ. 12 లక్షల వరకు ఉంటే, అప్పుడు మీరు పన్ను చెల్లించాలి. దీనికి కారణం సెక్షన్ 87%ూా% కింద ప్రత్యేక రేటు ఆదాయంపై రాయితీ వర్తించదు. లాటరీ, దీర్ఘకాలిక మూలధన లాభాల ద్వారా వచ్చే ఆదాయం ప్రత్యేక రేటింగ్ ఆదాయంగా పరిగణిస్తారు.పాత పన్ను విధానంలో వారి మొత్తం ఆదాయం రూ.5 లక్షల కంటే తక్కువగా ఉంటే, అర్హులైన పన్ను చెల్లింపుదారులు సెక్షన్ 87%ూా% కింద ఆదాయపు పన్ను నుండి పూర్తి మినహాయింపు పొందుతారు. బడ్జెట్ 2025 ప్రతిపాదన ప్రకారం.. మొత్తం ఆదాయం రూ.12 లక్షలకు మించకుంటే ఈ మినహాయింపు లభిస్తుంది. పాత పన్ను విధానంలో సెక్షన్ 87%ూా% కింద గరిష్ట పన్ను మినహాయింపు రూ.12,500 కాగా, కొత్త పన్ను విధానంలో దీన్ని రూ.60,000కు పెంచాలని ప్రతిపాదించారు.ప్రభుత్వం రాయితీ పరిమితిని రూ.60,000కు పెంచింది. మీ ఆదాయం రూ. 12 లక్షలు అయితే అందులో రూ. 8 లక్షలు జీతం, రూ. 4 లక్షలు దీర్ఘకాలిక మూలధన లాభం లేదా లాటరీ ద్వారా వచ్చినట్లయితే 87%ూా% కింద రాయితీ కేవలం రూ. 8 లక్షల ఆదాయంపై మాత్రమే లభిస్తుందని అనుకుందాం. అయితే రూ. 4 లక్షలు ప్రత్యేక పన్నుకు లోబడి ఉంటుంది. ప్రస్తుతం దీర్ఘకాలిక మూలధన లాభాలపై పన్ను రేటు 12.5 శాతంగా ఉంది.ఇంతకుముందు ఒక వ్యక్తి రూ.12 లక్షల ఆదాయంపై రూ.80,000 పన్ను చెల్లించాల్సి ఉండగా, ఇప్పుడు వసూలు చేయడం లేదు. దీనివల్ల పన్ను చెల్లింపుదారులకు రూ.80,000 ఆదా అవుతుంది. ఇప్పుడు రూ. 12 లక్షల ఆదాయంపై ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. పన్ను చెల్లింపుదారు రిబేట్ పొందేందుకు ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేయాల్సి ఉంటుంది.

# బంగారంపై బడ్జెట్ ఎఫెక్ట్.. ఈ నెలలో భారీగా ధరల తగ్గుదల?

ప్రస్తుతం భారతదేశమంతా బడ్జెట్ ఫీవర్ నడుస్తుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా కేంద్రం ప్రభుత్వం ఇన్‌కమ్ ట్యాక్స్ విషయంలో ప్రకటించిన సంస్కరణల గురించే అందరూ మాట్లాడుకుంటున్నారు. అయితే కేంద్రం బంగారం విషయంలో తీసుకున్న చర్యల కారణంగా ఆభరణాల బంగారం ధరలు కూడా తగ్గే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మంత్రి నిర్మలా సీతారామన్ ఆభరణాలు, విడిభాగాలను కలిగి ఉన్న ఐటెమ్ కోడ్ 7113 కోసం కస్టమ్స్ టారిఫ్‌ను 25 శాతం నుండి 20 శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. అందువల్ల ఆదివారం నుంచి ఆయా ఉత్పత్తులకు తక్కువ డ్యూటీ వర్తిస్తుంది. బడ్జెట్ 2025 డాక్యుమెంట్ ప్రకారం టారిఫ్ హెడింగ్ 7113 కింద ఆభరణాలు, వాటి భాగాలపై కస్టమ్స్ సుంకం 25 శాతం నుండి 20 శాతానికి తగ్గించారు. 7114 టారిఫ్ కింద స్వర్ణకారులు లేదా వెండి పనివారి తయారు చేసిన వస్తువులు, వాటి భాగాలపై ఈ కొత్త విధానం అమలు కానుంది. అలాగే ప్లాటినం ఫలితాలపై కస్టమ్స్ సుంకాన్ని గతంలో 25 శాతం నుంచి 6.4 శాతానికి తగ్గించినట్లు ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఈ ప్రకటనల వల్ల వినియోగదారులకు ఆభరణాలు చౌకగా లభిస్తాయని భావిస్తున్నారు.

అధిక ఆభరణాల వినియోగానికి ప్రసిద్ధి చెందిన భారతదేశం వంటి దేశానికి ఈ చర్య దేశీయ మార్కెట్లో డిమాండ్‌ను పెంచుతుందని భావిస్తున్నారు. రూ.12 లక్షల వరకు సంపాదిస్తున్న వారికి ఆదాయపు పన్ను సడలింపు భారతదేశంలో బంగారం, వెండి డిమాండ్‌ను మరింత పెంచుతుందని భావిస్తున్నారు. బడ్జెట్ ప్రకటన నేపథ్యంలో శనివారం బంగారం ధరలు భారీగా ట్రేడవుతున్నాయి. 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.77,600గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.84,640గా ఉంది. అయితే కిలో వెండి ధర రూ.99,500 వద్ద స్థిరపడింది. ఈ ట్రెండ్‌పై ఆల్ ఇండియా జెమ్ అండ్ జువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ (జిజెసి) చైర్మన్ రాజేష్ రోక్డే మాట్లాడుతూ వ్యక్తిగత ఆదాయపు పన్ను రేట్లలో తగ్గింపు, పన్ను మినహాయింపు పరిమితిని రూ. 12 లక్షలకు పెంచడం, వినియోగదారుల వ్యయాన్ని గణనీయంగా పెంచే సానుకూల చర్య, ఆభరణాలకు గిరాకీని పెంచుతుందని చెప్పారు. పునర్వినియోగపరచలేని ఆదాయంలో ఈ పెరుగుదల ముఖ్యంగా బంగారం, బ్రాండెడ్ జ్యువెలరీ రంగాలకు ప్రయోజనం చేకూరుస్తుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు.

రూ. 50 లక్షల కంటే ఎక్కువ విలువైన లావాదేవీలపై టీడీఎస్, టీసీఎస్ రద్దు చేయడం వల్ల హాల్‌మార్క్ మార్కెట్ పుంజుకుంటుందని నిపుణుల మాట. ఈ సంస్కరణలు ఆభరణాల పరిశ్రమలో పారదర్శకత, విశ్వాసం, స్థిరమైన వృద్ధిని పెంపొందిస్తాయని నిపుణులు వివరిస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలు సమష్టిగా పరిశ్రమ వృద్ధిని పెంచుతాయని, అలాగే వినియోగదారుల విశ్వాసాన్ని బలపరుస్తాయని నిపుణులు విశ్వసిస్తున్నారు.

# బడ్జెట్‌లో రైతాంగానికి తీపికబురు.. కిసాన్ క్రెడిట్ కార్డ్ ఎవరికి లాభం..?

ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. అన్ని వర్గాలను సంతృప్తి పరుస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టారు. ముఖ్యంగా వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి పెంపుతో పాటు ఎంఎస్‌పీపై కేంద్రం ఈదఫా బడ్జెట్‌లో తీపికబురు అందించింది.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల్ సీతారామన్ 2025-26 సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో పలు కీలక ప్రకటనలు చేశారు. ముఖ్యంగా వేతన జీవులకు పెద్ద ఊరట కల్పించారు. రూ. 12 లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపుతో పాటు, వృద్ధులకు కూడా పన్ను రిటర్న్‌ల దాఖలులో మినహాయింపు ఇచ్చారు. వీటన్నింటి మధ్య, వ్యవసాయ దేశంలోని అన్నదాతలకు పెద్ద బహుమతి అందించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచారు.బడ్జెట్ ప్రారంభంలో ఆర్థిక మంత్రి రైతుల కోసం ప్రధాన మంత్రి ధనధాన్య యోజనను ప్రకటించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ బడ్జెట్‌లో యావత్ దేశంలోని రైతులకు మేలు జరగనుంది. కొత్త పథకాలతో రైతుల ముఖాల్లో చిరునవ్వు తెచ్చాయి. క్రెడిట్ కార్డు పరిమితిని పెంచడం వల్ల 7.7 కోట్ల మంది రైతులకు సహాయం అవుతుంది. ఈ క్రెడిట్ కార్డు పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచారు. దీని కారణంగా ఇప్పుడు వివాహ సహాయ పథకం పరిమితి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెరిగింది.కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా 7.7 కోట్ల మంది రైతులు, మత్స్యకారులు, పాడి రైతులకు తక్కువ సమయంలో రుణ సౌకర్యం లభిస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వ్యవసాయం, వ్యవసాయ సంబంధిత పనుల కోసం రైతులకు సకాలంలో రుణాలు అందించడానికి కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఇందులో రైతులకు 2 శాతం వడ్డీ రాయితీ, 3 శాతం ముందస్తు చెల్లింపు ప్రోత్సాహకం ఉన్నాయి. రైతులు ప్రతి సంవత్సరం రాయితీపై రుణాలు పొందగలుగుతారు. 2012 సంవత్సరంలో, ఎలక్ట్రానిక్ కిసాన్ క్రెడిట్ కార్డ్‌ను సరళీకృతం చేయడానికి, జారీ చేయడానికి ఇది సవరించడం జరిగిందిబడ్జెట్ ప్రకటనతో, రుణగ్రహీత రైతులు, రుణాలు ఇచ్చే స్వావలంబన కలిగిన రైతులు, మౌఖిక కౌలుదారులు, వాటా పంట రైతులు అర్హులైన కేటగిరీ కిందకు వస్తారు. ఇది కాకుండా, %ూఎ+% అంటే సెల్ఫ్ హెల్ప్ గ్రూప్, %జీూ+% అంటే జాయింట్ లయబిలిటీ గ్రూప్, ఇందులో అద్దెదారులు. షేర్ క్రాపర్లు కూడా ఈ పథకం పరిధిలోకి వస్తారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటంటే, ఇన్‌పుట్ డీలర్‌లతో అతుకులు లేని లావాదేవీలలో రైతులకు మరింత సహాయం చేస్తుంది. వారు తమ ఉత్పత్తులను కొనుగోలు కేంద్రాలలో విక్రయించినప్పుడు, అమ్మకం ద్వారా వచ్చిన మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేస్తారు.రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుపై అతి తక్కువ వడ్డీ రేట్లకు రుణాలు అందజేస్తారు. ఈ రుణం రైతులకు వ్యవసాయం కోసం అందజేస్తారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయానికి %ణూా% కొనుగోలు చేయడానికి %ఖజజ% పరిమితిని ఉపయోగించవచ్చు. దేశంలో ఎక్కువగా చిన్న రైతులు ఉన్నారు. వ్యవసాయానికి తగినంత డబ్బు లేక ఇబ్బందులు పడుతున్న సంగతి తెలిసిందే..! అందుకే రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కేసీసీ పథకాన్ని ప్రారంభించింది.కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం సుమారు 26 సంవత్సరాల క్రితం 1998 సంవత్సరంలో ప్రారంభించడం జరిగింది. ఈ పథకం కింద, వ్యవసాయం, సంబంధిత పనులు చేసే రైతులకు 9 శాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు అందిస్తారు. ఈ పథకం ప్రత్యేకత ఏమిటంటే, ప్రభుత్వం రుణంపై వసూలు చేసే వడ్డీపై 2 శాతం రాయితీని కూడా ఇస్తుంది. అదే సమయంలో, మొత్తం రుణాన్ని సకాలంలో చెల్లించే రైతులకు ప్రోత్సాహకంగా మరో 3 శాతం రాయితీ ఇస్తారు. అంటే ఈ రుణాన్ని రైతులకు కేవలం 4 శాతం వార్షిక వడ్డీకే అందజేస్తారు. జూన్ 30, 2023 నాటికి, అటువంటి రుణాలు తీసుకున్న వారి సంఖ్య 7.4 కోట్లకు పైగా ఉంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 8.9 లక్షల కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయి.

# డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లకు మంచి రోజులు.. బడ్జెట్‌లో గుడ్‌న్యూస్




పే ఫర్ వర్క్ ప్రాతిపదికన నియమించిన ఉద్యోగులను గిగ్ వర్కర్స్ అంటారు. అయితే ఇలాంటి ఉద్యోగులు కంపెనీలతో సుదీర్ఘకాలం పాటు అనుబంధం కలిగిన వారు చాలా మందే ఉన్నారు. ఇందులో కాంట్రాక్ట్ పద్ధతిలో స్వతంత్రంగా పనిచేసే ఉద్యోగులు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో పనిచేసే ఉద్యోగులు, కాల్ ఆన్ వర్క్స్ అందుబాటులో ఉన్న ఉద్యోగులు, తాత్కాలిక కార్మికులు ఉన్నారు..కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1, శనివారం దేశ సాధారణ బడ్జెట్‌ను సమర్పించారు. దీనిలో ప్రభుత్వం కార్మికుల కోసం పెద్ద ప్రకటన చేసింది. స్విగ్గీ, జొమాటో వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లతో అనుబంధించబడిన గిగ్ వర్కర్ల కోసం సామాజిక భద్రతా పథకాన్ని ప్రకటించింది. ప్రభుత్వం వారికి గుర్తింపు కార్డులను అందజేస్తుందని చెప్పారు. దీనితో పాటు, ఈ తాత్కాలిక కార్మికులు ఇ-శ్రమ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ సౌకర్యం కూడా పొందవచ్చు. ఈ నిర్ణయం తర్వాత ఈ ప్లాట్‌ఫారమ్‌లతో అనుబంధించిన ఉద్యోగులు వివిధ ప్రభుత్వ ఏజెన్సీల ప్రభుత్వ సౌకర్యాలను పొందగలుగుతారు.

కోటి మంది గిగ్ వర్కర్లకు సహాయం చేయడానికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు, ఇ-శ్రమ్ ప్లాట్‌ఫారమ్‌లో రిజిస్ట్రేషన్ కోసం ఏర్పాట్లు చేస్తుందని ఆర్థిక మంత్రి తెలిపారు. ఇ-కామర్స్ కంపెనీలకు డెలివరీ సేవలను అందించే ఉద్యోగులు గిగ్ వర్కర్ల వర్గంలోకి వస్తారు.

పే ఫర్ వర్క్ ప్రాతిపదికన నియమించిన ఉద్యోగులను గిగ్ వర్కర్స్ అంటారు. అయితే ఇలాంటి ఉద్యోగులు కంపెనీలతో సుదీర్ఘకాలం పాటు అనుబంధం కలిగిన వారు చాలా మందే ఉన్నారు. ఇందులో కాంట్రాక్ట్ పద్ధతిలో స్వతంత్రంగా పనిచేసే ఉద్యోగులు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో పనిచేసే ఉద్యోగులు, కాల్ ఆన్ వర్క్స్ అందుబాటులో ఉన్న ఉద్యోగులు, తాత్కాలిక కార్మికులు ఉన్నారు.

గిగ్ వర్కర్లకు ఇది సామాజిక భద్రతను అందిస్తుంది. ఆరోగ్య సమస్యల ఉన్నవారు ఆరోగ్య బీమా వాడుకోవచ్చు. ఇప్పుడు కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం గిగ్ వర్కర్లకు ఒక పెద్ద అడుగుగా కాబోతుంది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ కార్మికులు లేదా గిగ్ వర్కర్లు ఆర్థిక వ్యవస్థకు గొప్ప సాయాన్ని అందిస్తారని మంత్రి చెప్పుకొచ్చారు.


ప్రస్తుత కాలంలో ఫుడ్ డెలివరీ, క్యాబ్ డ్రైవర్లు, ఫ్రీలాన్సర్లు, లాజిస్టిక్స్, ఆన్‌లైన్ సేవల్లో లక్షలాది మంది గిగ్ వర్కర్లుగా పనిచేస్తున్నారు. వారి ఉపాధి తాత్కాలికమే తప్ప కంపెనీలు ఎలాంటి అదనపు భద్రత, ప్రయోజనాలు ఇవ్వవు. దీన్ని దృష్టిలో ఉంచుకుని గిగ్ ఎకానమీ ఉద్యోగుల కోసం ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.2025-26 కేంద్ర బడ్జెట్‌ను సమర్పిస్తూ, పట్టణ కార్మికుల సామాజిక-ఆర్థిక అభ్యున్నతి కోసం ఒక పథకాన్ని అమలు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో గిగ్ వర్కర్లు ఆర్థిక వ్యవస్థకు గొప్ప చైతన్యాన్ని అందిస్తారని అన్నారు. వారి సహకారాన్ని గుర్తించి మా ప్రభుత్వం వారి గుర్తింపు కార్డులు, ఇ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయడానికి ఏర్పాట్లు చేస్తుంది. అటువంటి కార్మికులకు ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన (%ూవీ-జేూ%) కింద ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అందించనుంది. ఈ చర్య సుమారు కోటి మంది కార్మికులకు సహాయం చేసే అవకాశం ఉందని ఆర్థిక మంత్రి చెప్పారు. ఇప్పటి వరకు, వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు లేదా విభాగాలకు చెందిన 12 పథకాలు ఇ-శ్రమ్ పోర్టల్‌తో అనుసంధానించినట్లు మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.

# ఏఐ టెక్నాలజీపై ఫోకస్ పెంచిన భారత్..

# భవిష్యత్తులో టెక్నాలజీని శాసించనున్న ఏఐ

ఇప్పుడు ప్రపంచమంతా ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్.. ఏఐ వైపే చూస్తోంది. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతోన్న ఏఐ.. భవిష్యత్తులో టెక్నాలజీని పూర్తిస్థాయిలో శాసిస్తుందని.. ఫ్యూచర్ అంతా ఏఐదే అని చాలామంది భావిస్తున్నారు. ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన ఏపీ సీఎం చంద్రబాబు లాంటి వాళ్లు కూడా భవిష్యత్తు ఏఐదే అని పదే పదే చెబుతున్నారు. భారత్ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సాఫ్ట్‌వేర్ రంగాన్ని భవిష్యత్తులో ఏఐ శాసించనుంది.

ఇప్పుడు ప్రపంచమంతా ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్.. ఏఐ వైపే చూస్తోంది. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతోన్న ఏఐ.. భవిష్యత్తులో టెక్నాలజీని పూర్తిస్థాయిలో శాసిస్తుందని.. ఫ్యూచర్ అంతా ఏఐదే అని చాలామంది భావిస్తున్నారు. ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన ఏపీ సీఎం చంద్రబాబు లాంటి వాళ్లు కూడా భవిష్యత్తు ఏఐదే అని పదే పదే చెబుతున్నారు. భారత్ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సాఫ్ట్‌వేర్ రంగాన్ని భవిష్యత్తులో ఏఐ శాసించనుంది.




ప్రస్తుతం జీడీపీలో దాదాపు 7.5శాతం ఈ ఒక్క రంగం నుంచే లభిస్తోంది. 2025 నాటికి ఇది 10శాతానికి చేరొచ్చన్నది నిపుణుల అంచనా. దీనికితోడు ఎడ్యూటెక్ రంగంలో 2030నాటికి ఏఐ మార్కెట్ విలువ 80 బిలియన్ డాలర్లుంటుందని పలువురు లెక్కలు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే భారత్ ఏఐ హబ్ కావడానికి అవసరమైన ప్రయత్నాలు వేగంగా సాగుతున్నాయి. దీనిలో భాగంగా రూ.500 కోట్లతో ఏఐ ఎక్స్‌లెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రం ప్రతిపాదించింది. భారత్ కూడా ఏఐ రీసెర్చ్, ఇతర అప్లికేషన్లలో ఆధిపత్యం ప్రదర్శించడం అవసరమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.గతంలో వ్యవసాయం, ఆరోగ్యం, సస్టైనబుల్ సిటీస్ రంగాల్లో ఇటువంటి కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించారు. తాజాగా ప్రతిపాదించిన ఎక్స్‌లెన్స్ సెంటర్ విద్యాప్రయోజనాల కోసం వినియోగించనుంది. భారత్‌కు మరో 10 నెలల్లో సొంతంగా లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్ వస్తుందని రీసెంట్‌గా ఐటీ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇది సొంత టెక్ట్స్‌ను జనరేట్ చేయడం, ఇతర పనులు చేసే ప్రోగ్రామ్. ఇది ఒక రకమైన మెషిన్ లెర్నింగ్ అని చెప్పొచ్చు. చాట్‌జీపీటీ, డీప్‌సీక్ మోడల్స్ తరహాలో ఇది పనిచేస్తుంది.ప్రస్తుతం భారత్‌లో ఏఐ మోడల్ 10,000 జీపీయూలను దాటింది. సమీప భవిష్యత్తులో ఇది 18,600 జీపీయూలను లక్ష్యంగా పెట్టుకొంది. ప్రస్తుతం డీప్‌సీక్ 2,000 జీపీయూలు, చాట్‌జీపీటీ 4 వెర్షన్‌ను 25,000 జీపీయూలతో అభివృద్ధి చేశారు. ఆరుగురు ప్రధాన డెవలపర్లు కలిసి భారత్‌కు చెందిన ఏఐ మోడల్‌పై పనిచేస్తున్నారు. దీని సంబంధించి తొలి వెర్షన్ అందుబాటులోకి వచ్చేసరికి నాలుగు నుంచి పది నెలలు పట్టొచ్చని తెలుస్తోంది.మరోవైపు 2030 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఏఐ నుంచి 15.7 ట్రిలియన్ డాలర్ల ఆదాయం వస్తుందనే అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే చైనా, అమెరికాలు ఈ రంగంలో హోరాహోరీగా తలపడుతున్నాయి. డీప్‌సీక్ పేరిట చైనా తీసుకొచ్చిన జీపీటీ .. అమెరికా అధిపత్యానికి గండికొట్టింది.

# అమెరికా ఫస్ట్ కోసం దేనికైనా సిద్ధం.. భారత్

# సహా బ్రిక్స్ దేశాలకు ట్రంప్ మాస్ వార్నింగ్



భారతదేశం సహా బ్రిక్స్ దేశాలకు అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ మాస్ వార్నింగ్ ఇచ్చారు. డాలర్ హవాకు గండి కొట్టేలా బ్రిక్స్ కరెన్సీ సృష్టించాలని చూస్తే కథ మరోలా ఉంటుందన్నారు. అమెరికాతో అమెరికాలో వ్యాపారం చేయాలనుకుంటే డాలర్‌లోనే ట్రేడ్ జరగాలన్నారు. కాదు కూడదంటే ఎక్స్‌పోర్ట్‌పై హండ్రెడ్ పర్సెంట్ ట్యాక్స్ తప్పదని కన్నెర్ర చేశారు పెద్దన్న.అమెరికా ఫస్ట్ అంటూ దూకుడు కంటిన్యూ చేస్తున్నారు యూఎస్ ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్. అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపిన ట్రంప్.. ఇప్పుడు ఉరిమి.. ఉరిమి బ్రిక్ దేశాలపై గురిపెట్టారు. రావొచ్చు.. పోవచ్చు.. వ్యాపారం చేసుకోవచ్చు. కానీ మారకం మాత్రం డాలర్లలో ఉండాలి. మీ దేశం.. మీ కరెన్సీ.. అమెరికాలో ఎగుమతులు, దిగుమతులకు సంబంధించి లావాదేవీలు మాత్రం పక్కాగా డాలర్లలోనే జరగాలని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. కాదు.. కూడదంటే వంద శాతం సుంకం తప్పదంటూ బ్రిక్స్ దేశాలకు వార్నింగ్ బెల్ ఇచ్చారు.బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, సౌతాఫ్రికా.. బ్రిక్స్ కూటమి ఏర్పడి 16 ఏళ్లు. ఆ తరువాత ఇండినేషియా, ఇరాన్, ఇథోపియా, అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలు బ్రిక్స్‌లో చేరాయి. 2023లో జరిగిన బ్రిక్స్ సమావేశంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డాలర్ డామినేషన్‌కు కళ్లెం వేసేలా ఓ కీలక ప్రతిపాదన చేశారు. అప్పటి సూచనపై ఇప్పుడు ట్రిగ్గర్ ఎక్కు పెట్టారు అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్. అమెరికాతో వాణిజ్య బంధాన్ని కొనసాగించాలంటే, ట్రేడింగ్ డాలర్లలోనే జరగాలని మెలిక పెట్టనే పెట్టేశారు ట్రంప్. అమెరికన్ డాలర్‌ను పక్కన పెట్టాలని చూసే దేశాలు ఆర్థికంగా అల్లకల్లోలం కాకతప్పదని డైరెక్ట్‌గా హెచ్చరిస్తున్నారు. ఇక, ఇప్పటికే ఇమిగ్రేషన్ విషయంలో ట్రంప్ కొత్త విధానాలు హడలెత్తిస్తున్నాయి. గోరుచుట్టపై రోకలిపోటులా ట్రంప్ ఇప్పుడు వాల్డ్ ట్రేడ్‌లో అమెరికన్ డాలర్ ఆధిపత్యం ఉండాలని పట్టుబడుతున్నారు. ముందు ముందు భారత్‌తో మనోడి వ్యవహారం ఎలా వుంటుందనే ఆందోళన మొదలైంది..!పెళ్లీ వచ్చాడా.. ఇక సచ్చామే.. అని కొందరు భయపడినట్టుగానే కఠిన నిర్ణయాలతో తన మార్క్ చాటుకుంటున్నారు డొనాల్డ్ ట్రంప్. వస్తూ వస్తూనే సంచలన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లను పాస్ చేసేశారు. ఇప్పుడు ఏకంగా బ్రిక్స్ దేశాలకు వార్నింగ్ ఇచ్చారు. ఇక బ్రిక్స్ నుంచి ఎలాంటి రియాక్షన్ వుంటుందో చూడాలి..!

అంతా నా ఇష్టం అంటున్నారు డొనాల్డ్ ట్రంప్... అమెరికా ఫస్ట్ అంటూనే, ఇతర దేశాలపై సుంకాలు ఝుళిపిస్తున్నారు. ఇందుకోసం సంతకాల మీద సంతకాలు చేస్తున్నారు. కెనడా , చైనా , మెక్సికోపై వాణిజ్య యుద్ధం ప్రకటించారు ట్రంప్. కెనడా, మెక్సికో దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు.అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి ప్రమాణస్వీకారం చేసిన సమయంలోనే సంచలన వ్యాఖ్యలు చేశారు. తన పాలన ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చారు. అమెరికన్లను రిచ్‌గా మార్చడమే తన లక్ష్యమని చెప్పిన ట్రంప్..విదేశాలపై భారీ టారిఫ్‌లు విధించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. ఆ ప్రకటనకు తగ్గట్టుగానే తన నిర్ణయాలను అమలు చేస్తున్నారు ట్రంప్. ముఖ్యంగా చైనాతో అమెరికా పంచాయితీని కంటిన్యూ చేసేలా ఓ నిర్ణయం తీసుకున్నారు. వచ్చీ రాగానే చైనాతో ట్రేడ్‌వార్ మొదలు పెట్టారు. చైనా ఉత్పత్తులపై అమెరికాలో 10% టారిఫ్ విధించారు. ఇకపై వాణిజ్య యుద్ధం ఎలా ఉంటుందో ఓ ట్రైలర్ చూపించారు. ఈ డిసిషన్‌తో ఒక్కసారిగా చైనా షాక్ అయింది. ట్రంప్ తీరు గురించి తెలిసినప్పటికీ..మరీ ఇంత తొందరగా ఈ ట్రేడ్ వార్ మొదలు పెడతాడని అనుకోలేదు డ్రాగన్. ఇప్పటికే ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై తీవ్ర అసహనంతో ఉంది. అమెరికాలోని చైనా ఎంబసీ ఓ ట్వీట్ కూడా చేసింది. ట్రేడ్ వార్‌లో విజేతలు అంటూ ఎవరూ ఉండరు అని ఫిలాసఫీ చెబుతోంది.. చైనా విదేశాంగ శాఖ.చైనా విదేశాంగ శాఖ వాదిస్తోంది ఒకటే. వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ రూల్స్‌ని(%ఔశీతీశ్రీ‌స ఎతీఱసవ వాతీస్త్రుఱఅఱయ్‌ఱశీఅ%) ట్రంప్ పట్టించుకోవడం లేదని మండిపడుతోంది. చైనా ఉత్పత్తులపై అదనంగా 10% మేర టారిఫ్‌లు విధించడం దారుణమని, దీనిపై కచ్చితంగా పోరాటం చేస్తామని ప్రకటించింది. ఏకపక్షంగా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సరికాదని వారిస్తోంది. అంతే కాదు. ఇలా వాణిజ్య యుద్ధం మొదలు పెట్టడం వల్ల ఇటు తమకు కానీ..అటు అమెరికాకి కానీ ఎలాంటి ప్రయోజనం ఉండదని తేల్చి చెబుతోంది. రెండు దేశాల మధ్య ఉన్న సమస్యల పరిష్కారానికి ఇది మాత్రమే మార్గం కాదని అంటోంది చైనా..

కేవలం చైనాపైనే కాదు. మెక్సికో, కెనడాపైనా ఇదే విధంగా భారీ టారిఫ్‌లు విధిస్తూ ఆదేశాలపై సంతకాలు చేశారు డొనాల్డ్ ట్రంప్. ఇందుకు ప్రతీకారంగా కెనడా కూడా అమెరికాపై టారిఫ్‌లు విధించింది. ఈ కారణంగా అమెరికా తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని కెనడా వార్నింగ్ ఇస్తోంది. అయితే..అమెరికన్ల ప్రయోజనాల కోసం ఏం చేయడానికైనా సిద్ధమే అంటూ దూకుడుగా వ్యవహరిస్తున్నారు ట్రంప్. అవసరమైతే..అమెరికన్ల నుంచి ఇన్‌కమ్ ట్యాక్స్ వసూళ్లను ఆపేసి..అందుకు బదులుగా విదేశాలపై భారీ టారిఫ్‌లు విధిస్తామని హింట్ ఇచ్చారు. వేరే దేశాలపై తక్కువ పన్నులు వేసి..అమెరికన్లపై ఎక్కువ ట్యాక్స్ ఎందుకు వేయాలని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో బహుశా ట్రంప్..ఈ నిర్ణయం కూడా తీసుకునే అవకాశం లేకపోలేదు.

అమెరికా. అక్కడేదో ఒక యూనివర్సిటీలో అడ్మిషన్ కొట్టేసి.. ఎంచక్కా ఫ్లయిట్ ఎక్కేసి... వారానికి మూడు, నాలుగు గంటలు కాలేజీకి వెళుతూ... మిగతా టైం అంతా పార్ట్‌టైమ్ జాబ్ చేసుకుంటూ... ఆ తర్వాత అక్కడే జాబ్ కొట్టి సెటిలైపోవచ్చు అనుకుంటున్నారా...! నో ఛాన్స్. అక్కడున్నది ఎవరిప్పుడు డొనాల్డ్ ట్రంప్. రెండోసారి ప్రెసిడెంట్ సీటులో కూర్చున్నారో లేదో యమా దూకుడు చూపిస్తున్నారు. అమెరికా వచ్చేవారికి... వెళ్లేవారికి కండీషన్స్ అప్లై అంటున్నారు. (

%అమెరికాకు రండి%ౌ% కానీ వచ్చిన పని చూసుకుని వెళ్లిపోండి. అక్రమంగా దేశంలో ఉండొద్దు. అమెరికాను, అమెరికన్ల అవకాశాలను దెబ్బతీయొద్దు. ఏరకంగా చూసినా ఇదీ రీసెంట్‌గా ట్రంప్ పాలసీ. ఆ దేశం కోసం ఆయన తీసుకునే నిర్ణయాలు సరైనవే కావచ్చేమోగానీ.. కానీ భారతీయులు సహా ప్రపంచ దేశాల్లోని అనేకమంది డాలర్ డ్రీమ్స్‌పై మాత్రం ట్రంప్ డెసిషన్స్ తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇప్పటికే అక్రమ వలసలను తిప్పిపంపుతున్న ట్రంప్ సర్కార్.. రేపోమాపో వీసాలపై కూడా ఏదో రకంగా ఆంక్షలు విధించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.


తాజాగా సెంటర్ ఫర్ ఇమ్మిగ్రేషన్ స్టడీ నుంచి %ఖూ% హౌస్ కమిటీకి కొన్ని ప్రతిపాదనలు అందాయి. సాధారణంగా వలసవచ్చే విద్యార్థుల కోసం అమెరికా %ఖీ1, వీ%1 వీసాలను ఇస్తుంది. %ఖీ%1 అంటే అక్కడ ఫుల్ టైమ్ అకడమిక్ కోర్సుల్లో చేరేవాళ్ల కోసం. %వీ%1 అంటే నాన్ అకడమిక్ కోర్సుల కోసం వెళ్లేవాళ్ల కోసం. అయితే సహజంగా అలా వెళ్లే విద్యార్థులంతా అక్కడే చదువుకుని, జాబ్స్ చూసుకుని.. సెటిల్ అవ్వాలనుకుంటారు. అలాంటి వాళ్లకే తాజా ప్రతిపాదనలు చెక్ పెట్టేలా ఉన్నాయి. ఆ ప్రతిపాదన ప్రకారం ఎవరైనా సరే.. చదువుకోడానికి వెళ్లేవాళ్లు చదువుకుని వెళ్లిపోవాలి. అసలు ఈ వీసా ఇచ్చే సమయంలోనే సదరు విద్యార్థి ఇంటెన్షన్ ఏంటో చెప్పాల్సి ఉంటుంది. ఇంకా గట్టిగా చెప్పాలంటే చదువు పూర్తవ్వగానే తిరిగి స్వదేశానికి వెళ్లిపోతానని అఫిడవిట్ కూడా ఇవ్వాల్సి ఉంటుందన్నట మాట. లేదంటే అమెరికా చట్టాలు వాటి పని అవి చేసుకుపోతాయి.ఇక చాలామంది అమెరికా వెళ్లేది %ఎ1దీ% వీసాలపైనే. అంటే అమెరికా సంస్థలు.. విదేశాల నుంచి మ్యాన్ పవర్‌ని తెప్పించుకుంటాయి. అక్కడ పనిచేసేందుకు అవకాశం కల్పిస్తాయి. అలా వెళ్లిన వాళ్లు కూడా తర్వాత భాగస్వామిని, పిల్లల్ని డిపెండెంట్ వీసాపై అమెరికాకు రప్పించుకుని.. మెల్లిగా అక్కడే సెటిల్ అయిపోతారు. కొన్నాళ్లకు గ్రీన్‌కార్డ్‌కి అప్లై చేస్తారు. ఇప్పుడు ఈ ప్రక్రియపైనా ప్రక్షాళన కొనసాగే ఛాన్స్ కనిపిస్తోంది. గ్రీన్‌కార్డ్ దరఖాస్తుల్లోనూ స్క్రూటినీ చేయనున్నట్లు తెలుస్తోంది. క తాజా ప్రతిపాదనల ప్రకారం.. %ఎ1దీ% వీసా భారీ వేతనాలు ఉన్నవాళ్లకు మాత్రమే ఇవ్వాలి. అది కూడా ఏడాదికి 75వేలకు మాత్రమే పర్మిట్ చేయాలి. పైగా.. %ఎ1దీ% వీసాలకు పరిమితం కేవలం రెండేళ్లే ఉండాలి. మహా అయితే మరో రెండేళ్లు ఎక్స్‌టెన్షన్ ఇవ్వాలి. అంతేగానీ.. ఆటోమేటిక్ రెన్యువల్ దాకా అనుమతి ఇచ్చి, గ్రీన్‌కార్డ్‌కి అప్లై చేసుకునేంత స్థాయిలో %ఎ1దీ% వీసాను ఒప్పుకోకూడదన్న ప్రతిపాదనలు ట్రంప్ ప్రభుత్వం ముందున్నాయి.మొత్తంగా%ౌ% ట్రంప్ ముందున్న ప్రతిపాదనలన్నీ అమలైతే అమెరికా పరిస్థితి ఫ్యూచర్లో ఎలా ఉంటుందోగానీ.. ప్రస్తుతానికి మాత్రం మనవాళ్లకు గడ్డుకాలమే%ౌ% అమెరికా వెళ్లాలి, సంపాదించాలి, సెటిల్ అవ్వాలి అనుకునేవాళ్లకు కష్టకాలమే. మరి చూడాలి ట్రంప్ ఏం చేస్తారో%ౌ%! ముమ్ముందు ఎలాంటి షాకులిస్తారో.

# సునీతా విలియమ్స్ రాక ఆలస్యమెందుకు.? ఫిబ్రవరిలోనైనా తిరిగొస్తారా..! పూర్తి వివరాలు



స్టార్‌లైనర్ స్పేస్‌లోకి వెళ్లేందుకు సిద్ధమైంది. అక్కడి ఇంటర్నేషనల్ స్పేస్ సెంటర్‌లో 8 రోజుల పాటు గడిపి కీలక పరిశోధనలు చేసి వెనక్కి వచ్చేయాలి. ఇదీ నాసా అసలు మిషన్. ఇందుకోసం ఇద్దరు ఆస్ట్రోనాట్స్‌ని సిద్ధం చేసింది. వాళ్లలో ఒకరు సునీతా విలియమ్స్ కాగా..మరొకరు బచ్ విల్మోర్. ఇద్దరూ సక్సెస్‌ఫుల్‌గానే అక్కడికి వెళ్లారు.స్టార్‌లైనర్ స్పేస్‌లోకి వెళ్లేందుకు సిద్ధమైంది. అక్కడి ఇంటర్నేషనల్ స్పేస్ సెంటర్‌లో 8 రోజుల పాటు గడిపి కీలక పరిశోధనలు చేసి వెనక్కి వచ్చేయాలి. ఇదీ నాసా అసలు మిషన్. ఇందుకోసం ఇద్దరు ఆస్ట్రోనాట్స్‌ని సిద్ధం చేసింది. వాళ్లలో ఒకరు సునీతా విలియమ్స్ కాగా..మరొకరు బచ్ విల్మోర్. ఇద్దరూ సక్సెస్‌ఫుల్‌గానే అక్కడికి వెళ్లారు. ఏ లక్ష్యం అయితే పెట్టుకున్నారో అది సాధించారు. ఇక అంతా సర్దేసుకుని వెనక్కి వచ్చేయడమే అనుకున్నారు. సరిగ్గా అప్పుడే బోయింగ్ స్టార్‌లైనర్‌లో టెక్నికల్ గ్లిచ్ వచ్చింది. వెంటనే సరైపోతుందిలే అని వెయిట్ చేశారు. వాళ్లు అలా నిరీక్షించబట్టి ఇప్పటికి 8 నెలలవుతోంది. ఇంత వరకూ ఏ మాత్రం పురోగతి లేదు. ఇదిగో వచ్చేస్తారు..అదిగో వచ్చేస్తారు అని ప్రకటనలు తప్ప అవేవీ నిజం కాలేదు. అంటే సుమారు 8 నెలలుగా వాళ్లు అలా ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌లోనే చిక్కుకుపోయారు. ఆహారం, వైద్యంతో పాటు ఇతరత్రా సాయాలు అందుతూనే ఉన్నాయి. కానీ..వాళ్లు వెనక్కి వచ్చే మార్గమే తోచకుండా ఉంది. అయితే%ౌ%అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్%ౌ%ఈ బోయింగ్ స్టార్‌లైనర్‌ని వెనక్కి తీసుకు రావాలని ఎలన్ మస్క్‌ని రిక్వెస్ట్ చేశారు. అప్పటి నుంచి మరోసారి స్టార్‌లైనర్‌పై డిబేట్ మొదలైంది.ఇప్పుడంతా ఆలోచించేదేంటంటే..అసలు వీళ్లను వెనక్కి తీసుకురావడం ఎలా అని. అయితే ట్రంప్..మస్క్‌ని రిక్వెస్ట్ చేసిన తరవాత నాసా స్పందించింది. స్పేస్ ఎక్స్‌తో కలిసి వీలైనంత త్వరగా వాళ్లని భూమిపైకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్టు క్లియర్‌గా ఓ స్టేట్‌మెంట్ ఇచ్చింది. ఇందుకోసం ప్రత్యేకంగా %జతీవష%-10 ని లాంఛ్ చేసేందుకూ సిద్ధమవుతున్నట్టు వెల్లడించింది. నిజానికి ఫిబ్రవరి నాటికే సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్ భూమిపైకి వచ్చేస్తారని ముందుగా ప్రకటించారు. కానీ..నాసా అఫీషియల్‌గా ఇచ్చిన స్టేట్‌మెంట్ మాత్రం వేరుగా ఉంది. బహుశా వాళ్లను వెనక్కి తీసుకురావడానికి ఇంకాస్త సమయం పడుతుండొచ్చని, మార్చి నెలలో ఇది జరిగే అవకాశముందని ప్రకటించింది. అసలు ఎందుకింత ఆలస్యం అవుతోందో కూడా నాసా వివరిస్తోంది. బోయింగ్ స్టార్‌లైనర్ స్పేస్‌క్రాఫ్ట్‌లో భద్రతా ప్రమాణాల్లో తలెత్తిన లోపాల వల్లే ఇలా జరుగుతోందని వెల్లడించింది. ఈ స్పేస్‌క్రాఫ్ట్‌ని..స్పేస్ స్టేషన్‌కి ఆస్ట్రోనాట్స్‌ని పంపించేందుకు ప్రత్యేకంగా తయారు చేశారు. అయితే..తీరా స్పేస్‌లోకి వెళ్లాక అక్కడ టెక్నికల్ సమస్యలు వచ్చాయి. ఫలితంగా అక్కడే వ్యోమగాములు చిక్కుకుపోయారు. మరి ఇన్ని రోజులు అక్కడే ఉంటే..ఆస్ట్రోనాట్స్‌కి ఏమీ కాదా..? వాళ్ల ఆరోగ్య పరిస్థితేంటి..?స్పస్‌లో వాతావరణానికి ఇక్కడి వాతావరణానికి చాలా తేడా ఉంటుంది. అయితే..అక్కడి క్లైమేట్‌కి తట్టుకుని ఉండగలిగేలా ముందుగానే ఆస్ట్రోనాట్స్‌కి ట్రైనింగ్ ఇస్తారు. కానీ%ౌ%కొద్ది రోజుల వరకూ అంటే మేనేజ్ చేసేయొచ్చు. మరి ఇలా నెలల తరబడి ఉన్నప్పుడు వాళ్లు ఎలా సేఫ్‌గా ఉంటారు..? వాళ్ల శరీరంలో మార్పులు రావా అన్న డౌట్స్ కూడా మొదలయ్యాయి. ఈ డౌట్స్‌తో పాటు హ్యూమన్ మిషన్స్‌ని చేపట్టినప్పుడు స్పేస్‌లో ఇలాంటి సమస్యలు వస్తే..ఎలా సస్టైన్ అవుతారన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. అంటే..ఇదంతా ఇన్‌డైరెక్ట్‌గా స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్‌పైనే ఆందోళనలు రేకెత్తించే ప్రమాదముంది. అయితే..ఇక్కడ సునీతా విలియమ్స్ ఇచ్చిన స్టేట్‌మెంట్ గురించి మాట్లాడుకోవాలి. ఇన్ని నెలల పాటు స్పేస్‌లో ఉండిపోయి..అసలు నడవడం అంటే ఏంటో మర్చిపోయా అన్నారామె. స్పేస్‌లో జీరో గ్రావిటీ ఉంటుంది. అంటే అందరూ గాల్లో తేలుతుంటారు. ఇలా నెలల పాటు ఉండిపోవడం వల్ల అలాంటి పరిస్థితిలోకి వెళ్లిపోయారు.క సునీతా విలియమ్స్ ఆరోగ్యంపైనా రకరకాల వార్తలు వచ్చాయి. ఆమె ఆరోగ్యం ఏమీ బాగోలేదని, బరువు తగ్గిపోయారని ప్రచారం జరిగింది. అయితే..ఇవన్నీ రూమర్స్ అని స్వయంగా సునీతా విలియమ్స్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. స్పేస్‌లో వెయిట్ ట్రైన్ ఎక్విప్‌మెంట్‌ని వినియోగిస్తున్నానని, తనకు ఎలాంటి ఇబ్బంది లేదని వెల్లడించారు. అయితే..ఇప్పుడు ఈ వ్యోమగాములను భూమిపైకి తీసుకొచ్చేందుకు..నాసా..స్పేస్ ఎక్స్ సంస్థ సాయం తీసుకునేందుకు సిద్ధమవుతోంది. %జతీవష ఐతీఱస్త్రశీఅ% స్పేస్‌క్రాఫ్ట్ ద్వారా ఈ మిషన్ చేపట్టనుంది. అయితే%ౌ%ఈ స్పేస్‌క్రాఫ్ట్ లాంచింగ్ మార్చి నెల వరకూ జరిగే అవకాశాలు కనిపించడం లేదు. చాలా విధాలుగా ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నట్టు నాసా చెబుతోంది. అయితే..ఇన్ని సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ%ౌ%అక్కడి రీసెర్చ్ ఆగిపోలేదని నాసా స్టేట్‌మెంట్ ఇచ్చింది. రకరకాల ప్రయోగాలతో పాటు స్పేస్ వాక్స్‌కీ సిద్ధమవుతున్నారని తెలిపింది. పైగా..అక్కడి సిబ్బందికి ప్రయోగాలపై ఫోకస్ చేసేందుకు ఎక్కువ టైమ్ దొరికినట్టైందని వివరిస్తోంది.

# జూ నిర్వాకం.. కుక్కలకు రంగు వేసి పులుల్ల ప్రచారం.. మండిపడుతున్న ప్రజలు, పర్యాటకులు..



ఈ జూ నిర్వాహకులు ఇలాంటి పని చేయటం ఇదే మొదటి సారి కాదు.. గతంలోనూ ఇలాగే, కుక్కలకు పెయింటింగ్ వేసి పాండాలుగా ప్రచారం చేసింది. అప్పుడు కూడా సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఇప్పుడు పబ్లిసిటీ కోసం కుక్కలకు పులి రంగు పూశారు. దీనిపై సర్వత్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు నెటిజన్లు.చైనాలో ఎప్పుడూ ఏదో ఒక వింత జరుగుతునే ఉంటుంది. అక్కడి ప్రజలు చేసే వింత పనులు, విచిత్ర చేష్టలు, వాతావరణం, ప్రజల జీవన విధానం ఇలా ఏదో ఒక వార్త వైరల్ అవుతూనే ఉంటుంది. ఇప్పుడు అలాంటి ఘటనే మరొకటి చోటు చేసుకుంది. చైనాలోని ఒక జూలో కుక్కలకు పెయింట్ వేసి పులులుగా నమ్మిస్తూ..పర్యాటకులకు టోపీ పెట్టే ప్రయత్నం చేశారు జూ నిర్వాహకులు. అవును, కుక్కలకు పులుల రంగులు వేసి, ప్రచారంలో భాగంగానే ఇలా చేశామని జూ యాజమాన్యం అంగీకరించింది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. కాగా, వీడియో చూసిన నెటిజన్లు , చైనా ప్రజల నుంచి ఈ జిమ్మిక్కుపై చాలా ఆగ్రహం వ్యక్తమవుతోంది.చైనాలోని జియాంగ్సు ప్రావిన్స్‌లోని తైజౌలోని ఒక జంతుప్రదర్శనశాల సందర్శకులను చారల పులిగా భావించేలా చౌ చౌ డాగ్‌కు నలుపు, కుంకుమ రంగును పూసింది. ఈ కుక్కల వీడియోను ఓ వ్యక్తి సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అది వైరల్‌గా మారి జూపై ఆగ్రహం వ్యక్తం చేసింది. వీడియో వైరల్‌గా మారడంతో చేసేది లేక జూ నిర్వాహకులు తాము చేసిన చీటింగ్ విషయాన్ని ఒప్పుకుంది..మేము పబ్లిసిటీ స్టంట్‌లో భాగంగానే కుక్కలను పులుల్ల చిత్రించామని చెప్పారు. కుక్కల ఆరోగ్యానికి ఎటువంటి ప్రమాదం లేదన్నారు. వాటికి ఎటువంటి హాని చేయలేదని చెప్పారు.

# నెలకు లక్ష సంపాదిస్తే ఇన్‌కమ్ ట్యాక్ ఫైల్ చేయాలా?




ప్రస్తుతం భారతదేశం మొత్తం బడ్జెట్ ఫీవర్ నడుస్తుంది. శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్య తరగతి ఉద్యోగులకు భారీ ఊరట కల్పించేలా ప్రకటన చేశారు. రూ.12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారికి ఎలాంటి పన్నులు విధించబోమని తెలిపారు.
రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారు ఒక్క రూపాయి కూడా ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఆర్థిక మంత్రి సీతారామన్ శనివారం ఎనిమిదోసారి కేంద్ర బడ్జెట్‌ను సమర్పించి మధ్యతరగతి వర్గాల్లో ఆనందం నింపారు. రూ. 12 లక్షల వరకు సాధారణ ఆదాయం కలిగిన పన్ను చెల్లింపుదారులకు (మూలధన లాభాలు వంటి ప్రత్యేక రేటు ఆదాయం మినహా), స్లాబ్ రేటు తగ్గింపుల నుంచి ప్రయోజనంతో పాటు పన్ను రాయితీ అందిస్తామని తెలిపారు. దీంతో వారు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.
కొత్త ఆదాయపు పన్ను విధానంలో రూ. 75,000 స్టాండర్డ్ డిడక్షన్ కూడా అందుబాటులో ఉంది. ఈ మార్పును ప్రవేశపెట్టడంతో రూ. 12.75 లక్షల వరకు వార్షిక ఆదాయం కలిగిన జీతం పొందే వ్యక్తులు కొత్త పన్ను విధానంలో జీరో ట్యాక్స్ శ్లాబ్‌లో ఉంటారు అయితే వారు పన్ను బాధ్యత లేని ఇతరులతో కలిసి ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేయవలసి ఉంటుందా? అనే విషయంలో చాలా మంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పాత పన్ను విధానంలో రూ. 2.5 లక్షలు, కొత్త పన్ను విధానంలో రూ. 4 లక్షలు, ప్రాథమిక మినహాయింపు పరిమితిని మించి ఆదాయం ఉన్న వ్యక్తులకు ఐటీఆర్ దాఖలు తప్పనిసరి నిబంధనలు చెబుతున్నాయి.

ఆదాయపు పన్ను రిటర్న్ ఫైలింగ్ బాధ్యతలు ఆదాయ స్థాయిపై ఆధారపడి ఉంటాయి. పన్ను బాధ్యతపై కాదని ట్యాక్స్ నిపుణులు అంటున్నారు. మరో మాటలో చెప్పాలంటే రాయితీలు లేదా తగ్గింపుల కారణంగా పన్ను చెల్లింపుదారుల బాధ్యత సున్నాకి వచ్చినప్పటికీ వారు తప్పనిసరిగా వారి జీరో ట్యాక్స్‌ను చూపిస్తూ ఐటీఆర్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. ఐటీఆర్ ఫైల్ చేయడం అనేది క్లీన్ ఫైనాన్షియల్ రికార్డ్‌ను నిర్వహించడంలో సహాయపడుతుంది. అలాగే రుణాలు, వీసాలు లేదా ఇతర ఆర్థిక సేవలను పొందడంలో ప్రయోజనకరంగా ఉంటుంది.

# వ్యాపారం

## నెలకు లక్ష సంపాదిస్తే ఇన్‌కమ్ ట్యాక్ ఫైల్ చేయాలా?



ప్రస్తుతం భారతదేశం మొత్తం బడ్జెట్ ఫీవర్ నడుస్తుంది. శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్య తరగతి ఉద్యోగులకు భారీ ఊరట కల్పించేలా ప్రకటన చేశారు. రూ.12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న వారికి ఎలాంటి పన్నులు విధించబోమని తెలిపారు.
రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారు ఒక్క రూపాయి కూడా ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఆర్థిక మంత్రి సీతారామన్ శనివారం ఎనిమిదోసారి కేంద్ర బడ్జెట్‌ను సమర్పించి మధ్యతరగతి వర్గాల్లో ఆనందం నింపారు. రూ. 12 లక్షల వరకు సాధారణ ఆదాయం కలిగిన పన్ను చెల్లింపుదారులకు (మూలధన లాభాలు వంటి ప్రత్యేక రేటు ఆదాయం మినహా), స్లాబ్ రేటు తగ్గింపుల నుంచి ప్రయోజనంతో పాటు పన్ను రాయితీ అందిస్తామని తెలిపారు. దీంతో వారు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.
కొత్త ఆదాయపు పన్ను విధానంలో రూ. 75,000 స్టాండర్డ్ డిడక్షన్ కూడా అందుబాటులో ఉంది. ఈ మార్పును ప్రవేశపెట్టడంతో రూ. 12.75 లక్షల వరకు వార్షిక ఆదాయం కలిగిన జీతం పొందే వ్యక్తులు కొత్త పన్ను విధానంలో జీరో ట్యాక్స్ శ్లాబ్‌లో ఉంటారు అయితే వారు పన్ను బాధ్యత లేని ఇతరులతో కలిసి ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేయవలసి ఉంటుందా? అనే విషయంలో చాలా మంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పాత పన్ను విధానంలో రూ. 2.5 లక్షలు, కొత్త పన్ను విధానంలో రూ. 4 లక్షలు, ప్రాథమిక మినహాయింపు పరిమితిని మించి ఆదాయం ఉన్న వ్యక్తులకు ఐటీఆర్ దాఖలు తప్పనిసరి నిబంధనలు చెబుతున్నాయి.
ఆదాయపు పన్ను రిటర్న్ ఫైలింగ్ బాధ్యతలు ఆదాయ స్థాయిపై ఆధారపడి ఉంటాయి. పన్ను బాధ్యతపై కాదని ట్యాక్స్ నిపుణులు అంటున్నారు. మరో మాటలో చెప్పాలంటే రాయితీలు లేదా తగ్గింపుల కారణంగా పన్ను చెల్లింపుదారుల బాధ్యత సున్నాకి వచ్చినప్పటికీ వారు తప్పనిసరిగా వారి జీరో ట్యాక్స్‌ను చూపిస్తూ ఐటీఆర్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. ఐటీఆర్ ఫైల్ చేయడం అనేది క్లీన్ ఫైనాన్షియల్ రికార్డ్‌ను నిర్వహించడంలో సహాయపడుతుంది. అలాగే రుణాలు, వీసాలు లేదా ఇతర ఆర్థిక సేవలను పొందడంలో ప్రయోజనకరంగా ఉంటుంది.

# కుప్పకూలిన ఇంగ్లండ్.. ఐదో టీ20లోనూ టీమిండియా ఘన విజయం.. 4-1తో సిరీస్ కైవసం




భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ముగిసింది. ఆద్యంతం ఆధిపత్యం ప్రదర్శించిన భారత్ 4-1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఆదివారం (ఫిబ్రవరి 02) ముంబై వేదికగా జరిగిన ఆఖరి టీ20 మ్యాచులోనూ టీమిండియా ఇంగ్లండ్ ను చిత్తుగా ఓడించింది.%ఐదో టీ20 మ్యాచ్‌లోనూ ఇంగ్లండ్‌పై భారత్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. నిజానికి ఈ మ్యాచ్ కు ముందే సిరీస్‌ను ఇప్పటికే టీమిండియా గెలుచుకుంది. అయితే ఐదో మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్ కు ఘనమైన ముగింపు పలకాలని టీమిండియా భావించింది. అందుకే తగ్గట్టుగానే ముందుగా బ్యాటింగ్ కు దిగిన భారత్ కు అభిషేక్ శర్మ అద్దిరిపోయే ఓపెనింగ్ ఇచ్చాడు. కేవలం 17 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. ఆ తర్వాత 37 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. ఆ తర్వాత కూడా అతడి బ్యాటింగ్ జోరు కొనసాగింది.. ఓవరాల్ గా అభిషేక్ శర్మ 54 బంతుల్లో 135 పరుగులు చేశాడు. దీంతో టీమిండియా 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది.అయితే భారీ లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ కు శుభారంభమే లభించింది. ముఖ్యంగా ఫిల్ సాల్ట్ భారీ షాట్లతో విరుచుకు పడ్డాడు.అయితే భారత బౌలర్లు ఉన్నట్లుండి విజృంభించడంతో వరుసగా వికెట్లు పడ్డాయి.

దీంతో 10.3 ఓవర్లలోనే ఇంగ్లండ్ 97 పరుగులకు కుప్పకూలింది. భారత్ 150 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇంగ్లండ్ తరఫున ఫిలిప్ సాల్ట్ బాగా ఆడాడు. 23 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 55 పరుగులు చేశాడు. అయితే మహ్మద్ షమీ 3 వికెట్లు తీసి ఇంగ్లండ్ ను కుప్పకూల్చాడు. అలాగే వరుణ్ చక్రవర్తి, శివమ్ దూబే, అభిషేక్ శర్మ లు తలా 2 వికెట్ల తీసి ఇంగ్లండ పతనాన్ని శాసించారు.
కాగా ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత్ 4-1తో కైవసం చేసుకుంది. 2012 నుంచి ఈ రెండు జట్లు టీ20 సిరీస్‌లు ఆడుతున్నాయి. అయితే అప్పటి నుంచి ప్రతిసారి టీమ్ ఇండియా చేతిలో ఇంగ్లండ్ ఓడిపోతూనే ఉంది. భారత్‌లో సిరీస్ అయినా, ఇంగ్లండ్‌లో జరిగినా..ప్రతిసారీ భారత జట్టునే విజయం వరిస్తోంది.
: సంజు శాంసన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, మహ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి.ఇంగ్లాండ్ (ప్లేయింగ్ %శ×%): ఫిలిప్ సాల్ట్ (వికెట్ కీపర్), బెన్ డకెట్, జోస్ బట్లర్ (కెప్టెన్), హ్యారీ బ్రూక్, లియామ్ లివింగ్‌స్టోన్, జాకబ్ బెథెల్, బ్రైడన్ కార్స్, జామీ ఓవర్‌టన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్

# క్రీడలు

## అభిషేక్ ధనా ధన్ సెంచరీ.. ఆఖరి టీ20లో టీమిండియా రికార్డు స్కోరు




ఇంగ్లండ్‌తో జరుగుతోన్న ఐదో టీ20 మ్యాచ్‌లో టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ అదరగొట్టాడు. కేవలం 37 బంతుల్లోనే ధనా ధన్ సెంచరీ సాధించి ఇంగ్లండ్ బౌలింగ్ వెన్ను విరిచాడు. శివం దూబే (13 బంతుల్లో 30) మెరుపు ఇన్నింగ్స్ ఆడడంతో ముంబైలో టీమిండియా భారీ స్కోరు నమోదు చేసింది.ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరుగుతోన్న ఐదో టీ20 మ్యాచ్‌లో అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. తన గురువు యువరాజ్ తరహాలో మైదానంలో ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించాడు. ఓ వైపు సహచరులు వెంట వెంటనే ఔటవుతున్నాఏ మాత్రం నెరవకుండా కేవలం 37 బంతుల్లోనే మెరుపు సెంచరీ సాధించాడు. ఈ సెంచరీ ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 10 సిక్సర్లు ఉన్నాయి. ఓవరాల్ గా ఈ మ్యాచ్ లో 54 బంతులు ఎదుర్కొన్న అభిషేక్ 13 సిక్సర్లు, 7 ఫోర్ల సాయంతో 135 పరుగులు చేసి ఔటయ్యాడు. ఫలితంగా భారత్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 247 పరుగుల భారీ చేసింది. మరి ఇంగ్లండ్ జట్టు ఈ టార్గెట్ ను ఛేదిస్తుందా? రెండో ఇన్నింగ్స్‌లో మంచు ప్రభావం చూపనుంది కాబట్టి భారత బౌలర్లు ఎలా రాణిస్తారనేది ఆసక్తికరంగా మారింది.కాగా టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన భారత్ తొలి బంతి నుంచే దూకుడు ప్రదర్శించింది. సంజూ శాంసన్ తొలి బంతికి సిక్సర్ బాదిన తొలి ఓవర్‌లో 16 పరుగులు వచ్చాయి. సంజూ శాంసన్ 7 బంతుల్లో 16 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆ తర్వాత తిలక్ వర్మ 15 బంతుల్లో 24 పరుగులు చేశాడు. అయితే ఈ మ్యాచ్‌లో నూ సూర్యకుమార్ యాదవ్ కూడా విఫలమయ్యాడు. అతను కేవలం 2 పరుగులు మాత్రమే చేయగలిగాడు. కానీ శివమ్ దూబే 13 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 30 పరుగులు చేశాడు. హార్దిక్ పటేల్, రింకూ సింగ్ 9 పరుగుల వద్ద ఔటయ్యారు. దీంతో ఒకానొక దశలో 250 పరుగులు దాటుతుందనుకున్న భారత్ స్కోరు 247 పరుగులకే పరిమితమైంది భారత్ (ప్లేయింగ్ %శ×%): సంజు శాంసన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, మహ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి.ఇంగ్లాండ్ (ప్లేయింగ్ : ఫిలిప్ సాల్ట్ (వికెట్ కీపర్), బెన్ డకెట్, జోస్ బట్లర్ (కెప్టెన్), హ్యారీ బ్రూక్, లియామ్ లివింగ్‌స్టోన్, జాకబ్ బెథెల్, బ్రైడన్ కార్స్, జామీ ఓవర్‌టన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్

# వేగం... ఓ వ్యసనం! వీడితేనే... పదిలం!!

**చేతిలో స్టీరింగ్... కాలి కింద యాక్సిలేటర్... నరాల్లోకి మైకం మత్తులా కమ్మేస్తుంది... రోడ్డుపై వాహనం వందమైళ్ల వేగంతో దూసుకెళ్తుంది... ఆ అంతులేని వేగం అదుపు తప్పినవేళ... కారు, బైక్ తలకిందులవుతుంది... దేన్నైనా బలంగా ఢీకొడుతుంది... పడుచు ప్రాయానికి నూరేళ్లు నిండుతాయి... ఒకటా.. రెండా.. ఎక్కడో ఒకచోట నిత్యం ఇలాంటి ఘోరాలు జరుగుతూనే ఉన్నాయి... అయినా కుర్రకారు వాటి నుంచి పాఠాలు నేర్వరే! ఇంతకీ వీళ్లిలా రెచ్చిపోతూ కన్నవాళ్లకు గర్భశోకం మిగల్చడానికి దారితీసే కారణాలేంటి? యువతని ప్రమాదాలవైపు డ్రైవ్ చేసే అంశాలేంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? మానసిక నిపుణులతో చర్చించాం. వారిచ్చిన సలహాలు.. అభిప్రాయాలు ఇవిగో.**

బైక్‌పై వేగంగా వెళ్తూ అదుపుతప్పి ఇద్దరు బీటెక్ కుర్రాళ్లు మృత్యువాత గుండెను మెలిపెట్టే ఇలాంటి సంఘటనలు రోజూ చూస్తున్నాం, వింటున్నాం. యువతకి థ్రిల్ కలిగించే వేగం ఎన్నో ప్రాణాల్ని కబళిస్తూనే ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రతి నాలుగు మరణాల్లో ఒకటి రోడ్డు ప్రమాదాల కారణంగానే సంభవిస్తోంది. అందులోనూ 15నుంచి 30 ఏళ్ల వయసువారే అత్యధికులవడం విషాదం. భారత్‌లో అయితే రోడ్డుప్రమాదం కారణంగా ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరు చనిపోతున్నారు.అసలే కుర్రతనం... ఆపై యవ్వనాన్ని కవ్వించేలా క్షణాల్లో వంద కిమీల వేగం అందుకునే అత్యాధునిక కార్లు, బైక్‌లు. థ్రిల్, ఉత్సుకత, సాహసం పేరేదైతేనేం... దూసుకెళ్లడం షురూ. వంద కిలోమీటర్ల వేగంతో వెళ్తూ సడెన్‌గా బ్రేక్ కొట్టడం, సైడ్ పార్కింగ్ రాడ్‌ని రోడ్డుకి రాపాడిస్తూ నిప్పురవ్వలు రాజేయడం, అర్థరాత్రి రేసింగ్‌లు... మద్యం, మత్తుపదార్థాలు తీసుకొని రోడ్డెక్కడాలు. వీటిలో అంతులేని ఆనందం వెతుక్కోవాలని చూస్తున్నారే తప్ప క్షణం ఏమరపాటులో పరలోకం చేరతామనే ప్రమాదాన్ని గుర్తించలేకపోతున్నారు యువత.

**స్టీరింగ్ ముందు :** ద్విచక్రవాహనం ఎక్కిన, స్టీరింగ్ పట్టుకున్న ప్రతి ఒక్కరూ ప్రమాదానికి గురవుతారా? వందమైళ్ల వేగంతో దూసుకెళ్తారా? 'కానేకాదు కాదు.. ఇంపల్సివ్ నేచర్ (దుందుడుకు స్వభావం) ఉన్నవారు మాత్రమే ఈ తరహా దుస్సాహసానికి ఒడిగట్టి ప్రమాదాల బారిన పడతారు' అంటారు సైకాలజిస్టు డా.టీఎస్‌రావు. వాళ్లకు ముందూ వెనకా ఆలోచన ఉండదు. వాహనం వేగంగా నడిపితే ఒకరకమైన థ్రిల్‌కి గురవుతారు. తర్వాత పరిణామాల గురించి అస్సలు ఆలోచించరు. సహజంగా మనిషిలో ఆలోచనల మెదడు, భావోద్వేగాల మెదడు ఉంటుంది. ఫీలింగ్ బ్రెయిన్ పాళ్లు ఎక్కువగా ఉన్నవారు అత్యుత్సాహాన్ని మాత్రమే కోరుకుంటారు. దీనికితోడు మద్యం, మత్తుపదార్థాలు తీసుకుంటే మనసు, శరీరం రెండూ నియంత్రణ కోల్పోతాయి.



**ఎందుకిలా? :** 'తాగుడు, పేకాటలాగే ర్యాష్ డ్రైవింగ్ కూడా వ్యసనమే' అంటారు మరో మానసిక నిపుణురాలు గీతా చల్లా. ఈ వ్యసనానికి లోనైన వాళ్లలో భయం, భక్తి ఏమీ ఉండదు. కారు పోతే కొత్త కారు వస్తుంది. డబ్బుతో దేన్నైనా మేనేజ్ చేయొచ్చనే అతి ఆత్మవిశ్వాసం. దాంతో తాగి డ్రైవ్ చేయడం, పొద్దంతా నిద్రపోయి రాత్రుళ్లు జల్సాలు చేయడం.. స్పీడ్ డ్రైవింగ్, రేసింగ్‌లో పాల్గొనడం తప్పు కాదనే భ్రమలో ఉంటారు. ఒకవేళ ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి.. ప్రసార మాధ్యమాల్లో విపరీతమైన ప్రచారం జరిగినా వీళ్లలో చిన్నపాటి మార్పు రాదు అంటారు గీతా. వ్యక్తిగతంగా ఎలాంటి బరువు బాధ్యతలు లేకపోవడం.. కన్నవాళ్ల అతిగారాబం. ఇంకొందరు పిల్లలు నయానోభయానో తల్లిదండ్రులను ఒప్పించి కార్లు, బైక్ కొనేలా చేస్తుంటారు. డబ్బున్నవాళ్లే కాదు.. పేదవారిలో సైతం ఈ తరహా స్వభావం ఉన్న కుర్రకారు లేకపోలేదు. స్నేహితులు, సహాధ్యాయుల ప్రభావం వీరిపై బలంగా పనిచేస్తుంది. వాహనాల్ని వేగంగా నడిపిస్తేనే మజా అనుకుంటారు. స్పీడ్ డ్రైవింగ్ ఇష్టం లేకపోయినా స్నేహితుల ఒత్తిడికి తలొగ్గి వారితో జత కూడి ప్రాణాలు కోల్పోతున్నవారెందరో. 'యవ్వనంలో శారీరకంగా సంభవించే మార్పులు సైతం ఈ ధోరణికి కారణం అవుతాయి. శరీరంలోని కీలక హార్మోన్లలో ఎడ్రినలిన్ ఒకటి. దీన్నే 'ఫైట్ ఆఫ్ ఫ్లైట్ హార్మోన్' అంటారు. శరీరానికి ఉద్రేకం కలిగినపుడు ఈ హార్మోను విడుదలవుతుంది. కండరాలు బిగుసుకుంటాయి. రక్తప్రసరణ పెరుగుతుంది. శరీరం నొప్పులు నీరసం, బాధల్ని తాత్కాలికంగా విదుల్చుకుంటుంది. దీనివల్ల ఒక ప్రశాంతత, హాయి కలుగుతుంది.. ఈ హాయికి అలవాటుపడితే రాష్ డ్రైవింగ్ వ్యసనం ముదురుతుంది' అని మరో కోణం వివరిస్తారు టీఎస్ రావు.

**ఏం చేయాలి?**

ఒక ప్రమాదంలో ఒకరు చనిపోతే మొత్తం కుటుంబమే విషాదంలో మునిగిపోతుంది. పిల్లలపైనే ప్రాణాలు పెట్టుకున్న తల్లిదండ్రుల బాధైతే వర్ణనాతీతం. ఈ ప్రమాదాల్ని అరికట్టాలంటే ఏం చేయాలి? బాల్యం నుంచే పిల్లలకు డ్రైవింగ్, నిబంధనల పట్ల అవగాహన కల్పించాలి. 12 నుంచి 18 ఏళ్లు డ్రైవింగ్‌కి సరైన వయసు. తల్లిదండ్రులు, స్నేహితులు, గురువులు..వారిని ఉత్తమ చోదకులుగా తీర్చిదిద్దాలి. రవాణాశాఖ, పోలీసులు రోడ్డుభద్రతా వారోత్సవాలు, కౌన్సిలింగ్‌లు నిర్వహిస్తుంటారు. ఇలాంటివి పాఠాలుగా మార్చి తరగతి గదుల్లోనే బోధించాలి. ఎవరైనా ర్యాష్ డ్రైవింగ్ చేసినా, తాగి పట్టుబడ్డా ఇంకోసారలా చేయకుండా వారిలో పశ్చాత్తాపం కలిగేలా చేయాలి. వెబ్‌సైట్లలో, రోడ్డు కూడళ్లలో వారి ఫొటోలు పెడుతుండాలి. తప్పు చేస్తే శిక్ష వెంటనే అమలు చేయాలి. ఇంటికి చలానాలు పంపిస్తాం, తర్వాత చూస్తాం.. అంటే తప్పు చేసే వారిలో ఒకరకమైన నిర్లిప్తత, తేలికభావం వస్తుంది. సమ వయస్కులు, సినిమా తారలు.. సమాజంపై అత్యధిక ప్రభావం చూపిస్తారు. దుందుడుకు స్వభావం ఉన్నవాళ్లకు వీరితో పాఠాలు చెప్పించాలి. తాగితే రోడ్డుమీదకు రావొద్దు. రోడ్డుమీదికొచ్చినా వేగాన్ని నియంత్రించేలా కారు, బైక్ ఏర్పాట్లుండాలి. దానికన్నా ముందు వాహనం తాళంచెవి ఇచ్చేముందే కన్నవాళ్లు తమ పిల్లలు ఏం చేస్తున్నారో గమనించాలి. రాత్రి 11 నుంచి తెల్లవారు జామున 4 ప్రమాదాలు అత్యధికంగా జరిగే కాలం. అత్యవసరమైతే తప్ప ఈ సమయంలో వాహనాలు బయటికి తీయొద్దు. అతివేగం ఇష్టపడేవారు సాధ్యమైనంతగా వాటిని నడపకుండా దూరంగా ఉండాలి. స్పీడోమీటరుపై కుటుంబసభ్యుల ఫొటోలు అతికించుకోవాలి.

# గెలవడానికి... ఫెయిల్యూర్ సీవీ

డిగ్రీలు చేతికొచ్చింది మొదలు.. అర్హత, అనుభవాలతో చక్కని రెజ్యూమ్ క్రియేట్ చేసుకుంటారు. కానీ, మీరెప్పుడైనా ఫెయిల్యూర్ సీవీ (కర్య్కులమ్ వీటా) క్రియేట్ చేసుకున్నారా? 'ఏంటిది.. ఉద్యోగాల వేటలో ఉన్నప్పుడు శుభం పలకకుండా.. ఓటములతో కూడిన ఫెయిల్యూర్ సీవీ గురించి మాట్లాడతారేంటి?' అనేగా మీ సందేహం. అయితే, మీకు ఫెయిల్యూర్ సీవీ గురించి తెలియదన్నమాట. ఇప్పటికైనా తెలుసుకుని రాసేయండి. చేజిక్కించుకోవాల్సిన మరెన్నో విజయాలకు ఈ సీవీ దారి చూపిస్తుంది. ఈ ఫెయిల్యూర్ సీవీ మీ కోసం మీరు రాసుకునేది. ఒకటి రెండు పేజీల రెజ్యూమ్ మీ కెరీర్‌కి ముందు మాట అయితే.. ఫెయిల్యూర్ సీవీ మిమ్మల్ని మీరు తర్కించుకుని రాసుకునే పుస్తకం అన్నమాట.

**ఎలా క్రియేట్ చేయాలి?**

రెజ్యూమ్‌లో అర్హతలు, వర్క్ ఎక్స్‌పీరియన్స్, మీకు ఉన్న అదనపు అర్హతల గురించి చూడ చక్కగా రాస్తారు.అది చదివిన వారు మీరు రాసిన వాక్యాల మధ్యే ఆలోచించొచ్చు. కానీ, మీకు తెలుసు రెజ్యూమ్ వెనుక జర్నీ గురించి. వాటికి అక్షర రూపం ఇస్తే మీ ఫెయిల్యూర్ సీవీ రూపుదిద్దుకుంటుంది. మీకు ఇంజినీరింగ్‌లో 70 శాతమే ఎందుకు వచ్చింది? ఏడాదిగా ఉద్యోగాల వేటలో ఉన్నా ఎందుకు ఉద్యోగం సాధించలేకపోతున్నారు? ఇంటర్వ్యూల్లో అడిగే ప్రశ్నలకు ఎందుకు తడబడుతున్నారు? లోపం ఎక్కడుంది?.. లాంటి ప్రశ్నలకు సమాధానం దొరకాలంటే మీకు ఫెయిల్యూర్ సీవీ ఉండాల్సిందే. కాస్త ఓపికతో మీ లోపాల్ని గ్రహించి రాసుకోండి. ఇతరులకు సమర్పించే పత్రం కాదు. మీకు మీరు ఇచ్చుకొనే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇది. నిజాయితీగా నిశిత పరిశీలనతో రాసుకోండి. మీ పరాజయాలు, పరిధుల్ని రాసుకుని, వాటి పక్కనే మీలోని పాజిటివ్ అంశాల్ని జోడించండి. ఎక్కడ లోపం ఉందో విశ్లేషించండి. దీంతో ఉద్యోగాల వేటలో చేసిన తప్పులే మళ్లీ చేయడానికి ఆస్కారం ఉండదు.

**ఏం నేర్చుకోవాలి?**

ఇంటర్వ్యూకి డైనమిక్‌గా రెడీ అయ్యి వెళ్లడానికి ముందే మీరెంత వరకూ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నారో తెలుసుకునేందుకు వీలుంటుంది. బలహీనతల్ని వెతికి పట్టుకునేందుకు రాసుకునే పత్రమే ఫెయిల్యూర్ సీవీ. పొందాలనుకునే ఉద్యోగం పట్ల మీరెంత నిబద్ధతతో ఉన్నారో ఇంటర్వ్యూ చేసేవారి కంటే ముందే మీకే తెలుస్తుంది. అంతేకాదు.. గతంలో మీరు చేసిన తప్పుల్ని ఒప్పుకొంటూ.. అవి పునరావృతం కాకుండా జాగ్రత్త పడొచ్చు. మీతో మీరు సెల్ఫ్‌చెక్ చేసుకోవడంతో.. గుర్తుంచుకోవాల్సిన అంశాలు మదిలో బలంగా నాటుకుంటాయి. అప్పటి వరకూ అత్యంత ఎక్కువ ఒత్తిడికి గురి చేసిన ఓటమిపై విజయం మీదవుతుంది.

అందుకో సమాధానమే!


ఇంటర్వ్యూల్లో మీరు సాధించిన విజయాలే కాదు. మీకు ఎదురైన ఓటముల గురించీ అడగొచ్చు. వాటిని మీరెలా స్వీకరిస్తారో తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. అలాంటప్పుడు మీ నుంచి వచ్చే సమాధానంలో మానసికంగా మీరెంత బలమైన వ్యక్తో తెలుస్తుంది. మీ కంటూ ఓ ఫెయిల్యూర్ సీవీ ఉంటే.. తడుముకోరు. సూటిగా వారి కళ్లలోకి చూస్తూ సమాధానం చెబుతారు. మీరు చేపట్టిన ప్రాజెక్టు ఎందుకు సక్సెస్ కాలేదో వివరిస్తారు. చేసిన పొరపాట్ల నుంచి మీరేం నేర్చుకున్నారో ఆత్మవిశ్వాసంతో చెబుతారు. ఎదుటివారిని నిందించడం మానేసి మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే బాగుండేదో వివరిస్తారు. దీంతో మీలోని నాయకత్వ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. అంతే.. యూ విల్ విన్.

**'రివ్యూ' రాయడమే**

ఓడిపోతున్నామంటే గెలవడానికి ప్రయత్నిస్తున్నట్టే. ఎప్పటికైనా గెలవాలంటే? ఎందుకు ఓడిపోతున్నామో తెలుసుకోవాలి. ఉదాహరణకు చదువుకి తగిన ఉద్యోగం చేయాలనేది మీ కోరిక. ఇంటర్వ్యూల్లో పదే పదే ఫెయిల్ అవుతున్నారంటే.. ఎక్కడో మీరు పసిగట్టలేని లోపం మిమ్మల్ని ఇంటర్వ్యూ గేటు దాటనివ్వడం లేదు. అప్పుడు నిత్యం మీరు ఫార్వర్డ్ చేసే రెజ్యూమ్‌తో పాటు 'సెల్ఫ్ రెజ్యూమ్' క్రియేట్ చేసుకోండి. అది మీ సినిమాకి మీరు రాసుకునే రివ్యూ అన్నమాట. నిజాయితీగా రాస్తే లోపాలు ఎక్కడున్నాయో తెలుస్తాయ్. ఒకవేళ మీ సెల్ఫ్ రెజ్యూమ్‌లో మీకు తప్పులు దొరకకుంటే.. అమ్మకో.. నాన్నకో ఫార్వర్డ్ చేయండి. లేదంటే.. మీ ప్రియ మిత్రులకు పంపండి. సూచనలు కోరండి.




# ఉదుకురక్తానికి గుండెపోటా?



యువత చాలావరకు ఎక్కువసేపు కూర్చొని ఉండే ఉద్యోగాలు చేస్తున్నది. అయితే ఎక్కువ సేపు కూర్చుని ఉండే యువతను వైద్యులు హెచ్చరిస్తున్నారు. రోజుకు 9 గంటలకు పైగా కూర్చుండే ఉద్యోగం గనుక చేస్తే తప్పనిసరిగా కొన్ని అలవాట్లు చేసుకోవాలని చెప్తున్నారు.

ఇటీవల నార్వేజియన్ స్పోర్ట్స్ స్కూల్‌కు చెందిన పరిశోధకులు ఓ అధ్యయనం నిర్వహించారు. ఇందులో కూర్చుని 9 గంటలు పనిచేసే వారికి గుండెపోటు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. వీరు కనీసం రోజుకు 30 నిమిషాలు వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. గుండెకు మేలు చేసే ఆహారాన్ని తీసుకోవాలని చెబుతున్నారు. రోజుకు తొమ్మిది గంటలు పనిచేసే 36 వేల మంది యువతపై అధ్యయనం చేశారు. వీరిలో శారీరక శ్రమ చేయని వారి గుండె పనితీరు మందగించిందని పేర్కొన్నారు. ఎక్కువ సేపు కూర్చొని ఉండేవారు కచ్చితంగా ప్రతిరోజూ వ్యాయామం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు.

# వాట్సాప్ థీమ్ మార్చుకోవచ్చు




రోజురోజుకూ కొత్త అప్‌డేట్స్‌తో యూజర్లను మరింత మెప్పిస్తున్నది వాట్సాప్. తాజాగా మరో సరికొత్త అప్‌డేట్ ఇవ్వనుంది. గ్రీన్ కలర్‌లో ఎప్పుడూ కనిపించే వాట్సాప్ కలర్‌ను ఈ ఫీచర్‌తో మార్చుకోవచ్చు.

ఇన్నాళ్లు వాట్సాప్‌లో వాల్‌పేపర్ మాత్రమే మార్చుకునే సదుపాయం ఉంది. దానికి బదులు ఇప్పుడు థీమ్ కూడా మార్చుకోవచ్చు. వాల్ పేపర్ మార్చుకుంటే చాటింగ్ డిస్‌ప్లే స్క్రీన్ మాత్రమే కనిపిస్తుంది. దీని కోసం ఫొటో అయినా కలర్ బ్యాక్‌గ్రౌండ్ అయినా పెట్టుకోవచ్చు. ఇప్పుడు థీమ్ చేంజ్ వస్తే థీమ్‌ను బట్టి ఐకాన్‌లలోనూ మార్పును గమనించవచ్చు. అంతేకాదు, దీంతోపాటు వాట్సాప్ స్టిక్కర్లను యాప్‌లోనే ఉండేలా.. అంటే ఈమోజీలలాగే వాడుకునేందుకు వీలుంది. ఇప్పటికే టెస్ట్ వెర్షన్‌లా గ్రీన్ కలర్ థీమ్‌ను విడుదల చేసింది వాట్సాప్.

స్పందనను బట్టి ఆండ్రాయిడ్ వెర్షన్లలోనూ అందించేందుకు కృషి చేస్తున్నది. సోషల్‌మీడియాకు అనుగుణంగా అప్‌డేట్ అవ్వాలనే ఉద్దేశంతో ఇలా థీమ్స్ మార్చుకునే సౌకర్యం కల్పిస్తున్నట్లు వాట్సాప్ వెల్లడించింది.